ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
బుధవారం 2 ఆగస్టు 2017 | 16



# మన్యంలో మరణాలు

## ఒకే రోజు ఆరుగురి మృతి

- పాముకాటుతో వివాహిత..
- వాంతులు, విరేచనాలతో ముగ్గురు..
- రక్తహీనతతో విద్యార్థిని..
- జ్వరంతో వృద్ధురాలు

డుంబ్రిగుడ కస్తూర్బా పాఠశాలలో రక్తహీనతతో మృతి చెందిన రూడ బుజ్జి

విశాఖ మన్యంలో మంగళవారం ఒకేరోజు ఆరుగురు గిరిజనులు అనారోగ్యం, పాము కాటుతో మృతి చెందారు. రక్తహీనతతో బాలిక, వాంతులు, విరేచనాలతో ముగ్గురు, జ్వరంతో వృద్ధురాలు, పాముకాటుతో వివాహిత మృతి చెందారు.


3



# సాగు.. జాగు..

## జూలైలో తీవ్ర వర్షాభావం

- సాధారణం కంటే 40 శాతం లోటు
- కురవాల్సింది 197.3 మి.మీ... కురిసింది 12.75 మి.మీ.!
- అదనులో మొహం చాటేసిన వరుణుడు
- మండుతున్న ఎండలతో ఎండుతున్న మెట్ట పంటలు
- అరకొరగా దమ్ము పనులు
- మైదాన ప్రాంతంలో ఒక్క శాతం కూడా పూర్తికాని వరినాట్లు
- ఖరీఫ్ సాగుపై కరువు మేఘాలు అన్నదాతల్లో గుబులు



మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో బిందెలతో నీటిని తెచ్చి వరినారు మడిని తడుపుతున్న రైతులు



గొలుగొండ మండలం కొత్తమల్లంపేటలో ఖాళీగా ఉన్న వరి పొలాలు

**జూన్ నెలలో సమృద్ధిగా వర్షాలు... జూలైలో జాడ లేని వానలు... జూన్‌లో సాధారణం కంటే రెట్టింపు వర్షం... గత నెలలో అందుకు భిన్నంగా సాధారణ వర్షపాతంలో సగమే! ఖరీఫ్‌కు కీలకమైన జూలై నెలలో వర్షాభావ పరిస్థితులు అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. దాదాపు సగం మండలాల్లో సాధారణ వర్షపాతంలో సగమే కురిసింది. మరోవైపు ఎండలు మండిపోతుండడంతో మెట్ట ప్రాంతాల్లో వేసిన పంటలు ఎదుగుద లేక ఎండిపోయే స్థితిలో వున్నాయి. వరి సాగు చేసే భూముల్లో దమ్ము చేయడానికి, వరి నాట్లు వేయడానికి సరిపడ నీరు అందుబాటులో లేకపోయింది. రిజర్వాయర్ల నుంచి ముందస్తుగానే నీటిని విడుదల చేసినప్పటికీ, ఆయకట్టు చివరి భూములకు ఇప్పట్లో నీరు అందే అవకాశాలు కనిపించడంలేదు. రానున్న వారం పది రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురవకపోతే వర్షాధార భూములు, చెరువుల కింద వున్న భూముల్లో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.**

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

ఈ ఏడాది ఖరీఫ్‌లో 1.10 లక్షల హెక్టార్లలో వరి సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. సీజన్ ఆరంభమైన జూన్ నెలలో వర్షాలు బాగాన కురిశాయి. మెట్ట భూముల్లో వేరుశనగ, రాగి, జొన్న, సజ్జ, తదితర పంటలు వేశారు. జూలై మొదటి, రెండో వారాల్లో వరి ఆకుమడులు పోశారు. తరువాత వర్షాలు మొహం చాటేయడంతో వరినారును బతికించుకోవడానికి ... మిగతా 6వ పేజీలో

# ఏజెన్సీలకు భోజనం?

## పథకం కేంద్రీకృతం

మైదానప్రాంతంలో తొమ్మిదిచోట్ల వంటశాలలు



- అక్కడ తయారుచేసి చుట్టుపక్కల పాఠశాలలకు సరఫరా
- వ్యతిరేకిస్తున్న డ్వాక్రా సంఘాలు
- మొగ్గుచూపుతున్న ఉపాధ్యాయులు
- ఏజెన్సీలో పాత విధానమే

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్రీకృతం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. విశాఖ నగరంలో రెండు సంస్థలు భోజనం ... మిగతా 11వ పేజీలో

### వారానికి మూడు రోజులు గుడ్డు

ఏజెన్సీ ఖరారు...రూ.2.35
చొప్పున ప్రభుత్వం చెల్లింపు



11

# గ్యాస్ బండ



- సబ్సిడీ ఎత్తివేత నిర్ణయంపై వినియోగదారుల నిరసన గళం
- ప్రతి నెలా నాలుగు రూపాయలు చొప్పున పెంపు
- పేద, మధ్యతరగతిపై భారం
- ఆందోళనకు సిద్ధమవుతున్న ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు

7

# డీఎల్ పురంలో భూ మాయ!

....వివరాలు 14వ పేజీలో

# బస్సులో బాంబు పేలుడు

## డముకు వ్యూపాయింట్ వద్ద సంఘటన







ధ్వంసమైన బస్సు అద్దాలు (ఇన్‌సెట్‌లో) బస్సులో పెద్ద రంధ్రం

- ఉలిక్కిపడ్డ ప్రయాణికులు
- మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో అలజడి
- ప్రయాణికులను విచారిస్తున్న పోలీసులు

....వివరాలు 11వ పేజీలో

# 8 నుంచి యువజనోత్సవాలు

● డివిజన్ స్థాయిల్లో నిర్వహణ
● జనపద నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలు, గిటార్, తదితర అంశాల్లో పోటీలు
● డివిజన్ వారీ దరఖాస్తులకు గడువు

**రోలుగుంట:** రాష్ట్ర యువజన సర్వీసులు, శిక్షణ, ఉపాధి కల్పనసంస్థ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి యువజనోత్సవాలను నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.శశీదేవి తెలిపారు. జిల్లాలో పాడేరు, నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖపట్నం డివిజన్ కేంద్రాల్లో యువజనోత్సవాలు జరగనున్నాయి. డివిజన్ స్థాయి పోటీల్లో ఆయా విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలను జిల్లాస్థాయి యువజనోత్సవాలకు ఎంపిక చేస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ విజేతలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.

జానపద నృత్యాలు విభాగంలో గరిష్ఠంగా 20 మంది సభ్యులు ఉండాలన్నారు. జానపద గీతాలు విభాగంలో గరిష్ఠంగా వాయిద్యకారులతో సహ ఉండాలన్నారు. ఇవే కాకుండా వన్ యాక్ట్ ప్లే, వక్తృత్వ పోటీలు, సంప్రదాయ నృత్యం, సంప్రదాయ వాయిద్యాలు (పిల్లన గోవి, వీణ, సితార), హార్మోనియం (లలిత సంగీతం బాణీలో), గిటార్ (భారతీయ లేదా వెస్టర్న్ సంగీతం) తదితర విభాగాల్లో డివిజన్‌స్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఆయా విభాగాల్లో పాల్గొనే ఆసక్తి గల అభ్యర్థులు పాడేరు డివిజన్‌లోని వారు యాత్ ట్రైనింగ్ సెంటర్‌లో 08.08.17వ తేదీన జరగనున్న ఆ డివిజన్‌లో సంబంధించి ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే నర్సీపట్నం డివిజన్ సంబంధించిన వారు ఆగస్టు 22వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతాయని, 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే అనకాపల్లి డివిజన్ సంబంధించి ఈనెల 29వ తేదీన వేల్పుల వీధిలోని సీతారామ కల్యాణ మండపంలో జరుగుతుందన్నారు. అలాగే విశాఖపట్నం డివిజన్ సంబంధించి సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరుగునని, దీనికి సంబంధించి వచ్చే నెల 5వ తేదీలోగా ఆయా విభాగాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన యువ కళాకారులు వారి సొంత ఖర్చులతో పోటీలకు హాజరై ముగిసే వరకు ఉండాలన్నారు. పక్క వాయిద్యాలు, సహయకారులను ఎవరికి వారు సొంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జానపద నృత్యాలకు సంబంధించి లైవ్ ఆర్కెస్ట్రా లేక పాడిన వారిని ఏర్పాటు చేసుకోవాలి. మూడు సంవత్సరాల్లో జాతీయ స్థాయిలో పాల్గొన్నవారు, ఈ పోటీల్లో మళ్లీ పాల్గొనవసరం లేదు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ యువజనోత్సవాల్లో పాల్గొనేవారు 15 నుంచి 29 ఏళ్ల మధ్య యువతీ యువకులై ఉండాలన్నారు. డివిజన్ లేదా మున్సిపల్ కమిషనర్ వారి కార్యాలయం నుంచి దరఖాస్తులను పొంది పూర్తి చేసి ఆయా కార్యాలయాలకు సమర్పించాలన్నారు.

# పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**విశాఖపట్నం:** ప్రభుత్వం మంజూరు చేసిన పశుగ్రాస క్షేత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం పాడిని మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పశుగ్రాస క్షేత్రాలను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యురాలు కసిపల్లి కుమారి, ఎంపీడీవో ఉదయశ్రీ, వెలుగు ఎంపీఎం జగన్, వైద్యాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ఆర్టీసీ




## అన్నివర్గాలకు రాయితీలు

విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, దివ్యాంగుల కొరకు బస్‌పాస్‌లు
బీమా సౌకర్యం కూడా వర్తింపు

**ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం నినాదంతో దూసుకుపోతున్నది. ప్రతిరోజు లక్షలాది మందిని వారి గమ్యస్థానాలకు ఆర్టీసీ చేరవేస్తున్నది. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రయాణికులకు ఎన్నో రాయితీలు ఇస్తున్నది. ఆర్టీసీ పథకాలపై ప్రయాణికుల్లో అవగాహన లేదని, సంబంధితశాఖ అధికారులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ రాయితీ సేవలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.**

**చింతపల్లి:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస (ఆర్టీసీ) అన్నివర్గాల ప్రయాణికులకు చార్జీలో రాయితీ ఇస్తున్నది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు పలు రాయితీలతో కూడిన సీజన్ టిక్కెట్లు అందిస్తున్నది. 12 ఏళ్లలోపు బాలబాలికలకు 15 కిలోమీటర్లు వరకూ ఉచిత బస్‌పాసులను ఇచ్చింది. ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రాయితీతో కూడిన బస్‌పాసులను ఇస్తున్నది. ఉద్యోగులు, వ్యాపారులకు రాయితీతో కూడిన నెలవారీ సీజన్ టిక్కెట్లు అందిస్తున్నది.




చింతపల్లిలో ఆర్టీసీ సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్న అధికారులు (ఫైల్)

### నవ్యకార్డుతో బీమా..

నవ్యకార్డు రూ.250కి ఆర్టీసీ మంజూరు చేస్తోంది. ఈ కార్డు పొందినవారికి అన్ని ఆర్టీసీ బస్సుల్లో (ఏసీ, సిటీబస్సులు మినహా) ప్రయాణపు చార్జీలో పది శాతం రాయితీ వర్తిస్తుంది. ఏడాది కాలపరిమితి వుంటోంది. అదనంగారూ.100 చెల్లించి యాడ్ ఆన్ కార్డులు పొందవచ్చు. కుటుంబంలో నలుగురు సభ్యుల వరకు విడిగా కూడా కార్డులు పొందవచ్చు. ఏటా రూ.150 చెల్లించి కార్డును రెన్యూవల్ చేసుకోవచ్చు. రెన్యూవల్ గడువు ముగిసిన నెలరోజుల్లో చేసుకోవాలి. మొదటి సంవత్సరం రూ.1.75 లక్షలు, రెండో సంవత్సరం రూ.2లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుంది. ప్రమాద బీమా యాడ్ ఆన్‌కార్డుదారులకు కూడా వర్తిస్తున్నది. ఈ కార్డు ఆర్టీసీ డిపోలు, ఏటీబీ ఏజెంట్లు వద్ద లభిస్తున్నాయి.

### వనిత ఫ్యామిలీ..

వనిత కార్డు ధర రూ.100. దీనికి రెండేళ్ల కాలపరిమితి, తెల్లరేషన్‌కార్డు తప్పనిసరిగా వుండాలి. కార్డులో వున్న వారందరికి బీమా వర్తిస్తున్నది. ఆధార్ నంబరు నమోదుచేసుకోవాలి. నవ్య కార్డు ప్రయోజనాలన్నీ వనితకు లభిస్తాయి. మొదటి ఏడాది రూ.1.75 లక్షలు, రెండో ఏడాది రూ.2 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుంది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు మాత్రమే వర్తిస్తుంది. ఒక్కొక్కరు విడిగా కార్డు తీసుకోవాలంటే రూ.20 అదనంగా చెల్లించాలి.



కాకరపాడు వారపు సంతలో వనిత కార్డును అందజేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

### విహారి..

విహారీ కార్డు ధర రూ.600. ఏడు రోజుల కాలపరిమితివుంటోంది. 50 శాతం రాయితీ చార్జీలతో రాష్ట్రమంతా ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. ఏసీ బస్సులకు అనుమతించబడదు. ఈ పథకం 2013 నుంచి అమల్లోకి వచ్చింది.

### నెలవారీ టిక్కెట్..

ఈ పథకంలో 20 రోజుల చార్జీ చెల్లించి నెలరోజులు ప్రయాణించవచ్చు. ఐదు కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్లు దూరం వరకూ ఈనెలవారీ టిక్కెట్లు ఇస్తారు. ఈ టిక్కెట్లు ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు సర్వీసులకు విడివిడిగా లభిస్తాయి. ఇది ఉద్యోగులు, వ్యాపారులకు సౌకర్యవంతంగా వుంటోంది. అన్నివర్గాల ప్రజలు ఈ టిక్కెట్ పొందవచ్చు.

### ట్రావెల్ ఏజ్ యూ లైక్..

రూ.70దరకు లభించే ట్రావెల్ ఏజ్ యూ లైక్ టిక్కెట్‌తో ఒక రోజంతా సిటీ, సబర్బన్ పరిధిలో ఎన్నిసార్లయినా ప్రయాణించవచ్చు. సిటీ, మెట్రోఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే ప్రయాణించాలి. ఈ టిక్కెట్లు మెట్రోఎక్స్‌ప్రెస్, బస్‌స్టాండ్, ఏటీబీ సెంటర్లలో లభిస్తాయి.

### ఆన్‌లైన్‌లో పాసులు..

విద్యార్థులు ఆర్టీసీ బస్‌పాసులను ఆన్‌లైన్‌లో పొందే అవకాశాన్ని ఆర్టీసీ కల్పిస్తోంది. పాసుల కోసం కళాశాల, పాఠశాలకు సెలవు పెట్టాల్సిన అవసరం లేకుండానే ఇంటర్‌నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న తర్వాత జారీ కేంద్రానికి వెళ్లి కార్డు తీసుకోవచ్చు. దీంతో సమయం ఆదా అవుతోంది. విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపీఎస్ఆర్‌టీసీ.ఐఎన్‌లోకి లాగిన్ కావాలి. పదో తరగతిలోపు చదివే విద్యార్థికి ఒక ఆప్షన్, పదిపైబడి చదివే వారికి మరో ఆప్షన్ ఎంచుకొని వివరాలు నమోదు చేయాలి. దరఖాస్తు చేసుకునే పేజీ తెరుచుకున్న తరువాత ఇంటర్మీడియేట్, ఆపై కోర్సులు చదివే విద్యార్థులు పదో తరగతి హాల్‌టిక్కెట్ నంబరు నమోదు చేస్తే మొత్తం వివరాలు కనిపిస్తాయి. కళాశాల, విద్యార్హత, చిరునామా, ఫోన్ నంబర్, పాస్‌పోర్టు సైజుఫొటో అప్‌లోడ్ చేసుకోవాలి. పదో తరగతిలోపు చదివే విద్యార్థులైతే ఏడీపీ వివరాలను నమోదు చేసుకోవాలి. దరఖాస్తు పూర్తిచేసిన వెంటనే ఐడీ నంబర్, ఇంటర్‌నెట్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ప్రింట్ కాపీ తీసుకొని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో సంతకం చేయించాలి. ఇంటర్, డిగ్రీ ఇతర కోర్సులు చదివే విద్యార్థులు దరఖాస్తుతోపాటు పదోతరగతి మార్కుల జాబితా నకలు, పదిలోపు విద్యార్థులు స్టడీ ధ్రువీకరణ పత్రాన్ని జతచేయాల్సి వుంటోంది.



ఆర్టీసీ టూస్టాఫ్ నర్సీపట్నం-చింతపల్లి సర్వీసు

### వికలాంగులకు పాస్..

వికలాంగులకు ఆర్టీసీ జారీచేసే పాసుతో 50 శాతం రాయితీ చార్జీతో జిల్లాలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. పూర్తిస్థాయిలో వికలాంగులు, అంధులు మరొకరిని తోడు తీసుకు వెళ్లవచ్చు. అంగవైకల్యం శాతం ఆధారంగా సహయకులు వికలాంగులతోపాటు 50శాతం చార్జీ చెల్లించి ప్రయాణించవచ్చు.



వనితా కార్డుతో రాయితీ టికెట్ పొందుతున్న ప్రయాణికులు

### వృద్ధులకు రాయితీ..

అరవై ఏళ్లుదాటిన వారికి ప్రయాణపు చార్జీలో 25 శాతం రాయితీ కల్పించడం జరుగుతోంది. వృద్ధులైన ప్రయాణికులు ఆధార్‌కార్డుని వయస్సు నిర్ధారణ కోసం కండక్టర్‌కి చూపించాలి. వృద్ధులు ఎటువంటి కార్డు తీసుకోవాల్సిన అవసరంలేదు.

### పార్శిల్ సర్వీసు

ఆర్టీసీ పార్శిల్ సర్వీసును ఏడాది కిందట ప్రారంభించింది. ఈ పార్శిల్‌కి ఇన్సూరెన్స్ సదుపాయం కూడా ఉంది. రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా 24 గంటలు పార్శిల్ సర్వీసును ఉపయోగించుకోవచ్చు. ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో బుకింగ్ ఏజెంట్‌నిగాని, ఏటీబీసెంటర్ నిర్వాహకులు ద్వారాగాని ఈసర్వీసును ఉపయోగించుకోవచ్చు.

### రాయితీ పథకాలపై విస్తృత ప్రచారం



ఆర్టీసీ ప్రయాణికులకు కల్పిస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. జనసమీకరణ అధికంగానున్న వారపు సంతలను ప్రచారానికి ఉపయోగించుకుంటున్నాం. డిపోకి చెందిన పర్యవేక్ష సిబ్బంది వారపు సంతల్లోకి వెళ్లి రాయితీ పథకాలపై వివరిస్తున్నారు. తాను కూడా ముఖ్యమైన ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. ప్రజలు ఆర్టీసీ రాయితీ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. - సీహెచ్.పవన్ కుమార్, డీఎం, నర్సీపట్నం.

# ఎత్తిపోతల పైపులైన్ పనులపై హైకోర్టు స్టే

**బుచ్చెయ్యపేట:** లింగభూపాలపుర అగ్రహారంలో ఎత్తిపోతల పథకం పైపులైన్ నిర్మాణానికి చేస్తున్న భూసేకరణపై హైకోర్టు స్టే విధించింది. తమ జిరాయితీ భూముల్లో అనుమతి లేకుండా ఏపీఎస్ఐడీసీ అధికారులు దౌర్జన్యంగా పైపులైన్ నిర్మాణ పనులు చేపడుతున్నారని, ఎల్‌బీపీ.అగ్రహారం, బంగారుమెట్టకి చెందిన రైతులు తమరాన వెంకటరమణ, తమరాన అక్కమ్మ, జ్యోతుల పద్మ, నంబారా అప్పారావు, సయ్యపురెడ్డి సునీత, శిరిగిరిశెట్టి శ్రీనివాసరావులు హైకోర్టులో వాజ్యం వేశారు. పైపులైన్ నిర్మాణానికి భూసేకరణ చట్టం 2013 ప్రకారం రెవెన్యూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉందన్నారు. ఎటువంటి నోటిఫికేషన్ జారీ చేయకుండా తమ భూముల్లో పైపులు వేయడానికి చేపడుతున్న నిర్మాణ పనులు ఆర్టికల్ 14, 226లకు విరుద్ధమైనందున పనులు నిలిపివేయాలని రైతులు హైకోర్టును అభ్యర్థించారు. రైతుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పైపులైన్ నిర్మాణ పనులపై స్టే విధించింది. ఏపీ ఇరిగేషన్ ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టరు, అనకాపల్లి ఆర్డీఓ, బుచ్చెయ్యపేట తహసీల్దార్, ఏపీఎస్ఐడీసీ ఈఈలకు హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది.

# మన్యంలో మరణాలు

## ఒకేరోజు ఆరుగురి మృతి




పాడేరు రూరల్: మృతి చెందిన జానకమ్మ, శిరగం నూకరాజు

**పాడేరురూరల్:** విశాఖ మన్యంలో మంగళవారం ఒకేరోజు ఆరుగురు గిరిజనులు అనారోగ్యం, పాము కాటుతో మృతి చెందారు. రక్తహీనతతో బాలిక, వాంతులు, విరేచనాలతో ముగ్గురు, జ్వరంతో వృద్ధురాలు, పాముకాటుతో వివాహిత మృతి చెందారు. వివరాల్లోకి వెళితే..

పాడేరు మండలంలో జి.ముంచంగిపుట్టు గ్రామానికి చెందిన వంపూరు జానకమ్మ(45) ఎప్పటిలాగానే తన ఇంట్లో నిద్రిస్తుండగా, తెల్లవారుజామున ఆమెకు పాటు కాటేసింది. ఉదయం ఆమె కుటుంబీకులు గమనించి ఆమెను స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. అలాగే జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామానికి చెందిన శిరగం నూకరాజు (45) వాంతులు, విరేచనాలతో బాధపడుతూ శనివారం ఏరియా ఆస్పత్రిలో చేరింది. ఈయన మూడు రోజులుగా వైద్య సేవలు పొందుతూ మంగళవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. అలాగే పాడేరు మండలం కుజ్జెలికి చెందిన గెమ్మెలి సత్యవతి (20)కి సోమవారం రాత్రి నుంచి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్నది. ఆమె పరిస్థితి విషమయంగా ఉందని కుటుంబీకులు స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. సత్యవతిని పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందిందని తెలిపారు. ఒకేరోజు వివిధ అనారోగ్య కారణాలతో ముగ్గురు గిరిజనులు మృతి చెందడం విశేషం.

### వడ్డేపుట్టులో మహిళ మృతి

**పెదబయలు:** మండలంలోని అడుగులపుట్టు పంచాయతీ వడ్డేపుట్టు గ్రామానికి చెందిన చెడ్డ బుక్కి (65) తీవ్ర జ్వరంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. వడ్డేపుట్టు గ్రామానికి చెందిన చెడ్డ డొంబన్న భార్య బుక్కి నెల రోజులుగా జ్వరంతో బాధపడుతున్నది. పాడేరు, ముంచంగిపుట్టు, లోతుగెడ్డ ఆస్పత్రిలకు వైద్యం నిమిత్తం తరలించామని, అయినప్పటికీ కుదుటపడకపోవడంతో సోమవారం కోమాలోకి వెళ్లి, మంగళవారం మృతి చెందినట్టు తెలిపారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

### పర్రెడలో మూడేళ్ల చిన్నారి మృతి

పెదబయలు మండలంలోని పర్రెడ గ్రామానికి చెందిన మూడేళ్ల చిన్నారి మంగళవారం మృతి చెందింది. పర్రెడ గ్రామానికి చెందిన వెచ్చంగి ప్రసాద్, రాములమ్మ దంపతులకు చెందిన చిన్నారి అవంతి (3) వాంతు, విరేచనాలతో బాధపడుతూ మంగళవారం ఉదయం పది గంటల సమయంలో మృతి చెందింది. ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆస్పత్రికి తరలించమని ప్రాధేయపడినా కుటుంబీకులు నిరాకరించారు. నాటు వైద్యానికే ప్రాధ్యానత ఇవ్వడంతో బాలిక మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు.

### రక్తహీనతతో కస్తూర్బా విద్యార్థిని

**డుంబ్రిగుడ:** మండలంలోని స్థానిక కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న గిరిజన బాలిక రూడి బుజ్జి రక్తహీనతతో సోమవారం రాత్రి పది గంటల సమయంలో విశాఖ కేజీహెచ్‌లో మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి.

స్థానిక కస్తూర్బా విద్యాలయంలో ఆదివారం రాత్రి మండలంలోని సొవ్వా గ్రామానికి చెందిన రూడి బుజ్జి విద్యార్థినులందరితోపాటు నిద్రపోయింది. సోమవారం ఉదయం ఆరు గంటలకు విద్యార్థినులంతా నిద్రలేచారు. బుజ్జి మాత్రం లేవలేదు. విద్యార్థినులు గమనించి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిబ్బంది హుటాహుటీనా స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సల అనంతరం అపస్మారక స్థితిలో ఉన్న బుజ్జిని అరకు లోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ సోమవారం రాత్రి పది గంటల సమయంలో మృతి చెందిందని కుటుంబీకులు, పాఠశాల సిబ్బంది తెలిపారు. రక్తహీనత కారణంగానే మృతి చెందినట్టు చెబుతున్నారు. మృతి చెందిన విద్యార్థిని రూడి బుజ్జి కుటుంబీకులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎక్స్‌గ్రేషియా కింద రూ.5 లక్షలు చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కూడ భూషణరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.దయానిది, టి.సూర్యనారాయణలు డిమాండ్ చేశారు.



పెదబయలు: మృతి చెందిన చిన్నారి అవంతి

# మావోల వారోత్సవాలకు వ్యతిరేకంగా బ్యానర్లు



మావోయిస్టులకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో వెలసిన బ్యానర్

**హుకుంపేట:** మావోయిస్టుల వారోత్సవాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో పలు చోట్ల వాల్‌పోస్టర్లు, బ్యానర్లు వెలిశాయి. అమరులైన మావోయిస్టులకు జోహార్లు అర్పిస్తూ జూలై 28వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో పలు చోట్ల మావోలకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు, బ్యానర్లు వెలిశాయి. మావోయిస్టుల చేతిలో గతంలో మృతి చెందిన వారి ఫొటోలతో పాటు మాకు స్థూపాలు వద్దు.. వారోత్సవాలు వద్దు, మాకు రోడ్లు కావాలి, బస్సులు కావాలి, బడులు కావాలి. ఆస్పత్రులు కావాలి అంటూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. స్థానికులు వీటిని చదువుతున్నారు.

ఆంధ్రజ్యోతి
4
అరకులోయ
విశాఖపట్నం। బుధవారం 2 ఆగస్టు 2017
అరకులోయ । ముంచంగిపుట్టు । అనంతగిరి । హుకుంపేట । డుంబ్రిగుడ । పెదబయలు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

**విలేకరుల ఫోన్ నంబర్లు**

| | | | |
|---|---|---|---|
| అరకులోయ | 94408 67497 | డుంబ్రిగుడ | 94918 02681 |
| అరకు రూరల్ | 94401 13448 | హుకుంపేట | 85000 97775 |
| అనంతగిరి | 73828 27555 | ముంచంగిపుట్టు | 94928 19993 |
| అనంతగిరి రూరల్ | 94411 79874 | పెదబయలు | 94923 44301 |




పాలిథిన్ వినియోగించ వద్దని ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే, స్థానిక వర్తక సంఘం ప్రతినిధులు. పాలథిన్ కవర్లను దగ్ధం చేస్తున్న దృశ్యం

# పాలిథిన్ నిర్మూలనకు సహకరించాలి

**వ్యాపారులకు అరకు ఎమ్మెల్యే కిడారి విజ్ఞప్తి ● ఈ నెల 9న మన్యానికి ముఖ్యమంత్రి రాక**

**అరకురూరల్:** అరకులోయను పాలథిన్ రహిత అరకులోయగా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు వ్యాపారులే ప్రధానపాత్ర పోషించాలని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పాలథిన్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పాలథిన్ కవర్ల వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ వర్తకసంఘం, ఆలయ, ఉత్సవ సంఘం, గ్రామ పెద్దలు, నాయకులు సమక్షంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకోవడమైందన్నారు. అయితే అప్పటికే ముందుగా తెచ్చుకున్న కవర్లు వృధా అయిపోతాయని వెంకటేశ్వక కల్యాణ మహోత్సవం అయ్యేంత వరకు వినియోగించుకుని అనంతరం పాలథిన్ కవర్లు వినియోగించకూడదని నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే కల్యాణమహోత్సవం పూర్తయి చాలా రోజులు గడిచిపోతున్నా పాలథిన్ వినియోగం ఆపలేదన్నారు. ఈసారి అందరి సహాయ సహకారాలతో అరకులోయను.. ఖచ్చితంగా పాలిథిన్ రహితంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ నెల 9వ తేదిన ముఖ్యమంత్రి అరకు పర్యటనకు వచ్చేసరికి ఆయన ఈ విషయాన్ని గమనించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు సోమ మాట్లాడుతూ.. గతంలో సంచి తీసుకువెళ్లి కావాల్సిన సరుకులు వాటిలో పెట్టి తెచ్చుకునేవారమని, అయితే నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

అలాగే భూతాపం పెరిగిపోవడానికి, తద్వారా భూకంపాలు సంభవించేందుకు మనమే బాధ్యులమవుతున్నామన్నారు. యువ మోర్చా బీజేపీ జాతీయ కార్యదర్శి అడారి కిశోర్ మాట్లాడుతూ.. పాలిథిన్ వినియోగానికి వ్యతిరేకంగా చైతన్య కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో పాలథిన్‌కు వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వర్తకులు, అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులచే పాలిథిన్ వినియోగించమంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండలపరిషత్ సమావేశ మందిరం నుంచి అంతా ర్యాలీగా మెయిన్ బజార్ వరకు వెళ్లి ప్రతీ దుకాణం వద్దకు వెళ్లి ఇకపై పాలిథిన్ కవర్లు వినియోగించరాదని, వినియోగిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ఇదే క్రమంలో పాలథిన్ కవర్లను సేకరించి నాలుగు రోడ్ల కూడలిలో దహనం చేశారు. ఎంపీడీవో విజయ్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమూర్తి, పలుశాఖల అధికారులు, జడ్పీపీసీ సభ్యురాలు వనజ, వైస్ ఎంపీపీ అమ్మన్న, వెలుగు డీపీఎం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పూర్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు బాబూరావు, వర్తకసంఘం గౌరవ అధ్యక్షుడు బేతా రాజారావు, అధ్యక్షుడు కృష్ణారావు, కార్యదర్శి నాయుడు పెద్ద సంఖ్యలో వ్యాపారులు పాల్గొన్నారు.

# మీజిల్స్ వ్యాక్సిన్‌తో రుగ్మతలు దూరం

**హుకుంపేట వైద్యాధికారి లీలాప్రసాద్**

**హుకుంపేట, ఆగస్టు 1:** మీజిల్స్ - రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా హుకుంపేట, ఉప్ప పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల్లో చిన్నారులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి లీలాప్రసాద్ మాట్లాడుతూ.. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు బాల బాలికలకు ఈ టీకాలు వేస్తే ఎలాంటి రుగ్మతలు దరి చేరవన్నారు. ఈ టీకాలు వేసేందుకు రెండు పీహెచ్‌సీల్లోని సిబ్బందిని ఆశ్రమ పాఠశాలు, గ్రామాల్లో వేసేందుకు సిద్ధం చేశామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ టీకాలపై శ్రద్ధ వహించి తమ పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. అలాగే ఆశ్రమాల్లోని విద్యార్థులంతా తమకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్ప పీహెచ్‌సీ వైద్యాధికారి అనూష, వైద్యాధికారి పి.మారుతిరావు, డిప్యూటీ పీఎంవో కె.వెంకటరమణ, హెల్త్ సూజర్‌వైజర్స్ కె.మహేష్, ఎం.సంజీవపాత్రుడు, హెచ్‌వీ గుణమ్మ, పాల్గొన్నారు.

## అనంతగిరిలో..

**అనంతగిరి:** మండలంలోని వివిధ ప్రాంతాలలో మంగళవారం మీజిల్స్ - రుబెల్లా వ్యాకిన్ వేశారు. పినకోట, భీమవరం, లుంగపర్తి, అనంతగిరి పీహెచ్‌సీల పరిధిలో మొదటి రోజు ఆయా పీహెచ్‌సీల పరిధిలోని ఆశ్రమపాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. నెలరోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ముందుగా విద్యాసంస్థలు, అంగన్వాడీలలోని పిల్లలకు వ్యాక్సిన్ వేస్తామని, అనంతగిరి వైద్యాధికారి షహీనా బేగం తెలిపారు. అనంతరం గ్రామాల్లో చిన్నారులకు ఈవ్యాక్సిన్ అందేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.




హుకుంపేట ఆశ్రమ పాఠశాలలో, సుంకరమెట్ట పీహెచ్‌లో వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

**అరకురూరల్:** మీజిల్స్- రూబెల్లా వ్యాధులను ఒకే టీకాతో అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతుందని.. ఎమ్మెల్యే కిడారి పిలుపునిచ్చారు. సుంకరమెట్ట పీహెచ్‌సీలో చిన్నారులకు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ పీహెచ్‌సీ, పాఠశాల్లో ఈ టీకాలు వైద్య సిబ్బంది వేస్తున్నారన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు బాధ్యతగా ఈ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సోమ, వైస్ ఎంపీపీ పి.అమ్మన్న, జడ్పీటీసీ సభ్యురాలు వణజ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### జలుబు జ్వరం ఉంటే వ్యాక్సిన్ వద్దు

**ముంచంగిపుట్టు:** జ్వరం, జలుబు ఉన్న చిన్నారులకు మీజిల్స్ వ్యాక్సిన్ వేయించరాదని వైద్యాధికారి హరిప్రవీణ్ అన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీల వద్ద మీజిల్స్- రూబెల్లా వ్యాక్సిన్‌ను ఎంపీపీ పద్మ, సర్పంచ్ బలరాం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో పి.నాగప్పరావు, హెల్త్ అసిస్టెంట్ మోహన్‌రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో ఎంఆర్ వ్యాక్సినేషన్ దృశ్యం

# ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలి

**ప్రభుత్వానికి ఆదివాసీ ఉత్సవ కమిటీ డిమాండ్**

**అనంతగిరి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ప్రభుత్వం అన్ని మండలాల్లో నిర్వహించాలని ఆదివాసీ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సోమెల రాంబాబు, దీసరి గంగరాజు తదితరులు డిమాండ్ చేశారు. సంక్రాంతి సంబరాలు, ఉగాది ఉత్సవాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ ఉత్సవాలను జిల్లా కేంద్రాలకే పరిమితం చేయకుండా అన్ని మండలాల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఉత్సవ కమిటీని ఏర్పాటుచేసిన స్థానిక గిరిజనులు కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాసంఘాల నాయకులు మొస్య, నాగులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌ధారణతో ప్రాణ రక్షణ

**ద్విచక్ర వాహనచోదకులకు పోలీసుల విజ్ఞప్తి**



వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్ఐ నాగకార్తీక్

**హుకుంపేట:** ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ బి.నాగకార్తీక్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని రాళ్లగెడ్డ వంతెన, తాడిపుట్టు జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల పొరబాటున ప్రమాదాలు సంభవించినా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చన్నారు. ఈ క్రమంలో ద్విచక్రవాహన దారుల నుంచి హామీ పత్రాలను ఎస్ఐ రాయించుకుని విడిచి పెట్టారు.

# అన్ని గ్రూపులకు అధ్యాపకులు

**అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి**



**అరకురూరల్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని గ్రూపులకు అవసరమైన అధ్యాపకులు ఉన్నారని ప్రిన్సిపాల్ కె.పద్మావతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన అధ్యాపకులు ఉన్నారని, క్రమంగా విద్యార్థులు కళాశాలలో జరిగే తరగతులకు విధిగా హాజరుకావాలన్నారు. అన్ని గ్రూపులకు విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉన్నారని, ప్రస్తుతం 758 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. కళాశాలలో తనతో పాటు ఐదుగురు రెగ్యులర్ అధ్యాపకులు ఉన్నారన్నారు.

అలాగే కాంట్రాక్టు పద్ధతిన ఎకనామిక్స్, పొలిటిక్స్, మ్యాథ్స్, హిస్టరీ, కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులకు ఉన్నారని, విద్యార్థులు కొన్ని గ్రూపులకు ఎక్కువ మంది ఉన్న కారణంగా మరో నలుగురు అధ్యాపకులను గెస్ట్ లెక్చరర్స్ కింద నియమించామన్నారు. కామర్స్, ఫిజిక్స్, బోటనీ సబ్జెక్టులకు గెస్టు లెక్చరర్స్‌ను నియమించామన్నారు. రెగ్యులర్ అధ్యాపకులుకు తాను ఇంగ్లీష్‌తో పాటు ప్రిన్సిపాల్‌గా వ్యవహారిస్తుండగా, హిందీ, పీడీ, తెలుగు, జువాలజీ సబ్జెక్టులకు రెగ్యులర్ స్టాఫ్ ఉన్నట్లు తెలిపారు. జేకేసీ క్లాసులు జవహార్ నాలెడ్జ్ సెంటర్ అర్థమెటిక్, ఇంగ్లీషు, కమ్యునికేషన్ స్కిల్స్, వంటి వాటిపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల సీఈసీ సభ్యుడు, వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు రాజారావు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

**చింతపల్లి:** ఆధునిక పద్ధతులు పాటిస్తే వరిసాగులో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏడీఏ నవీన్ జ్ఞానమణి తెలిపారు. మండలంలోని కృష్ణాపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షాలు అనుకూలించడంతో రైతులు సకాలంలో వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు.

# నిరుపయోగంగా వారపు సంత షెడ్లు

## హుకుంపేటలో వ్యాపారులు, ప్రజలకు తప్పని అవస్థలు

**హుకుంపేట:** మండల కేంద్రంలో ఉన్న వారపు సంత సమస్యలతో సతమతమవుతోంది. మండలంలోని 33 పంచాయతీల నుంచి వచ్చే గిరిజనులకు ఈ వారపసంత ప్రధానం. దీన్ని గుర్తించిన ప్రభుత్వం రూ.30 లక్షలు మేర వెచ్చించి విశ్రాంతి భవనం, దుకాణాల నిర్వహణకు చిన్నపాటి షెడ్లు నిర్మించింది. అలాగే రూ.15 లక్షలు వెచ్చించి ఒక స్వచ్ఛంద సంస్థ చిన్నపాటి దుకాణాలను నిర్మించి ఇచ్చింది. కానీ అవి ఏవీ ఇప్పుడు ప్రజలకు, వ్యాపారులకు ఉపయోగపడకుండా ఉన్నాయి. వీటి నిర్మాణంలోనే వ్యాపారులకు దేనికీ ఉపయోగపడని విధంగా చిన్న చిన్న షెడ్లు నిర్మించి చేతులు దులుపుకోవడంతో అవి వ్యాపారులు వినియోగించేందుకు వీలు లేకుండా పోవడంతో మూడేళ్లుగా నిరుపయోగంగా మారాయి.

మరోవైపు స్వచ్ఛంచ సంస్థ ఆధ్వర్యంలో నిర్మితమైన దుకాణాల రేకులు హుద్‌హుద్ తుఫాన్ దాటికి ఎగిసి పడి నిరుపయోగంగా మారాయి. ఏది ఏమైనా రూ.లక్షలు వ్యయం ఖర్చు చేసినా ఉపయోగం లేకుండా పోతున్నాయి. వ్యాపారులు వర్షాలు, ఎండలకు ఆరుబయటనే లావాదేవీలు సాగించాల్సి వస్తోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే విశ్రాంతి భవనం కూడా కూలేస్థితిలో ఉండడంతో ఏ చిన్నపాటి వర్షం వచ్చినా తలదాచుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదికారులు ఇప్పటికైనా స్పందించి సంతలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రైతులు, వ్యాపారులు కోరుతున్నారు.



తుప్పల మధ్య దర్శనమిస్తున్న షెడ్లు, రేకులు ఎగిరి నిరుపయోగంగా ఉన్న షెడ్లు


గ్యాస్ స్టవ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిడారి

# పొగరహిత సమాజానికి కృషి

● అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు

**అరకురూరల్:** పొగరహిత సమాజం స్థాపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు అన్నారు. భల్లుగుడలో ఉచిత గ్యాస్ కనెక్షన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరోగ్యకరమైన వాతావరణంలో మహిళలు ఉండాలనే ధ్యేయంతో ప్రభుత్వం ప్రతీ ఒక్కంటిలో గ్యాస్‌కనెక్షన్ ఇవ్వాలని సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగానే విశాఖ మన్యం ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కపైసా కూడా కట్టకుండా గిరి మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌తో పాటు ఐదు కిలోల గ్యాస్ ఉన్న పుల్ సిలిండర్, గ్యాస్ పొయ్యి, రెగ్యులేటర్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ లేని ప్రతీ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్‌ను తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సోమ, భల్లుగుడ సర్పంచ్ శెట్టి రాజులమ్మ, మండల తెలుగుదేశం అధ్యక్షుడు బాబురావుతో కలిసి లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్యాస్ పథకం పంపిణీకి ప్రత్యేకంగా నియమింప బడ్డ డీటీ మురళీ ఆధ్వర్యంలో కొనసాగింది.

# ప్రభుత్వానికి బాధ్యత లేదా?

## విద్యార్థుల మరణాలపై వైసీపీ ధ్వజం

**డుంబ్రిగుడ:** మండలంలోని గిరిజన విద్యార్థులు ఆశ్రమ పాఠశాలల్లో పోషకాహార లోపంతో మృత్యువాత పడుతుంటే ప్రభుత్వానికి పట్టదా అని వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి ఆశోక్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరుతో మాట్లాడుతూ.. గిరిజన విద్యా కుసుమాలు ప్రతీసారి ఏదో ప్రాంతంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు నెలకోసారి రక్త పరీక్షలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అప్పుడే విద్యార్థులు ఆరోగ్య వంతులుగా జీవించేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు శెట్టి సొర్రు, సీనియర్ నాయకులు ఎం.శ్రీరాములు, చొందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు వసతి సమస్య తీర్చాలి

**హుకుంపేట:** జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలోని ఇంగ్లీషు మీడియం బాలికల పాఠశాలలో విద్యార్థులకు వసతి సమస్య తీర్చాలని ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్.గాసిరాందొర డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. పాఠశాలలో 120 మంది బాలికల విద్యనభ్యసిస్తున్నారని, కానీ వీరికి మౌలిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. వసతి సమస్య పరిష్కారిస్తామని గత పీవో హామి ఇచ్చి నిధులు మంజూరు చేసినప్పటికీ నేటి పనులు ప్రారంభం కాలేదని అన్నారు. దీంతో స్కూల్ కాంప్లెక్స్ భవనాల్లోనే బాలికలు సరిపెట్టుకుంటే కాలం వెల్లదీయాల్సి వస్తుందన్నారు. అలాగే పాఠశాల చుట్టూ ప్రహరి నిర్మించాలని అనుభవం కలిగిన ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో నిర్మించాలని, యూనిఫారం, బూట్లు, సాక్స్‌లు, పుస్తకాలు ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

# పీహెచ్‌సీ రోగులకు గిరిజన సంఘం భోజనాలు

**డుంబ్రిగుడ:** మండలంలోని కిల్లోగుడ పీహెచ్‌సీలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం గిరిజన రోగులకు ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్ర మాట్లాడుతూ.. అపిడిమిక్ సీజన్ కావడంతో గిరిజన ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లోని రోగులతో కిటకిటలాడుతున్నాయన్నారు. కనీసం పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి టి.సూర్యనారాయణ, నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.


రోగులకు భోజనం వడ్డిస్తున్న గిరిజన నాయకులు

# ఏఓబీలో పోలీసుల తనిఖీలు ముమ్మరం

**ముంచంగిపుట్టు:** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పోలీసులు కూంబింగ్, తనిఖీలు ముమ్మరం చేశారు. స్థానిక ఎస్ఐ అరుణ్‌కిరణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఐవ్రేటు వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులను సైతం తనిఖీలు చేస్తూ ప్రయాణీకుల బ్యాగులను పరిశీలించి, అనుమానితుల వివరాలు సేకరించి విడిచిపెడుతున్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులపై త్ర్యేక నిఘా పెడుతున్నారు. సరిహద్దులో పోలీసు బలగాలు మోహరించి కూంబింగ్ ముమ్మరం చేశారు. అలాగే వారోత్సవాలు నేపథ్యంలో మంగళవారం మారుమూల బూసిపుట్టు వారపు సంత బోసిపోయింది. వ్యాపారులు కొంత మంది సంతకు వెళ్లారు. గిరిజనులు సైతం ఆశించిన స్థాయిలో సంతకు రాకపోవడం వారపుసంత పూర్తిగా మధ్యాహ్నం 3 గంటల సమయంలోనే ముగిసిపోయింది.

మావోలకు వ్యతిరేకంగా బ్యానర్లు...

మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో మావోల వారోత్సవాలకు వ్యతిరేకంగా మంగళవారం ఉదయం బ్యానర్లు దర్శనమిచ్చాయి. వారోత్సవాలు పేరుతో మావోల జరాల నుంచి రూ.150 వసూలు చేస్తున్నారని, బియ్యం, దినుసులు దండుకుంటున్నారంటూ మావోల చేతిలో హతమైన గిరిజనుల ఫోటోలతో ఎవరి పేరులేని బ్యానర్లు వెలిశాయి.


ప్రయాణీకుల బ్యాగులు తనిఖీలు చేస్తున్న ఎస్ఐ అరుణ్‌కిరణ్

## 'ఆదివాసీ ఆరోగ్యం'తో విద్యార్థులకు మెరుగైన వైద్యం

**పాడేరు:** ఏజెన్సీలో ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందుతుందని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో మంగళవారం 'ఆదివాసీ ఆరోగ్యం' అనే వెబ్‌సైట్‌ను మంగళవారం పీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీలో గిరిజన విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఆదివాసీ ఆరోగ్యం అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు


హుకుంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

**హుకుంపేట:** తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ సిబ్బంది మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మండలంలోని హుకుంపేట, కొట్నాపల్లి, బాకూరు, ఓల్డా, సోభకోట, మత్స్యపురం, పెదగరువు ఏడు సబ్‌సెంటర్లలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈ వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం సంబంధిత గ్రామాల్లో తల్లిపాలు, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై అవగాహన కలిగిస్తూ ర్యాలీ చేశారు. ఈ నెల ఏడో తేదీ వరకు గ్రామాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించి, చివరి రోజు మండల కేంద్రంలో భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీడీపీవో నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ బ్లాక్ ప్రాజెక్టు అసిస్టెంట్ డి.గాయత్రి, సూపర్‌వైజర్లు సువర్ణమ్మ, మీరాభి, సుహాసిని, వరహాలమ్మ, లక్ష్మీ, సత్యనారాయణమ్మ, సింహాచలం, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**పాడేరు:** ప్రభుత్వం వివిధ వర్గాల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని అరకులోయ ఎమ్మెల్యే కిడారి సరేశ్వరరావు సూచించారు. పాడేరులోని తన క్యాంప్ కార్యాలయంలో ముంచంగిపుట్టు మండలానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిడారి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. అలాగే మండలంలో ఎటువంటి సమస్య ఉన్నా, తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. పాడేరు నుంచి ముంచంగిపుట్టుకు ఉన్న రహదారిని పూర్తిగా విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. అలాగే పార్టీ, ప్రజల కోసం పని చేసే వారికి ఎప్పుడు చక్కని గుర్తింపు ఉంటుందని చెప్పారు.

# జూన్‌లో అతివృష్టి... జూలైలో అనావృష్టి

## మన్యంలో మెట్ట పంటలపై వర్షాభావ ప్రభావం

**పాడేరు:** ఏజెన్సీలో పరిస్థితి జూన్‌లో అతివృష్టి, జూలైలో అనావృష్టిగా వుంది. జూన్‌లో సాధారణం కంటే రెట్టింపు వర్షం కురవగా, గత నెలలో అందుకు భిన్నంగా సాధారణ వర్షపాతంలో సగమే నమోదైంది. హుకుంపేట మండలంలో అత్యంత దారుణంగా 14 శాతం మాత్రమే కురిసింది. దీంతో వర్షాధార ప్రాంతాల్లో పంటలపై ప్రభావం పడింది. జూన్ నెలలో ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో సాధారణ స్థాయికి మించి 200 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 100 నుంచి 130 మిల్లీమీటర్ల వర్షం అధికంగా కురిసింది. కానీ జూలైలో పరిస్థితి భిన్నంగా వుంది. జూన్‌లో 263 శాతం అధికంగా కురిసిన ముంచంగిపుట్టు మండలంలో జూలైలో సాధారణం కంటే 6.1 మిల్లీమీటర్ల తక్కువ వర్షం పడడం గమనార్హం. అరకులోయ, అనంతగిరి, కొయ్యూరు, చింతపల్లి, పాడేరు మండలాల్లో సాధారణం కంటే 25 నుంచి 50 మిల్లీమీటర్ల తక్కువగా నమోదైంది.

వరి పంటకు సాగునీటి సమస్య తలెత్తినప్పటికీ, మెట్ట ప్రాంతాల్లో వేసిన రాగి, వేరుశనగ, సామ వంటి పంటలు ఎండిపోవడం లేదా ఎదుగుదల లోపించడం కనిపించింది. రానున్న వారం రోజుల్లో వర్షాలు కురవకపోతే ఈ పంటలు పూర్తిగా ఎండిపోవడం లేదంటే దిగుబడులు



హుకుంపేట మండలం మఠం గ్రామ వద్ద ఎండిపోతున్న వేరుశనగ పైరు

బాగా తగ్గిపోవడం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. మరో పది రోజుల వరకు వర్షాలు అంతగా కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ చెబుతుండడంతో మెట్ట ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం మడుల్లో ఉన్న నీరు ఇంకిపోయే సమయానికి వర్షాలు పడకపోతే వరి నాట్లు కూడా దెబ్బతింటాయని అంటున్నారు.

# నీరు లేని చెరువులు... బీళ్లుగా భూములు



దామునాపల్లిలో చుక్కనీరు లేని ఎర్ర చెరువు



తిమ్మనపాలెంలో ముదిరిపోతున్న నారుమడి వద్ద దీనంగా రైతు

**చోడవరం:** వ్యవసాయ శాఖ చోడవరం డివిజన్ పరిధిలో వరినాట్లు మందకొడిగా సాగుతున్నాయి. జూన్‌లో వర్షాలు బాగానే కురిసినప్పటికీ జూలైలో పంటలకు అవసరమైన సమయంలో సరైన వర్షాలు పడకపోవడం ఖరీఫ్ సాగుపై ప్రతికూల ప్రభావం పడింది. సాధారణంగా జూలై నెలాఖరుకు 30 శాతం విస్తీర్ణంలో వరినాట్లు పూర్తవుతాయి. కానీ మూడు శాతం భూముల్లో కూడా వరినాట్లు వేయలేదు. వర్షాలు పడకపోవడం, మరోవైపు ఎండలు మండిపోతుండడంతో దమ్ము చేయడానికి కూడా పరిస్థితులు అనుకూలంగా లేవు. మడుల్లో వరినారు అందుబాటులోకి వచ్చినప్పటికీ, పొలాన్ని దమ్ము చేసి నాట్లు వేయడానికి నీరు లేకపోవడంతో నారు ముదిరిపోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జూన్‌లో వర్షాలు బాగా పడడంతో ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉంటుందని భావించిన రైతులకు, జూలైలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. వేసవిని తలపించేలా ఎండలు మండిపోతుండడంతో మెట్ట ప్రాంతాల్లో వేసిన పంటలు, నీరు అందుబాటులో లేని ప్రాంతాల్లో వరి నారుమడులు ఎండిపోతున్నాయి. ఆగస్టు మొదటివారం పంటలతో పచ్చగా కళకళలాడాల్సిన భూములు బీళ్లను తలపిస్తున్నాయి. చాలా మంది రైతులు ఇప్పటికీ దుక్కులు దున్నలేదు.

వర్షాభావ పరిస్థితుల కారణంగా రిజర్వాయర్ల నుంచి షెడ్యూల్ కన్నా ముందుగానే నీటిని విడుదల చేశారు. కానీ పొలాలు ఎండిపోయి వుండడంతో దమ్ము చేయడానికి ఎక్కువ నీటి అవసరం ఏర్పడింది. దీంతో కాలువకు చివరి భూములకు నీరు అందడంలేదు.

సాధారణంకంటే 40 శాతం వరకు తక్కువ వర్షం

చోడవరం వ్యవసాయ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో గత నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. చోడవరంలో సాధారణ వర్షపాతం 160 మిల్లీమీటర్లు కాగా 86.5 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. ఈమండలంలో ఇంతవరకు ఒక్కశాతం విస్తీర్ణంలో కూడా వరినాట్లు పడలేదు. బుచ్చెయ్యపేట మండలంలో వర్షం పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. సాధారణ వర్షపాతం 168.4 మిల్లీమీటర్లు కాగా, 77.8 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. మాడుగుల మండలంలో కూడా 235 మిల్లీమీటర్లకుగాను 100 మిల్లీమీటర్లే కురిసింది. దేవరాపల్లిలో 161.7 మిల్లీమీటర్లకుగాను 97 మిల్లీమీటర్లు కురిసింది. ఫలితంగా మండలాల్లో ఖరీఫ్ సాగు ప్రశార్ధకంగా మారింది. రావికమతం, చీడికాడ మండలాల్లో పరిస్థితి కాస్త మెరుగ్గా వుంది. ఇక్కడ సాధారణంలో 65 శాతం వరకు వర్షం కురిసింది.

# కానరాని వరినాట్లు

**అనకాపల్లి:** అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గా పరిధిలో జూలై నెలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాగి, జొన్న, సజ్జ, నువ్వు వంటి మెట్ట పంటల పరిస్థితి కొంత మెరుగ్గానే వున్నప్పటికీ, వరిసాగు గందరగోళంగా మారింది. జూలై చివరినాటికి 30 నుంచి 40 శాతం వరకు వరినాట్లు వేసేవారు. కానీ ఈ ఏడాది ఒక్క శాతం కూడా దాటలేదు.

అనకాపల్లి, అచ్యుతాపురం మండలాల్లో జూలై నెలలో సాధారణ వర్షపాతంలో సగం మాత్రమే కురిసింది. పాయకరావుపేట, ఎస్.రాయవరం, రాంబిల్లి మండలాల్లో మోస్తరు వర్షాలు పడగా, మిగిలిన మండలాల్లో 40 శాతం వరకు లోటు వుంది. అనకాపల్లి మండలంలో 2,601 హెక్టార్లలో వరి నాట్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం ఐదు



తెగులు సోకిన వరినారుమడి



అచ్యుతాపురంలో వరినారు అందుబాటులోకి వచ్చినా... నీరు లేకపోవడంతో నాట్లు వేయలేని పరిస్థితి

హెక్టార్లలో మాత్రమే నాట్లు పడ్డాయి. పలుచోట్ల రోజులతరబడి వర్షాలు పడకపోవడంతో వరినారుమడులు ఎండిపోతున్నాయి. మునగపాక మండలంలో 834 హెక్టార్లలో వరి నాట్లు వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 10 హెక్టార్లలో నాట్లు పడ్డాయి. ఎలమంచిలి మండలంలో రెండు వేల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు నాట్లు ప్రారంభం కాలేదు. వర్షాభావ పరిస్థితుల వల్ల వరి నారుమళ్లపై తెగుళ్లు దాడి చేస్తున్నాయి.

# సాగు... జాగు...

... మొదటి పేజీ తరువాయి

నానా కష్టాలు పడ్డారు. నారు ఎదిగి, నాటడానికి అందుబాటులోకి వచ్చింది. కానీ దమ్ము చేయడానికి నీరు లేదు. వర్షాలు పడడంలేదు. చాలా చెరువుల్లో నీరు చేరలేదు. జలాశయాల నుంచి నీటిని విడుదల చేసినప్పటికీ నారుమళ్ల తడుపుకోవడానికే సరిపోతున్నది. వర్షాలు లేకపోవడంతో దమ్ములు చేయడానికి ఎక్కువ నీరు అవసరం అవుతున్నది. దీంతో కాలువలకు సమీపంలో వున్న భూములకు తప్ప, శివారు భూములకు నీరు చేరడంలేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో దమ్ములు ఎప్పుడు చేయాలో రైతులకు అర్థం కావడంలేదు. మరోవైపు వరి నారు ముదిరిపోతున్నది. జూలై చివరినాటికి జిల్లాలో 30 శాతం విస్తీర్ణంలో వరినాట్లు వేసేవారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం మైదాన ప్రాంతంలో ఈ ఏడాది ఇంతవరకు ఒక శాతం విస్తీర్ణంలో కూడా వరి నాట్లు పూర్తికాలేదు. ఇప్పటివరకు 6,200 హెక్టార్లలో వరినాట్లు పూర్తికగా, ఇందులో ఐదు వేల హెక్టార్లు ఏజెన్సీలోనే వుంది. కాగా రిజర్వాయర్ల నుంచి నీటి విడుదల చేయడంతో రానున్న వారం పది రోజుల్లో వరినాట్లు ముమ్మరం అవుతాయని, మిగిలిన ప్రాంతాల్లో కురిసే వర్షాలపై పరిస్థితి ఆధారపడి వుంటుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

**38 శాతం లోటు వర్షపాతం**

జిల్లాలో అన్ని మండలాల్లో జూలై నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యింది. జూలైలో సాధారణ వర్షపాతం 197.3 మిల్లీమీటర్లు 121.7488 మిల్లీ మీటర్లు మాత్రమే కురిసింది. హుకుంపేట మండలంలో అత్యల్పంగా కేవలం 14 శాతం మాత్రమే కురిసింది. పెదబయలు, డుంబ్రిగుడ మండలాల్లో సాధారణానికి దగ్గరగా వర్షం కురిసింది. మైదాన ప్రాంతంలో సాధారణ వర్షపాతంలో సగటున సగమే వర్షపాతం నమోదైంది. 13 మండలాల్లో 50 నుంచి 75 శాతం మధ్య వర్షం పడగా, 22 మండలాల్లో 25 నుంచి 50 శాతం మధ్య వర్షం కురిసింది. ఏడు మండలాల్లో 75 శాతానికిపైగా వర్షపాతం నమోదైంది.

## జూలైలో వర్షపాతం వివరాలు

| రెవెన్యూ మండలం | కురిసిన వర్షం | సాధారణం |
|---|---|---|
| 01 ముంచంగిపుట్టు | 467.7 | 498.1 |
| 02 పెదబయలు | 299.6 | 306.9 |
| 03 హుకుంపేట | 35.5 | 252.8 |
| 04 డుంబ్రిగుడ | 209.5 | 239.7 |
| 05 అరకులోయ | 176.1 | 235.5 |
| 06 అనంతగిరి | 80.2 | 192.3 |
| 07 దేవరాపల్లి | 97.8 | 161.8 |
| 08 చీడికాడ | 110.1 | 158.6 |
| 09 మాడుగుల | 99.9 | 235.8 |
| 10 పాడేరు | 137.3 | 261.7 |
| 11 జి.మాడుగుల | 248.9 | 342.8 |
| 12 చింతపల్లి | 166.4 | 248.1 |
| 13 జీకే వీధి | 266.3 | 307.6 |
| 14 కొయ్యూరు | 85 | 264.1 |
| 15 గొలుగొండ | 73.3 | 209.9 |
| 16 నాతవరం | 105.7 | 214.4 |
| 17 నర్సీపట్నం | 81.1 | 184.8 |
| 18 రోలుగుంట | 70.1 | 195.5 |
| 19 రావికమతం | 115 | 123.6 |
| 20 బుచ్చెయ్యపేట | 77.8 | 168.4 |
| 21 చోడవరం | 86.5 | 160 |
| 22 కె.కోటపాడు | 111.2 | 160.2 |
| 23 సబ్బవరం | 101.2 | 149 |
| 24 పెందుర్తి | 99 | 143.1 |
| 25 ఆనందపురం | 103.6 | 127 |
| 26 పద్మనాభం | 68.6 | 171.7 |
| 27 భీమిలి | 109.7 | 127.8 |
| 28 విశాఖ అర్బన్ | 91.9 | 138.6 |
| 29 విశాఖ రూరల్ | 75.9 | 131.8 |
| 30 గాజువాక | 54.7 | 127.9 |
| 31 పెదగంట్యాడ | 57.6 | 144 |
| 32 పరవాడ | 92.8 | 127.5 |
| 33 అనకాపల్లి | 85.1 | 168.5 |
| 34 మునపాక | 95.3 | 155.4 |
| 35 కశింకోట | 103.2 | 168.2 |
| 36 మాకవరపాలెం | 95.4 | 202.8 |
| 37 కోటవురట్ల | 91.6 | 182.7 |
| 38 పాయకరావుపేట | 165.8 | 205.3 |
| 39 నక్కపల్లి | 137.5 | 214.5 |
| 40 ఎస్.రాయవరం | 115.8 | 156.5 |
| 41 ఎలమంచిలి | 103.9 | 162.4 |
| 42 రాంబిల్లి | 108 | 152.5 |
| 43 అచ్యుతాపురం | 77.6 | 152.5 |
| **మొత్తం** | **121.75** | **197.3** |

# నర్సీపట్నం డివిజన్‌లోనూ అదే పరిస్థితి



గొలుగొండ: కొత్తమల్లంపేటలో నాటడానికి సిద్ధంగా వున్న నారు

**నర్సీపట్నం:** నర్సీపట్నం డివిజన్‌లో జూలైలో సాధారణ వర్షపాతంలో 40 నుంచి 45 శాతం వరకు తక్కువ నమోదైంది. వర్షాలు కురవకపోగా ఎండలు మండిపోతుండడంతో దమ్ము చేయడానికి నీరు అందుబాటులో లేదు. వరి నారును బతికించుకోవడానికి బిందెలు, కుండలతో నీరు తెచ్చి పోస్తున్నారు. నారు అందుబాటులో వున్న ప్రాంతాల్లో నాట్లు వేయడానికి తగినంత నీరు లేదు. దీంతో నారు ముదిరిపోతున్నది. మెట్ట భూముల్లో వేసిన పంటలు ఎండలకు తలలు వాల్చి, వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. సాధారణంగా ఈ సమయానికి వరి నాట్లు వేసి, పచ్చగా కళకళలాడుతుండాల్సి భూములు, దుక్కి దున్నకుండా బీళ్లు మాదిరిగా కనిపిస్తున్నాయి. ఈనెలాఖరు వరకు వరినాట్లు వేయడానికి అవకాశం వున్నప్పటికీ ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం, కోటవురట్ల, రోలుగుంట, తదితర మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరినాట్లు చాలా తక్కువ విస్తీర్ణంలో వేశారు. తాండవ జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తే నాతవరం, కోటవురట్ల మండలాల్లో వరి నాట్లు వేసే అవకాశం వుంది.

## ప్రభుత్వ నిర్ణయం ఆశ్చర్యకరం



గ్యాస్ సిలిండర్‌పై ఇస్తున్న రాయితీని ఎత్తి వేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ఆశ్చర్యకరం. దీనివల్ల పేద ప్రజలపై మోయలేని భారం పడుతుంది. ఇది ప్రజలు హర్షించే నిర్ణయం కాదు. దీనిని ఉపసంహరించుకుంటే బాగుంటుంది. ఒకవేళ సబ్సిడీ ఎత్తి వేసినా, ధరలను పెంచినా ఆ ప్రభావం ప్రజలపై పడకుండా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని భరించాలి. లేకపోతే మహిళలంతా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తారు.

**-సత్యనారాయణ, నక్కపల్లి**

## గ్యాస్ వినియోగించలేం



ప్రభుత్వం నుంచి అందిస్తున్న గ్యాస్ సబ్సిడీని ఎత్తి వేస్తే గ్యాస్ వినియోగంచలేని పరిస్థితి నెలకొంటుంది. ఇప్పుడే గ్యాస్ వినియోగించే పరిస్థితి మా గిరిజనులకు లేదు. ఈ క్రమంలో సబ్సిడీ ఎత్తి వేస్తే ఆర్థిక ఇబ్బందులు పడతాం. ఈ విషయంలో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి.

**-జి.రాణి, బొడ్డాపుట్టు గ్రామం, జి.మాడుగుల**



# గ్యాస్ రాయితీపై బండ

**సబ్సిడీ ఎత్తివేతతో పొగరహితమయ్యేనా..?**

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై విమర్శల వెల్లువ
- సామాన్యులపై పెను భారమని నిరసనలు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న మహిళలు
- కర్రల పొయ్యిలే దిక్కని సర్వత్రా అభిప్రాయం

**పొగరహితమే ప్రభుత్వాల లక్ష్యం.. ఇది సాధ్యం కావాలంటే ఇంటింటికీ గ్యాస్ ఉండాలన్నదే అభిమతం.. అందుకే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారందరికీ తక్కువ ధరకు, అది కూడా ప్రస్తుతం రూపాయ కూడా ఇవ్వకుండానే కనెక్షన్లు పంపిణీ చేసేస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా, గ్యాస్‌పై ఇస్తున్న రాయితీని ఎత్తి వేయాలని నిర్ణయించడంతో సమస్య మొదటికొస్తున్నట్టు అయింది. ప్రతి నెలా రూ.4 పెంచడం ద్వారా రాయితీ మొత్తాన్ని ఎత్తి వేయన్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సాధారణ, మధ్య తరగతి ప్రజలకు రుచించడం లేదు. ఇలాగైతే పొగర'హిత'ం ఎలా సాధ్యమని వారు ప్రశ్నిస్తున్నారు. మహిళలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాయితీ ఎత్తి వేస్తే కర్రల పొయ్యిలే దిక్కు అని చాలా మంది తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.**

## యోచన విరమించుకోవాలి



ఒక వైపు ప్రతీ ఇంటికి వంట గ్యాస్ సిలిండర్‌లను పంపిణీ చేసి ఆడవాళ్లకు అండగా నిలుస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వాలు, మరో వైపు గ్యాస్ సబ్సిడీని తొలగించి భారం మోపడం సమంజసంగా లేదు. ఇప్పటికే గ్యాస్‌ను కొనుగోలు చేసుకునే స్థాయిలో ధర లేదు. ఈ తరుణంలో ఉన్న సబ్సిడీని కూడా ఎత్తి వేయడం తగదు. ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలి.

**-దొడ్డి హిమబిందు, విజయరామ రాజుపేట, అనకాపల్లి**

## పొగరహితం ఎలా..?



పొగ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఇంటికి గ్యాస్ పంపిణీ చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు, ఇప్పుడు గ్యాస్ బండలు తీసుకున్న వారికి చుక్కలు కనిపించేలా ధరలు పెంచడం అన్యాయం. సబ్సిడీ ఎత్తి వేస్తే గ్యాస్ గుది బండలా మారుతుంది.

**-పి.లక్ష్మీనారాయణమ్మ, మునగపాక మండలం**

## రాయితీ ఎత్తివేతతో ఇబ్బందులే..



గ్యాస్ పంపిణీలో ప్రభుత్వం ఇస్తున్న రాయితీని ఎత్తి వేస్తే మా లాంటి పేద వారికి ఇబ్బందులు తప్పవు. సబ్సిడీ ఇవ్వడం వల్ల కొంత ఆర్థిక భారం తగ్గుతుంది. దీనివల్ల మాకు ఉపశమనం దక్కుతుంది. ప్రభుత్వం సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని పునరాలోచించాలి. లేని పక్షంలో నిరుపేద కుటుంబీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుంది.

**- గంజాయి సింహాచలం, ఐటీడీఏ క్వార్టర్స్ కాలనీ, పాడేరు**

## మళ్లీ కర్రల పొయ్యిలే దిక్కు



ఇప్పటికే గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకాయి. దీనికితోడు దశలవారీగా సబ్సిడీని ఎత్తివేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం బాధగా ఉంది. ఇదే జరిగితే రానున్న రోజుల్లో కర్రల పొయ్యిలే దిక్కయ్యేలా ఉన్నాయి. వంట గ్యాస్ సిలిండర్‌లను సబ్సిడీపైనే పంపిణీ చేయాలి.

**-జె.సూర్యకళ, మళ్లవీధి, అనకాపల్లి**

## సబ్సిడీ ఎత్తి వేయడం అన్యాయం



సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్‌ను పూర్తిగా అందుబాటులోకి తీసుకు వచ్చి, ఇప్పుడు క్రమంగా సబ్సిడీని ఎత్తి వేయడం అన్యాయం. గతంలో వలే పూర్తి స్థాయిలో సబ్సిడీ అందించినట్టయితే పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సబ్సిడీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూడడం అన్ని వర్గాలకు భారంగా మారే ప్రమాదం ఉంది. ఈ ఆలోచనను విరమించుకోవాలి.

**-కె.దేవి, గృహిణి, కొత్తవీధి, నర్సీపట్నం**

## సామాన్యులకు భారమే



రాయితీపై ప్రభుత్వం వంట గ్యాస్ సరఫరా చేస్తోంది. రానున్న రోజుల్లో సబ్సిడీ ఎత్తి వేస్తారనే ప్రచారం జరుగుతోంది. గ్యాస్ రాయితీ ఇవ్వకపోతే సామాన్యులకు గ్యాస్‌తో వంటలు చేయడం కష్టమే. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోగా, గ్యాస్ సబ్సిడీ కూడా పోతే మరింత భారమే.

**-దొండా లక్ష్మి, వీరవిల్లి అగ్రహారం, చోడవరం**

## గ్యాస్ సబ్సిడీ తీసేయడం అమానుషం



గ్యాస్ సబ్సిడీ ఎత్తి వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం చాలా అమానుషం. సబ్సిడీ ఇచ్చినా ప్రతిసారీ గ్యాస్ విడిపించుకోవడం కోసం ఆరు, ఏడు వందల రూపాయలు దాచుకోవాల్సి వస్తుంది. అలాంటిది గ్యాస్ సబ్సిడీ ఎత్తివేస్తే సిలిండర్ ధరలు ఇంకా పెరిగిపోయే ప్రమాదం ఉంది. మాలాంటి నిరుపేదలకు గ్యాస్ సిలిండర్‌ను ప్రభుత్వ సబ్సిడీపైనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

**-పి.సరోజని, కొత్తూరు గ్రామం, అనకాపల్లి మండలం**

## ప్రభుత్వ నిర్ణయం దారుణం



నిత్యావసరాల ధరలు తగ్గుతాయని ప్రచారం చేసినా ఏవీ తగ్గలేదు. ఇపుడు గ్యాస్ సిలిండర్‌పై రాయితీ తొలగించడం వంట కూడా భారంగా మారనుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటిని నడపడం చాలా కష్టమవుతుంది. వంట గ్యాస్ రాయితీ ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణం. ఈ విషయంలో ప్రభుత్వాలు మాలాంటి పేద వారిని దృష్టిలో ఉంచుకుని

**-పూసర్ల సతీమణి, గృహిణి, చోడవరం మండలం**

## పేద ప్రజలకు కష్టం



ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ గ్యాస్ మంజూరు చేయడంతో, అందరూ ప్రస్తుతం గ్యాస్‌నే వినియోగిస్తున్నారు. మొదట్లో ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చినప్పటికీ గత ఏడాది కాలంగా దీని మంజూరులో చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రస్తుతం దాన్ని కూడా ఎత్తి వేయడం వల్ల గ్యాస్ ధర అధికమై సామాన్యులకు భారంగా మారుతుంది. అదే జరిగితే గ్యాస్‌పై సామాన్యులు వంట చేయడం కష్టమవుతుంది. కట్టెల పొయ్యిని ఆశ్రయించక తప్పదు

**-ఆలుగు మణి, గృహిణి, ఐదు రోడ్ల జంక్షన్, నర్సీపట్నం**

## గ్యాస్‌పై సబ్సిడీ ఇవ్వాల్సిందే..



ప్రజలను కట్టెలు పొయ్యిల నుంచి నెమ్మదిగా తప్పించి సుఖం అలవాటు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు గ్యాస్‌కు ఇచ్చే సబ్సిడీని తగ్గించే ప్రయత్నం చేస్తే ఎలా? ఈ నిర్ణయం వల్ల మధ్య తరగతి, పేదల ప్రజలపై అధిక భారం పడుతుంది. దీనివల్ల గ్యాస్ వంటకు దూరం కావల్సి వస్తుంది. అందువల్ల గ్యాస్‌కు సబ్సిడీని ఇవ్వాలి.

**-కె.శోభారాణి, గృహిణి, కొబ్బరితోటవీధి, పాయకరావుపేట**

## సబ్సిడీ ఎత్తివేత సరికాదు



పెరిగిన ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే, ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీ ఎత్తివేసే ప్రయత్నం చేయడం సరికాదు. ఈ నిర్ణయం మార్చుకోవాలి. ప్రతి నెలా నాలుగు రూపాయలు పెంచుతూ, తర్వాత రాయితీ తీసేస్తే పూర్తి ధరకు గ్యాస్ కొనుగోలు చేయడానికి పేదలకు ఇబ్బందులు పడక తప్పదు. ఈ నిర్ణయంపై పునరాలోచించాలి.

**-షేక్ ఆయేషా బేగం, పెదపీర్లపంజావీధి, పాయకరావుపేట**

## రాయితీపై విద్యుత్ గృహోపకరణాలు

### నర్సీపట్నంలో విక్రయ కేంద్రం ప్రారంభం

**నర్సీపట్నం:** విద్యుత్ ఆదాకు ఉపయోగపడే గృహోపకరణాల విక్రయాలను మంగళవారం తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) అధికారులు ప్రారంభించారు. పెదబొడ్డేపల్లిలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ రెవెన్యూ విభాగం ఏఏఓ ఎస్.రామునాయుడు విక్రయాలను లాంఛనంగా ప్రారంభించారు. రెండున్నర సంవత్సరాల వారంటీ గల 50 వాట్‌ల సీలింగ్ ఫ్యాన్ రూ.1100లకు, మూడు సంవత్సరాల వారెంటీ గల 9 వాట్‌ల ఎల్‌ఈడీ బల్బు రూ.70లకు, మూడు సంవత్సరాల వారెంటీ గల 20వాట్‌ల ట్యూబ్‌లైట్ సెట్ రూ.220లకు విక్రయిస్తారని అధికారులు తెలిపారు.

ఈ పరికరాలను తక్కువ ధరలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వినియోగదారులకు అందజేస్తున్నామని ఏఏఓ రామునాయుడు అన్నారు. డివిజన్ పరిధిలో గల 15 సెక్షన్‌లకు చెందిన సుమారు రెండు లక్షల మంది విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వీటి వాడకం వల్ల విద్యుత్ గణనీయంగా ఆదా అవుతుందన్నారు. వినియోగదారులు వారి విద్యుత్ బిల్లు జెరాక్స్ కాపీ తీసుకు రావాల్సి ఉందని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జేఏఓ సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ ఇంజనీర్లు పి.నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, ఏజెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్‌బండ

**సబ్సిడీ ఎత్తివేత నిర్ణయంపై నిరసన గళం**

**ప్రతి నెలా నాలుగు రూపాయలు చొప్పున పెంపు**

**పేద, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం**

**ఆందోళనకు సిద్ధమవుతున్న సంఘాలు పార్టీలు**

**(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)**

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్లపై రాయితీ ఎత్తివేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల నగరవాసులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్లపై ప్రతి నెలా నాలుగు రూపాయలు చొప్పున పెంచుతూ రాయితీకి పూర్తిగా స్వస్తి పలకనున్నట్టు కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ సోమవారం లోక్‌సభలో ప్రకటించిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రి నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఇండియన్ ఆయిల్ కంపెనీలకు సంబంధించి నగరంలో సుమారు మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. వీరంతా ప్రతి నెలా సగటున ఒక గ్యాస్ సిలిండర్‌ను వినియోగిస్తుంటారు. సోమవారం సిలిండర్ (14.2 కిలోలు) ధర రూ.524 వుంది. ఈ మొత్తాన్ని గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్‌కి అందజేస్తే అందులో 36 నుంచి 40 రూపాయలు సబ్సిడీ కింద వినియోగదారుడి బ్యాంక్ ఖాతాకు జమ అవుతోంది. అంటే సబ్సిడీ రూపంలో ప్రతినెలా రూ.5.4 కోట్లు నగరవాసులకు అందుతోంది. అయితే తాజా నిర్ణయం కారణంగా సబ్సిడీగా వినియోగదారుడికి చేరుతున్న మొత్తంలో నుంచి ప్రతి నెలా రూ.4 చొప్పున తగ్గుతుంది. ఇలా తొమ్మిది నెలలపాటు నాలుగు రూపాయల చొప్పున పెంచి సబ్సిడీ ఎత్తివేస్తుంది. ఈ నిర్ణయం వల్ల సంపన్న వర్గాలపై పెద్దగా ప్రభావం పడకపోయినా, నిరుపేద, మధ్య తరగతి ప్రజలపై మాత్రం కొంత ప్రభావాన్ని చూపుతుందని వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కిరోసిన్, పంచదారపై సబ్సిడీని ఎత్తేయడంతో ఇబ్బందిపడుతున్న సామాన్యులకు తాజా నిర్ణయం మరింత ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొంటున్నారు.

### కార్పొరేట్ల కోసం పేదలకు ఇచ్చే సబ్సిడీని ఎత్తేస్తున్నారు



కేంద్ర ప్రభుత్వం చెప్పకుండానే ప్రపంచ బ్యాంకు సరళీకరణ విధానాలను అమలు చేసేస్తోంది. అందులో భాగంగానే కార్పొరేట్ సంస్థలు, దిగ్గజాలకు రాయితీలు ఇచ్చేందుకు సామాన్యులకు ఇస్తున్న సబ్సిడీలను ఎత్తేస్తోంది.

**-సీహెచ్.నరసింగరావు, సీపీఎం రాష్ట్ర నేత**

- బురడవీధి వద్ద కాఫీతోటల్లోకి దూసుకుపోయిన ఆర్‌టీసీ బస్సు
- త్రుటిలో తప్పిన ప్రమాదం
- సురక్షితంగా బయటపడిన 40 మంది ప్రయాణికులు
- ఎదురుగా బైక్ రావడంతో ప్రమాదం
- ద్విచక్రవాహనదారుడుకి తీవ్ర గాయాలు

రోడ్డు దిగువ భాగానికి దూసుకుపోయిన బస్సు



# ఏ దేవుడో.. రక్షించాడు!

**చింతపల్లి:** చింతపల్లి-నర్సీపట్నం ప్రధాన రహదారి పరిధిలోని బురడవీధి మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో ఆర్టీసీ బస్సు రోడ్డు దిగువలోని కాఫీతోటల్లోకి దూసుకుపోయింది. అదృష్టవశాత్తు రక్షణ గోడగా నిర్మించిన ఇనుప కంచె అడ్డగా ఉండడంతో ఘోర ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడినప్పటికీ ద్విచక్రవాహనదారుడుకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణికులు తెలిపిన వివరాల మేరకు... నర్సీపట్నం డిపోకు చెందిన చింతపల్లి వెళ్లే బస్సు మంగళవారం సుమారు ఉదయం తొమ్మిదిన్నరకు లంబసింగి జంక్షన్‌కి చేరుకుంది. ప్రయాణికులను దించి చింతపల్లికి వెళ్తుండగా బురడవీధి మలుపు వద్ద ద్విచక్రవాహనదారుడు ఆకస్మికంగా వచ్చాడు. బైక్ బస్సుకి ఎడమవైపువస్తుండడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కుడి వైపునకు స్టీరింగ్ మళ్లించడం, ఎదురుగానున్న రహదారి రక్షణ ఇనుప కంచెను ఢీకొని లోయలోకి దూసుకునిపోవడం క్షణాల్లో జరిగిపోయాయి. ఇనుప కంచె బస్సు వెనుక చక్రాలను అడ్డుకోవడంతో బస్సు గాలిలో వేలాడి నెమ్మదిగా కిందనున్న కాఫీతోటల్లోకి జారుకుంది. దీంతో అందులో ఉన్న 40 మంది ప్రయాణికులకు చిన్న గాయం కూడా తగలకుండగా సురక్షితంగా బయటపడ్డారు. కాగా ద్విచక్ర వాహనచోదకుడు గబ్బాడకు చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ ఎన్. కన్నంనాయుడుకి మాత్రం తీవ్రగాయాలయ్యాయి. ఆయన కుడికాలు విరిగిపోయింది. వెంటనే ప్రయాణికులు 108 వాహనానికి కాల్ చేయడంతో వారు ఆయన్ను నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి నిలకడగా వైద్యులు తెలిపారు.



బస్ ముందు చక్రాల్లో చిక్కుకున్న ద్విచక్ర వాహనం

# కాటేసిన విద్యుత్ తీగలు

- విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికురాలి మృతి
- రెండో అంతస్థులో శ్లాబ్‌పై పని చేస్తుండగా తగిలిన వైరు
- అక్కడికక్కడే మృతి
- తేగాడలో విషాదం

**కశింకోట :** విద్యుదాఘాతానికి గురై ఓ మహిళా కూలీ మృతి చెందింది. తేగాడలో మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నీటిపల్లి లక్ష్మి(25) అనే మహిళ భవన నిర్మాణ కార్మికురాలిగా పని చేస్తోంది. కొద్ది రోజులుగా అదే గ్రామానికి చెందిన సీమంతుల రమణ రెండో అంతస్తు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మంగళవారం శ్లాబ్ ఊర్పు పనులు చేపట్టారు. ఈ మేరకు రెండో అంతస్తు డెకింగ్‌పై నిలబడి లక్ష్మి కింద నుంచి ఊచలు అందుకుంటుంది. ఈ సమయంలో ఇనుప ఊచ ఒకటి ప్రమాదశాత్తు 11 కేవీ విద్యుత్ వైరుకి తగలడంతో లక్ష్మి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వెంటనే తోటి కూలీలు, వెంటనే సరఫరా నిలుపుదల చేసి లక్ష్మిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.కానీ అప్పటికేఆమెమృతి చెందింది. ఆమెకి భర్త లక్ష్మణరావు, కుమారుడు అజయ్ ఉన్నారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి రూరల్ సీఐరామచంద్రరావు, కశింకోట ఎస్‌ఐ మధుసూదనరావు, సర్పంచ్ సిదిరెడ్డి సూర్యనారాయణ,ఎంపీటీసీ సభ్యుడు కరక బాబూరావు సందర్శించి, జరిగిన సంఘటనపై ఆరా తీశారు. లక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



మృతురాలు లక్ష్మి

### విద్యుత్ షాక్‌తో యువకుడికి గాయాలు

**బుచ్చెయ్యపేట :** మేకలకు మేత కోసం వేప చెట్టు ఎక్కిన యువకుడు విద్యుదాఘాతానికి గురై గాయాలపాయ్యాడు. బంగారుమెట్ట ఎస్సీ కాలనీలో వేప చెట్టు కొమ్మలు కోయడానికి ఎల్‌బీపీ అగ్రహానికి చెందిన పల్లా శ్రీను వేప చెట్టు ఎక్కాడు. కొమ్మలు కోస్తున్న సమయంలో విద్యుత్ వైరును గమనించలేదు. దీంతో కత్తి వైర్‌కి తగలడంతో విద్యుత్ షాక్‌కు గరయ్యాడు.విషయాన్ని గమనించిన కాలనీ యువకులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి, బాధితుడ్ని వడ్డాది పీహెచ్‌సీకి తరలించారు.

## సైకిల్‌పై నుంచి జారి పడి బాలుడి మృతి



**గొలుగొండ :** మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన చందక సాయి(10)సైకిల్‌పై నుంచి జారి పడి మృతి చెందాడు. ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. సాయి సోమవారం సాయంత్రం సైకిలు తొక్కుతుండగా అదుపు తప్పి బోరు వద్ద పడిపోయాడు. ఆ సమయంలో పొట్ట నొప్పి ఎక్కువగా రావడంతో తల్లిదండ్రులు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి కేజీహెచ్‌కి తరలించారు.మంగళవారం ఉదయం అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

### 13న బాడీ బిల్డింగ్ పోటీలు

**విశాఖపట్నం (స్పోర్ట్సు):** నవ్యాంధ్రప్రదేశ్ ఫిట్‌నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నేతృత్వంలో మను బాడీ కేర్ జిమ్ నిర్వహిస్తున్న మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు ఈనెల 13న జరగనున్నాయని అసోసియేషన్ కార్యదర్శి సాల్మన్‌రాజ్ తెలిపారు. మురళీనగర్‌లోని వైశాఖి స్కేటింగ్ పార్కు వేదికగా జరిగే ఈపోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 200 మంది బాడీ బిల్డర్లు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు.





ఎన్‌టీఆర్ వైద్యాలయంలో చికత్స పొందుతున్న ఉపాధి కూలీలు

## ఆటో బోల్తా పడి పది మందికి గాయాలు

**కశింకోట :** మండలంలోని జోగారావుపేట వంతెన వద్ద మంగళవారం ఆటో బోల్తా పడడంతో అదే గ్రామానికి చెందిన పది మంది ఉపాధి కూలీలు గాయపడ్డారు. ఇందులో ఓ ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. జోగారావుపేటకు చెందిన సుమారు 40 మంది కూలీలు ఆటోలో ఉపాధి పనులకు పేరంటాలపాలెం గ్రామానికి వచ్చారు. ఇక్కడ పనులు ముగించుకొని తిరిగి ఆటోలో స్వగ్రామానికి వెళ్తుండగా జోగారావుపేట వంతెన వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న అల్లం వెంకటలక్ష్మి, ముని నూకరత్నం, ముని సత్యవతి, మందపల్లి వెంకటలక్ష్మి, పువ్వల సంజీవ్‌తోపాటు మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగ్రాతులందర్ని హుటాహుటీన అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు.పువ్వలసంజీవ్ పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కుతరలించారు. 30 మంది కూలీలు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. క్షతగాత్రులను ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పరామర్శించారు.కూలీలందరికీ మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. క్షతగాత్రులకు, వారి వెంట వచ్చిన బంధువులకు భోజనవసతులు ఏర్పాటు చేశారు.

## వివాహిత ఆత్మహత్య

**కొయ్యూరు :** కుటుంబ కలహాల నేపథ్యంలో యు.చీడిపాలెం శివారు పలకజీడికి చెందిన ఓ వివాహిత సోమవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బాకూరి రాములమ్మ, ఆమె కుటుంబ సభ్యులకు కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం సాయింత్రం ఆమె పురుగుమందు తాగింది. దీన్ని గుర్తించిన భర్త బొజ్జడుతో పాటు కుటుంబీకులు వెంటనే 108 వాహనంలో రాత్రి పది గంటల సమయంలో ఆమె తూర్పుగోదావరి జిల్లా వై రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స తరువాత పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఏడు గంటలకు మృతి చెందింది. ఆమెకి భర్త, నలుగురు పిల్లలు ఉన్నారు. రాములమ్మ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మాడుగుల రూరల్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం బాంబు పేలడంతో తీవ్రంగా గాయపడిన బొబ్బాది సూర్యనారాయణ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మాడుగుల మోదకొండమ్మ ఉత్సవాల్లో భాగంగా బాణసంచా పేల్చివేతలో సూర్యనారాయణ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ను మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు.

### రెండు ప్రొజెక్టర్లు అపహరణ

**అచ్యుతాపురం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు ప్రొజెక్టర్‌లు సోమవారం రాత్రి చోరీకి గురయ్యాయి. ఈ మేరకు మంగళవారం పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉదయం పాఠశాల తెరిచి చూసేసరికి చిందరవందరగా ఉండి, రెండు ప్రొజెక్టరులు చోరీకి గురైనట్టు గుర్తించామన్నారు.

# ‘వనం-మనం’ విజయవంతం చేద్దాం : కలెక్టర్

**విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి):** జిల్లాలో వర్షాలు బాగా కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటి వనం-మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వనం-మనం కార్యక్రమాన్ని యజ్ఞంలా భావించి ఈ నెలఖరులోగా లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. జిల్లాలో 12 రోడ్లను ఆర్‌అండ్‌బి శాఖకు కేటాయించామని, వాటి నిడివి 102 కిలోమీటర్లని, రోడ్లకిరు వైపులా మొక్కలు నాటాలని ఆశాఖ ఎస్‌ఈ మూర్తిని ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జీవీఎంసీ ఉద్యానవన శాఖాధికారి దామోదర్, డీఎఫ్‌వో రాజారావు, జడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ్, తదితరులు పాల్గొన్నారు.

### ఆ మొక్కలపై నిఘా ఉంచాలి

జిల్లా అటవీశాఖ నిర్వహించే నర్సరీల ద్వారా మొక్కలను వివిధ శాఖలకు, రైతులకు పంపిణీ చేస్తున్నారని, అటువంటి మొక్కలు పెంచుతున్నారా? లేదా..? అనే దానిపై నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడారు. అటవీశాఖ వేలాది మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తోందని, రైతులు ఆ మొక్కలు నాటుతున్నారో వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

# ఏజెన్సీలకు భోజనం?

... మొదటి పేజీ తరువాయి

తయారుచేసి పాఠశాలలకు సరఫరా చేస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఇదే విధానం అమలుచేసేవారు. అయితే గ్రామాల్లో మాత్రం డ్వాక్రా సంఘాలు లేదా కొందరు మహిళలు భోజనం తయారుచేస్తున్నారు. బిల్లుల మంజూరు నుంచి వంటశాలలు, గ్యాస్‌కు ఇబ్బందులు వున్నప్పటికీ బడి పిల్లలకు భోజనం పెడుతున్నారు. అయితే రెండు, మూడు మండలాలు ఒక ఏజెన్సీకి అప్పగిస్తే పథకం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వంటశాలలను కేంద్రీకృతం చేయాలని నిర్ణయించింది.

సుమారు పదిహేను వేల నుంచి పాతిక వేల మంది పిల్లలకు ఒకేచోట భోజనం సిద్ధం చేసేలా కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. దీనిపై విద్యాశాఖ క్షేత్రస్థాయిలో సర్వే చేసి జిల్లాలో తొమ్మిది చోట్ల సెంట్రలైజ్డ్ కిచెన్ షెడ్లు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. ప్రతిపాదిత జాబితాలో చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమిలి మండలం చిట్టివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు), పెదగంట్యాడ మండలం బి.దుగ్గవానిపాలెం, అచ్యుతాపురం కేజీబీవీ సమీపంలోని పాత సాంఘిక సంక్షేమ హాస్టల్, తాళ్లపాలెం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల, సింహాచలం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల, ఎస్.రాయవరం మండలం నారాయణపట్నం ఉన్నత పాఠశాల, నర్సీపట్నం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల వున్నాయి. ఇక్కడ వంటశాలలు ఏర్పాటుచేసి భోజనం తయారుచేసి చుట్టుపక్కల వున్న ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ పథకం నుంచి ఏజెన్సీ పాఠశాలలను మినహాయించారు. ఏజెన్సీలో పాఠశాలలకు భోజనం సరఫరా చేయడం సాధ్యంకాదని అధికారులు నిర్ణయించారు. అంటే అక్కడ పాత విధానమే కొనసాగుతుంది. అయితే ప్రభుత్వ ప్రతిపాదనను డ్వాక్రా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కష్టమో నష్టమో...వేల మంది గ్రామీణ మహిళలు మధ్యాహ్న భోజన పథకంతో పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. బిల్లుల మంజూరుకు మూడు నెలల సమయం పడుతున్నా ఓపికపడుతూ పిల్లలకు ఇబ్బందిలేకుండా భోజనం అందిస్తున్నారు. అయితే కొన్నిచోట్ల భోజన పథకం నిర్వహణపై విమర్శలు రావడంతో పాఠశాలల్లో వంట ఎత్తివేతకు టీచర్లు మొగ్గుచూపుతున్నారు. ఎందుకంటే ప్రతిరోజు ఉదయం వంటకు సామగ్రి



సరఫరా నుంచి మధ్యాహ్న సమయంలో పిల్లలు తింటున్నారా? లేదా? రుచిగా వుందా?...ఎంత మంది హాజరయ్యారనే వివరాలను ఆన్‌లైన్‌లో విద్యాశాఖకు పంపాలి. వంటశాలలు, తాగునీరు సదుపాయం, భోజనం ముగియగానే పరిసరాలు శుభ్రం చేయడం నుంచి భోజనం నాణ్యత బాగాలేకపోయినా పాఠశాల హెచ్ఎందే బాధ్యత. ఐదు వందలకు మించి విద్యార్థులున్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణతో ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రతిపాదనను ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవల్సి వుంది.

మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి ఏప్రిల్ వరకు బిల్లులు బట్వాడా చేశారు. ఆ తరువాత బడ్జెట్ విడుదల చేసినా ట్రెజరీలో బిల్లులు నిలిపివేశారు. అయితే డ్వాక్రా సంఘాలు ఆందోళన చేయడంతో గత నెలలో బిల్లులు మంజూరుచేశారు. కాగా పాఠశాలలు తెరిచిన తరువాత అంటే జూన్ 12 నుంచి మాత్రమే బిల్లులు ఇవ్వాల్సి వుంది. టీచర్ల బదిలీలు నిర్వహణలో బిజీగా వున్న విద్యాశాఖ త్వరలో జూన్, జూలై నెలల బిల్లులు చెల్లించాలని నిర్ణయించింది.

కాగా ఈ పథకం ప్రారంభంలో విశాఖ నగరంలో నాంది సంస్థ నిర్వహించేది. తరువాత ఈ సంస్థపై విమర్శలు రావడంతో పథకం బాధ్యతల నుంచి తప్పించి ఇస్కాన్, అక్షయపాత్రకు అప్పగించారు. ప్రస్తుతం నగరంలో 145 పాఠశాలలకు ఈ రెండు సంస్థలు భోజనం సరఫరా చేస్తున్నాయి.

## వారానికి మూడు రోజులు గుడ్డు

### ఏజెన్సీ ఖరారు...రూ.2.35 చొప్పున ప్రభుత్వం చెల్లింపు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇకపై వారానికి మూడు రోజులు (సోమ, బుధ, శుక్రవారాలు) గుడ్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఉత్తర్వులు మంగళవారం నుంచి అమలులోకి వస్తాయి. విశాఖ జిల్లాలో 2.7 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ఇప్పటివరకు వారానికి రెండు రోజులు గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించినా ఎక్కువచోట్ల అమలుకావడం లేదు. గుడ్డు సరఫరాకు వంట ఏజెన్సీలు అనేక కుంటిసాకులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గుడ్ల సరఫరాను జిల్లాకొక ఏజెన్సీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి టెండర్లు ఆహ్వానించింది. విశాఖ జిల్లాలో గుడ్లు సరఫరా చేసే అవకాశం యునైటెడ్ ట్రేడర్స్ అనే సంస్థకు దక్కించుకుంది. గుడ్డుకు రూ.2.35 పైసలు ప్రభుత్వం చెల్లిస్తోంది. గుడ్ల సరఫరాలో అవకతవకలు అరికట్టేందుకు వాటికి రంగులతో ముద్ర వేయాలని నిర్ణయించింది. నెలలో ప్రతి వారానికి ఒక రంగు గుడ్డు ఇవ్వాలి. మొదటి వారం పసుపు, రెండోవారం ఆకుపచ్చ, మూడోవారంలో నీలం, నాల్గవ వారం ఎరువు, ఐదో వారం గోధుమ రంగుతో కూడిన స్టాంపు వేయాల్సి వుంటుంది. ముందు నెలలో విద్యార్థుల హాజరు శాతం మేరకే మరుసటి నెలకు గుడ్లు సరఫరా చేస్తారు. ప్రభుత్వం ఖరారు చేసిన ఏజెన్సీ మాత్రమే గుడ్లు సరఫరా చేయాలి తప్ప వంట వండే ఏజెన్సీలకు సంబంధం లేదు. వంట ఏజెన్సీలకు గుడ్డు ధర మినహాయించి మిగిలిన బిల్లు చెల్లిస్తారు.

#### నగరంలో పిల్లలకు లేనట్టేనా?

అయితే విశాఖ జిల్లాలో నగరం తప్ప మిగిలిన ప్రాంతాల్లో గుడ్లు సరఫరా చేస్తారు. నగరంలో హిందూ ధార్మిక సంస్థలైన ఇస్కాన్, అక్షయపాత్ర ఇక్కడ 145 పాఠశాలల పిల్లలకు భోజనం సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వంతో ఒప్పంద సమయంలోనే గుడ్డు ఇవ్వలేమని ఈ రెండు సంస్థలు పేర్కొన్నాయి. అందువల్ల నగరంలో 145 పాఠశాలల్లో గుడ్డు ఇవ్వరు. పాఠశాలల పిల్లలకు వారానికి మూడు గుడ్లు ఇవ్వడంతో వారిలో పోష్టికాహార విలువలు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘ నేత డి.మధు అభిప్రాయపడ్డారు.

## బస్సులో బాంబు పేలుడు

- డముకు వ్యూపాయింట్ వద్ద సంఘటన
- ఉలిక్కిపడ్డ ప్రయాణికులు
- మావోయిస్టు అమరవీరుల సంస్మరణ
- వారోత్సవాల నేపథ్యంలో అలజడి




అనంతగిరి/అనంతగిరి రూరల్, ఆగస్టు 1: విశాఖ ఏజెన్సీలోని అనంతగిరి మండలం డముకు వద్ద మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సులో నాటుబాంబు పేలింది. ఈ పేలుడుకు బస్సు వెనుక భాగంలో అద్దాలు పగిలిపోయాయి. అలాగే బస్సులో ఒకచోట పెద్ద రంధ్రం ఏర్పడింది. ప్రయాణికులు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. వివరాలిలా వున్నాయి. ఎస్.కోట డిపోకు చెందిన బస్సు విశాఖ నుంచి డుంబ్రిగుడ మండలం కించుమండ బయలుదేరింది. ఘాట్‌రోడ్డులో డముకు సమీపంలోని వ్యూపాయింట్ వద్దకు వెళ్లేసరికి పెద్ద శబ్దంతో పేలుడు సంభవించి మొత్తం పొగ అలముకుంది. బస్సును డ్రైవర్ నిలిపివేయడంతో ప్రయాణికులంతా కిందకు దిగిపోయారు. సుమారు 20 నిమిషాలపాటు పొగ అలాగే వుండిపోవడంతో ఏం జరిగిందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. పొగ తగ్గిన తరువాత అంతా పరిశీలించగా బస్సులో వెనుక నుంచి మూడో సీటు కింద పేలుడు సంభవించినట్టు గుర్తించారు. అక్కడ పెద్ద రంధ్రం పడి వుంది. బస్సు వెనుక వున్న అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా గాజుపెంకులు సీట్లపై పడ్డాయి. ఆ వెనుక సీట్లో వున్న శ్రీకాకుళం జిల్లా బానాది గ్రామానికి చెందిన అప్పాబత్తుల నారాయణరావుకు భారీ శబ్దంతో చెవులు వినిపించకుండా పోయాయి. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న సికింద్రాబాద్‌కు చెందిన కుమారస్వామి అనే పర్యాటకునికి స్వల్పగాయాలయ్యాయి. విషయాన్ని డ్రైవర్,కండక్టర్ అనంతగిరి పోలీసులకు సమాచారం అందించగా మావోయిస్టు అమరవీరుల సంస్మరణ ఉత్సవాల కారణంగా సంఘటనా స్థలానికి వెంటనే చేరుకోలేకపోయారు. బస్సును అనంతగిరి స్టేషన్‌కు తీసుకువెళ్లాల్సిందిగా డ్రైవర్‌కు అరకులోయ సీఐ వెంకునాయుడు సూచించారు.

### వారోత్సవాలతో అలజడి

మన్యంలో మావోయిస్టుల వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో బస్సులో బాంబు పేలుడుతో అలజడి రేగింది. ఈ పేలుడుకు గల కారణాలు బయటకు రావాల్సి వుంది. ఎవరైనా ఆకతాయిలు బాంబు పెట్టారా లేక ఉద్దేశపూర్వకంగానే బస్సులో బాంబు పెట్టారా అనే దానిపై స్పష్టత రావాల్సి వుంది. అయితే పోలీసులు పలువురు ప్రయాణికులను ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది.

### పెద్దశబ్దం రావడంతో బస్సు ఆపివేశాను



బస్సు డముకులో ఆపుదామని నెమ్మదిగా వెళుతున్నాను. ఈలోగా పెద్దశబ్దం రావడంతో టైరు పంక్చరైందని భావించి ఆపాను. అప్పటికే బస్సులో పొగకమ్మడంతో భయపడి అందరం దిగిపోయాం. ప్రయాణికులకు ఏమైందోనని ఆరా తీసి విషయాన్ని పోలీసులకు తెలిపాను.

**కేవి రమణ, డ్రైవర్**



సీట్లపై పడిన గాజుపెంకులు

## జమాదులపాలెం భూములకు సంబంధించి
# 322 మందికి నోటీసులు



**కశింకోట:** మండలంలోని జమాదులపాలెంలోని సర్వే నంబరు 195/1లోని 210.86 ఎకరాల భూమికి సంబంధించి 322 మందికి నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ కె.వి.ఎస్.ఎస్.ప్రసాద్ చెప్పారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సాగులో 305 మంది రైతులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే వక్ఫ్‌బోర్డుకు ఒకటి, ఈనాం దారులు 15 మందికి నోటీసులు ఇచ్చామన్నారు. కశింకోటలో ఈనెల 4, 5 తేదీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తామన్నారు. గ్రామంలో ఇప్పటికే దండోరా వేయించామన్నారు. ఈ నెల మూడో తేదీన ఒకసారి దండోరా వేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు జేసి సృజన, అనకాపల్లి ఆర్డీవో ఎం.వి.సూర్యకళ ఆదేశించారని తెలిపారు.

# భారీగా మిగులు ఉపాధ్యాయులు

- 350 వరకు ఉంటారని అంచనా
- 5వ తేదీలోగా తెలుగు, హిందీ గ్రేడ్-2 పండిట్లకు పదోన్నతి

**విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి):** బదిలీల కౌన్సెలింగ్ ముగిసిన తరువాత జిల్లాలో భారీగా టీచర్లు మిగిలిపోయారు. రేషనలైజేషన్ తరువాత టీచర్లకు సరిపడ పోస్టులు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. యూపీ పాఠశాలల్లో తెలుగు/హిందీ పండిట్ పోస్టులను రద్దు చేయడం, ఉన్నత పాఠశాలల్లో గ్రేడ్-2 పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయడంతో ఎక్కువ మంది మిగిలిపోయారు. కౌన్సెలింగ్ పూర్తి తరువాత మిగిలిన వారిలో గ్రేడ్-2 తెలుగు, హిందీ పండిట్లు ఎక్కువగా వున్నారు. ఇంకా పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో బయాలజీ, ఫిజికల్ సైన్స్‌లో మిగులు టీచర్లు వున్నారు. 2008 డీ ఎస్సీ తరువాత తెలుగు పండిట్లు మిగులు కనిపిస్తోంది. వీరిని సర్దుబాటు కోసం హిందీ, ఇతర పోస్టులలో నియమించారు. ఇప్పటికీ కొందరు తెలుగు తప్ప ఇతర సబ్జెక్టులు బోధన చేస్తున్నారు. యూపీ పాఠశాలల్లో ఉన్న తెలుగు పండిట్ పోస్టులు రద్దుతో వీరు చేరేందుకు పోస్టులు లేవు. బదిలీల నేపథ్యంలో వీరిని మిగిలిన ఖాళీల్లో నియమించినట్టు చూపించకపోతే వేతనాలు బట్వాడా చేయలేరు. మిగులు టీచర్లను ఖాళీల మేరకు నియమించాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. అయితే గ్రేడ్-2 తెలుగు,. హిందీ పండిట్లు, పీఈటీలకు పదోన్నతులు ఇవ్వాలని మంగళవారం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఈనెలలోగా పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయాలని ఉత్తర్వులలో ఆదేశించింది. ఈ మూడు కేటగిరీలలో దాదాపు 180 ఖాళీలు వుంటాయని అంచనా. ప్రభుత్వ ఉతర్వుల మేరకు ఈనెల ఐదో తేదీలోగా పదోన్నతులు చేపడతామని డీఈవో నాగమణి మంగళవారం తెలిపారు. మిగులు జాబితాలో వున్న మిగిలిన సబ్జెక్టు టీచర్లను అవసరం వున్న చోట నియమిస్తామన్నారు. జిల్లాలో చాలా పాఠశాలల్లో టీచర్ల కొరత వున్న నేపథ్యంలో అక్కడకు పంపిస్తామన్నారు.

### బదిలీ టీచర్లకు నియామక ఉత్తర్వులు

కౌన్సెలింగ్‌లో బదిలీ అయిన టీచర్లు కొత్త పాఠశాలల్లో చేరేందుకు ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుంది. మంగళవారం సాయంత్రం వరకు స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో అన్ని సబ్జెక్టుల టీచర్లకు ఉత్తర్వులు ఇచ్చారు. ఏజెన్సీలో ఎస్జీటీలకు ఉత్తర్వులు పూర్తిచేశారు. మైదానంలో ఎస్జీటీలకు బుధవారం బదిలీ ఉత్తర్వులు ఇస్తామని డీఈవో నాగమణి తెలిపారు.




# చెరకు తోటల్లో కలుపు నివారణ



చెరకులో కలుపు మొక్కల బెడద పంట నాటిన మొదటి మూడు నెలల్లో అధికంగా ఉంటుంది. ఈ సమయంలో కలుపు నివారించకపోతే చెరకు దిగుబడి 20 నుంచి 30 శాతం వరకు తగ్గుతుంది. అంతేకాక సేద్యం ఖర్చు కూడా పెరిగిపోతుంది. కలుపు మొక్కలు తెగుళ్లకు, సూక్ష్మ జీవులకు, పురుగులకు ఆశ్రయమిచ్చి, పంటపై వాటి వ్యాప్తికి కారణమవుతాయి. చెరకులో కలుపు సమస్య నివారణపై చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి తెలిపిన వివరాలు...

కలుపు నివారణ కోసం చెరకు చాళ్ల మధ్య ఎండుటాకులు కప్పిన దృశ్యం

డాక్టర్ ఎం.భరతలక్ష్మి, చెరకు ప్రధాన శాస్త్రవేత్త

**అనకాపల్లి అగ్రికల్చర్:**

చెరకు నాటిన 120 రోజుల వరకు నీటి అవసరం ఎక్కువ. వేసవిలో నీటి తడులు దగ్గరగా ఇవ్వడంతోపాటు వర్షాకాలంలో తరచూ వర్షాలు పడుతుండడం వల్ల కలుపు మొక్కలు మొలిచి ఏపుగా పెరుగుతాయి. ఈ సమయంలోనే చెరకు మొలక రావడం, పిలకలు పెట్టడం జరుగుతుంది. కనుక మొదటి రెండు మూడు నెలల్లో కలుపు లేకుండా చేస్తే, చెరకు ముచ్చెలకు అవసరమైన సూర్యరశ్మి, గాలి తగిలి పంట బాగా ఎదుగుతుంది. ఆ తర్వాత దశలో చెరకు ఆకులు ఆవరించడం వల్ల కలుపు మొక్కలు అణచివేతకు గురై ఉధృతి తగ్గిపోతుంది.

చెరకులో గరిక, ఊద, తుంగ వంటి గడ్డి జాతి కలుపు, అంబటి కాడ, మురిపిండ, వామింట, ఉత్తరేగ, పల్లేరు, చిలకతోటకూర మొదలైన వెడల్పాకు కలుపు మొక్కలు; కాకిదొండ, బుడమదోస తదితర తీగ జాతి కలుపు మొక్కలు ఎక్కువగా పెరుగుతాయి. చెరకు తోటల్లో సకాలంలో కలుపును నివారించకుంటే ఎకరానికి ఆరు నుంచి ఎనిమిది టన్నుల చెరకు దిగుబడి తగ్గుతుంది.



జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇంతవరకు చెరకు సాధారణ విస్తీర్ణంలో 80 శాతం నాట్లు పూర్తయ్యాయి. సాధారణంగా రైతులు నాటే ముందు గడ్డిజాతి కలుపు ఉంటే గ్లైపోసేట్(41 శాతం) మందును లీటరు నీటికి పది మిల్లీలీటర్లు, పది గ్రాముల యూరియాను కలిపి కలుపు మొక్కల మీద పిచికారీ చేసి నివారిస్తారు. 15 రోజుల తర్వాత పొలం దున్ని చెరకును నాటుతారు. పొలం గట్ల మీద, నీటి కాలువల గట్లపైన కలుపు మొక్కలను కూడా తీసివేస్తే వీటి విత్తనాలు పొలంలోకి వ్యాపించవు. నాట్లకు ముందు పొలాన్ని బాగా దుక్కి చేయడం వల్ల కలుపు నశిస్తుంది. చెరకు మొదటి దశలో వచ్చే కలుపును ఎదగకుండా అరికట్టడానికి ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెరకు ఎండుటాకులను నాటిన మూడవ రోజున పలుచగా భూమిపై పరచాలి. ఇలా చేస్తే కలుపు అణచివేత మాత్రమే కాక భూమిలో తేమ కాపాడుకోవడం, పీకపురుగు ఉధృతిని తగ్గించుకోవడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయి.

చెరకు ముచ్చె నాటిన 40 నుంచి 50 రోజులకు... అంటే మొలక పూర్తయిన తర్వాత చెరకు వరుసల మధ్య కర్రనాగలి తోలి కలుపును నిర్మూలించవచ్చు. పంట నాటిన 60 రోజుల లోపల మాత్రమే ఇలా చేయాలి. పంట ఎదిగి పిలకలు పెట్టిన తర్వాత వీలుపడదు. చెరకు మొక్కలు విరిగి దెబ్బతింటాయి.

**కలుపు మందులు....**

కలుపు విత్తనాలు పొలంలో మొలవక ముందు అట్రజిన్ 50 శాతం పొడి మందును ఎకరానికి రెండు కిలోల చొప్పున 450 లీటర్ల నీటిలో కలిపి ముచ్చెలు నాటిన మూడో రోజున భూమి అంతా పూర్తిగా తడిసేలా వెనక్కి నడుస్తూ పిచికారీ చేయాలి. తర్వాత 60 రోజులకు కూలీలతో గొప్పు తవ్వి కలుపు తీయిస్తే మంచి ఫలితాలుంటాయి.

చెరకు ముచ్చెలు నాటిన 30 రోజులకు ఒకసారి 60 రోజులకొకసారి, 90 రోజులకొకసారి కూలీలతో కలుపు తీయించి గొప్పు తవ్వాలి. ఇలా కలుపు తీయాలంటే భూమిలో తగిన పదునుండాలి. అయితే కూలీల ఖర్చు అధికంగా ఉన్నందున రైతులు ఈ పద్ధతిలో కలుపు నివారణకు వెనుకాడుతున్నారు.

పవర్ వీడర్లను వాడి, బోదెల మీద కలుపును నివారించాలి. చెరకు వరుసల మధ్య ఐదు అడుగుల దూరం ఉండేలా నాటితే పవర్ టిల్లర్ లేదా మినీ ట్రాక్టర్‌తో నడిచే రోటావేటర్ నడిపి కలుపును నివారించవచ్చు.

పెసర, మినుము, బొబ్బర, సోయాచిక్కుడు, వేరుశనగను అంతర పంటలుగా వేసుకుంటే భూసారం పెరగడంతో పాటు కలుపును కొంతవరకు నివారించవచ్చు.

**కలుపు మొలచిన తర్వాత వాడే మందులు....**

కలుపు ఉధృతి ఎక్కువగా ఉంటే ముచ్చెలు నాటిన 20 నుంచి 60 రోజులకు పారాక్వాట్ 1.0 లీటరు, 2.4 డి సోడియం సాల్ట్ 1.8 కిలోల చొప్పున ఎకరానికి 450 లీటర్ల నీటిలో కలిపి పెడలపై పిచికారీ చేయాలి. ఈ ద్రావణం చెరకు మొక్కల మీద పడకుండా జాగ్రత్త వహించాలి. తీగ జాతి కలుపు ఎక్కువగా ఉంటే నాటిన 75 రోజులకు 'ఆల్‌మిక్స్' మందును చాళ్ల మధ్య పిచికారీ చేయాలి.

చెరకు పంట 120 రోజుల వయసులో ఉన్నప్పుడు పెడల పైనున్న మట్టిని పారలతో తవ్వి మొదళ్లకు ఎగదోయాలి. ఇలా చేయడం వల్ల కూడా కలుపు తగ్గుతుంది. పిలకలు పెట్టే దశ పూర్తయ్యాక మాత్రమే మట్టిని మొదళ్లకు ఎగదోయాలి. పిలకలు పెట్టే దశలో ఎగదోస్తే పిలకలు నశిస్తాయి.

**జాగ్రత్తలు....**

- ఒకే రకం కలుపు మందును ఎక్కువసార్లు వాడకూడదు.
- కలుపు మందులను నిపుణుల పర్యవేక్షణలో వాడడం మంచిది. లేదా పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదముంది.
- కలుపు మందులను స్వచ్ఛమైన నీటిలోనే వాడాలి. భూమిలో తగినంత తేమ ఉండాలి.
- చెరకు మొక్కల మీద కలుపు మందుల స్ప్రే పడకుండా 90 సెంటీమీటర్ల పొడవైన లాన్స్‌ను స్ప్రేయర్‌కు బిగించి పాన్ టైపు నాజిల్ వాడాలి.

# యాంత్రీకరణ వైపు గిరిజన రైతు

- వ్యవసాయంలో పెరుగుతున్న ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పవర్ స్ప్రేయర్ల వినియోగం
- 30 నుంచి 70 శాతం వరకు రాయితీ కల్పిస్తున్న ప్రభుత్వం



గత ఏడాది గిరిజన రైతులకు ఐటీడీఏ అందించిన ట్రాక్టర్లు (ఫైల్)

**పాడేరు:**

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వైపు అడుగులు వేస్తున్నారు. ఆర్థిక స్థోమత, అవకాశం ఉన్నంత వరకు యంత్రాలతో పొలం పనులు చేస్తున్నారు. ప్రభుత్వం 30 నుంచి 70 శాతం రాయితీపై వీటిని అందిస్తుండడంతో పలువురు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దక్కి దున్నడం, దమ్ము చేసే పనుల్లో ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లను వినియోగిస్తున్నారు వ్యవసాయ శాఖతోపాటు ఐటీడీఏ కూడా ట్రైకార్ రుణాలతో ట్రాక్టర్లు, పవర్‌టిల్లర్ల కొనుగోలు చేసేవారికి 60 శాతం రాయితీ ఇస్తున్నది. వ్యసాయ పనుల్లో యంత్రాలను వినియోగించడంలో పాడేరు, చింతపల్లి, అరకులోయ, హుకుంపేట, జి.మాడుగుల, అనంతగిరి మండలాల్లోని రైతులు ముందున్నారు. మన్యంలో వ్యవసాయ యాంత్రీకరణపై వ్యవసాయ శాఖ, ఐటీడీఏ అధికారులు ముమ్మరంగానే ప్రచారం చేస్తున్నారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయం సిబ్బంది గ్రామాలకు వెళ్లి, వ్యవసాయ యంత్రాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వివరాల గురించి గిరిజన రైతులకు తెలియపరుస్తున్నారు.



వ్యవసాయ శాఖ ప్రదర్శనలో పవర్ టిల్లర్లు (ఫైల్)

**యంత్రాల వల్ల ఉపయోగాలు...**

ట్రాక్టర్: దుక్కి, దమ్ము పనులకు వినియోగించుకోవచ్చు. అలాగే వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర సరుకుల రవాణాకు వినియోగించుకోవచ్చు. అద్దెకు కూడా తిప్పుకునే అవకాశం వుంది. ట్రాక్టర్ ధర రూ.6,86,000 కాగా, ప్రభుత్వం రూ.2,00,000 రాయితీ ఇస్తుంది. రైతు రూ.4,86,000 చెల్లించాలి. మినీ ట్రాక్టర్ రూ.3,86,000 కాగా రాయితీ రూ.1,00,000. లబ్ధిదారుడు చెల్లించాల్సింది. రూ.2,86,000.

**పవర్ టిల్లర్లు**

దుక్కి, దమ్ము పనులకు ఎంతో ఉపయోగపడతాయి. చిన్న కమతాలు వున్న సన్నకారు రైతులకు ఇది చాలా ప్రయోజనకారి. దీంతో పవర్ టిల్లర్ల వాడకం గత రెండేళ్లలో పెరిగింది. దీనిని నడపడానికి డ్రైవింగ్ నేర్చుకోవాల్సిన అవసరం లేదు. రైతే స్వయంగా పవర్‌టిల్లర్‌తో దుక్కి, దమ్ము పనులు చేసుకోవచ్చు. మొదటి రకం పవర్‌టిల్లర్ ధర రూ.1.69 లక్షలు. ప్రభుత్వం రూ.96,390 రాయితీ ఇస్తుంది. రైతు రూ.72,610 చెల్లించాలి. రెండో రకం పవర్ టిల్లర్ ధర రూ.1.48 లక్షలు. ప్రభుత్వ రూ.96,390 రాయితీ ఇస్తుంది. రైతు రూ.51,610 చెల్లించాలి. మూడో రకం పవర్ టిల్లర్ ధర రూ.1,42,800. ప్రభుత్వం రూ.96,390 రాయితీ ఇస్తుంది. రైతు రూ.46,410 చెల్లించాలి. ఇవి సరుకు రవాణాకు ఉపయోగపడవు.



పవర్ టిల్లర్‌తో దమ్ము చేస్తున్న గిరిజన రైతు

**పవర్ స్ప్రేయర్**




వీటితో పురుగు మందులను పిచికారీ చేసుకోవచ్చు. సాధారణ పిచికారీ యంత్రంతో పోలిస్తే ఇది ఎంతో మేలు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందు పిచికారీ చేయవచ్చు. ఇది బ్యాటరీ ఆధారంగా పనిచేస్తుంది. వీటిలో పెట్రోల్‌తో పనిచేసేవి కూడా వున్నాయి. అయితే వాటిని ఇక్కడ పంపిణీ చేయడంలేదు. పవర్ స్ప్రేయర్‌తో పిచికారీ చేస్తే మందు నీరు మొక్కల ఆకులన్నింటికీ పూర్తిగా తగుతుంది. ఏజెన్సీలో ఇటీవల కాలంలో స్ప్రేయర్ల వాడకం పెరిగింది. దీని ధర రూ.6,300. ప్రభుత్వం రూ.4,410 రాయితీ ఇస్తున్నది. రైతులు రూ.1,890 చెల్లించాలి. రాయితీపై వ్యవసాయ యంత్రాలు కావాల్సిన రైతులు మండలం కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి లేదా వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలి.

# కేడీపేటలో కరివేపాకు సాగు



కరివేపాకు తోట

డి.సూర్యనారాయణరాజు రైతు

**ఒక్కసారి విత్తనం వేస్తే.... 20 ఏళ్ల పాటు పంట**

- ఏటా మూడు కోతలు
- ఎకరా భూమిలో ఒక్కో కోతకు ఐదు నుంచి ఎనిమిది టన్నుల ఆకు
- మార్కెట్‌లో కిలోకు సగటున రూ.10 ధర
- ఏటా ఖర్చులు పోను ఎకరాకు రూ.లక్ష వరకు మిగులు

**కృష్ణాదేవిపేట:**

జిల్లాలో ఇంతవరకు భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాలకే పరిమితమైన కరివేపాకు సాగు గొలుగొండ మండలానికి కూడా విస్తరించింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన డి.సూర్యనారాయణ రాజు అనే రైతు మండలంలోని కృష్ణాదేవిపేట సమీపంలోని తాళ్లచీడికాడ గ్రామంలో రెండేళ్ల క్రితం సుమారు 20 ఎకరాల్లో కరివేపాకు తోట వేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కోత కోస్తున్నారు. ఆరంభంలో సాగు వ్యయం కొంచెం అధికం అయినప్పటికీ సుదీర్ఘకాలంపాటు, ఏడాది పొడవునా ఆదాయం వస్తుందని చెబుతున్న కరివేపాకు సాగు గురించి సూర్యనారాయణ రాజు తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే...

మాది పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం. కరివేపాకు సాగు గురించి నాకు బాగా అవగాహన వుంది. మా ప్రాంతంలో కంటే ఇక్కడ భూములు కరివేపాకు సాగుకు అనుకూలంగా వుండడం, ధరలు కూడా తక్కువగా వుండడంతో రెండేళ్ల 20 ఎకరాల భూమిని కొనుగోలు చేశాం. కరివేపాకు సాగులో తొలి ఏడాది ఎక్కువ వ్యయం అయ్యేది విత్తనాల కోసమే. కిలో విత్తనాల ధర రూ.150 నుంచి రూ.200 వరకు వుంటుంది. నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలి. ఎకరాకు 300 కిలోల విత్తనం అవసరం. అంటే విత్తనాల కోసమే 50 నుంచి 60 వేల రూపాయల వరకు ఖర్చు చేయాలి. నీటి సదుపాయం తప్పనిసరి. ఎరువులు, నీటి ఆదా కోసం డ్రిప్ పరికరాలను ఏర్పాటు చేశాను.



నీటికోసం ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ యంత్రం

వర్షాకాలంలో నీరు పెట్టాల్సిన అవసరం అంతగా వుండదు. తెగుళ్ల బెడద ఈ ప్రాంతంలో అంతగా లేదు.

విత్తనాలు నాటిని 15 రోజుల నుంచి మూడు వారాల మధ్యలో మొలుస్తాయి. విత్తనాలు నాటిన తరువాత ఏడు లేదా ఎనిమిది నెలలకు తొలి కోత కోయవచ్చు. అనంతరం ప్రతి 100 రోజులకు ఒకసారి కరివేపాకు కోతకు వస్తుంది. మార్కెట్‌కు నిత్యం సరఫరా చేసే ఉద్దేశం, అవకాశం వుంటే.... పొలంలో ఒక ప్రణాళికాబద్ధంగా కరివేపాకు కోసుకోవాలి. మేము ఈ విధంగానే ఆకును కోస్తున్నాం. విజయవాడ, బెంగళూరు, రాజమండ్రి మార్కెట్‌లకు ఎగుమతి చేస్తున్నాం. సీజన్‌ను బట్టి కనిష్ఠంగా కిలో రూ.6, గరిష్ఠంగా రూ.20 ధర లభిస్తుంది. శీతాకాలంలో చలి వాతావరణం వల్ల పైరు ఎదుగుదల తక్కువగా వుంటుంది. ఈ సమయంలో మార్కెట్‌లో కరివేపాకుకు ఎక్కువ ధర వస్తుంది. వేసవిలో ఆకు దిగుబడి గణనీయంగా పెరుగుతుంది. అప్పుడు ధర తగ్గిపోతుంది. మొత్తంమీద సగటున కిలోకు రూ.10 వరకు గిడుతుంది.

**ఏడాదికి మూడు సార్లు కోత...**

కరివేపాకును 100 రోజులకోసారి కోసుకోవచ్చు. ప్రతి కటింగ్‌కు ఎకరాకు ఐదు నుంచి ఎనిమిది టన్నుల వరకు కరివేపాకు వస్తుంది. తొలిఏడాది పొలాన్ని సిద్ధం చేయడం, విత్తనాలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు, కూలి ఖర్చులతో కలిపి ఎకరాకు రెండు లక్షల రూపాయలకు వరకు పెట్టుబడి అవుతుంది. సగటు ధర కిలోకు రూ.10 చొప్పున, సగటు దిగుబడి ఆరు టన్నుల చొప్పున లెక్కిస్తే ఎకరాకు లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుంది. తొలి రెండేళ్లు ఆదాయం స్వల్పంగానే వుంటుంది. తరువాత ఎకరాకు ఏటా లక్షల రూపాయల వరకు మిగులుతాయి. కనీసం 20 ఏళ్ల వరకు పంట తీయవచ్చు. తరువాత కరివేపాకు మొక్కలను పూర్తిగా తొలగించి, మళ్లీ విత్తనం వేసుకుంటే మంచింది. పంట పండించడం కంటే మార్కెటింగ్ చేసుకోవడం, మంచి ధరకు అమ్ముకోవడమే కరివేపాకు సాగులో కీలకం. ఈ ఏడాది మరికొంత భూమిలో కరివేపాకు పంట వే యడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

# వరినాట్లు ముందు.. తర్వాత..





**రాంబిల్లి:**

జలాశయాల నుంచి కాలువలకు నీటిని విడుదల చేయడం, నీరు-చెట్టు కింద పనులు చేపట్టిన చెరువుల్లో నీరు బాగానే చేరడంతో వరినాట్లు వేయడానికి రైతులు సన్నద్ధం అవుతున్నారు. దుక్కి దున్ని, దమ్ము పనులు చేస్తున్నారు. వరి సాగులో కీలక దశ నాట్లు వేయడమే. అందువల్ల వరినాట్లు వేసే సమయంలో రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సేద్య శాస్త్రవేత్త డాక్టర్ వాన ప్రసాద్‌రావు, సస్యరక్షణ శాస్త్రవేత్త బి.నాగేంద్రప్రసాద్.



సేద్యశాస్త్రవేత్త డాక్టర్ వానప్రసాద్‌రావు



సస్యరక్షణ శాస్త్రవేత్త బి.నాగేంద్రప్రసాద్

**నీటి యాజమాన్యం**

- వరి నారు నాటిన వెంటనే పొలంలో ఐదు సెంటీ మీటర్ల లోపు నీరు ఉంచాలి. ఈ విధంగా 3-4 రోజులు ఉంచితే నారు ఎండ వేడిమికి ఎండిపోకుండా త్వరగా నిలదొక్కుకుని మూన తిరుగుతుంది.
- పిలకలు వేసే దశ నుంచి అంకురం ఏర్పడే దశ వరకు పొలంలో రెండు సెంటీ మీటర్ల కంటే ఎక్కువ నీరు ఉండకూడదు. పిలకలు పెట్టే దశలో నీరు ఎక్కువగా ఉంటే పిలకలు తక్కువగా ఏర్పడి, దిగుబడి తగ్గిపోతుంది.
- వెన్ను అంకురార్పణ, చిరుపొట్ట, గింజ పాలు పోసుకునే దశల్లో పొలంలో ఐదు సెంటీ మీటర్ల మేర నీరు ఉండేటట్టు చూడాలి.
- వెన్ను పసుపు రంగులోకి మారితే నీరు పెట్టనవసరం లేదు. పొలాన్ని ఆరబెడితే పైరు పరిపక్వత వేగంగా, సమానంగా ఉంటుంది.



**దమ్ము, ఎరువుల వినియోగం**

- వరినాట్లకు 10-15 రోజుల ముందు పొలాన్ని దమ్ముచేసి చదును చేయాలి. కలుపు లేదా పచ్చిరొట్టు ఎరువు మొక్కలు ఉన్నట్టయితే 15 రోజుల ముందే దమ్ముచేసి, ఎకరాకు 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి. దీనివల్ల మొక్కలన్నీ మురిగిపోయి ఎరువుగా తయారవుతాయి.



నారు కొనలు తుంచి నాట్లు వేసే విధానాన్ని వివరిస్తున్న శాస్త్రవేత్త నాగేంద్రప్రసాద్.

- నారు నాటడానికి ఒకరోజు ముందు లేదా చివరి దమ్ము చేసి పట్టె లాగే ముందు ఎకరాకు 20 కిలోల యూరి యా, 20 కిలోల పొటాష్ వేయాలి.
- సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్‌ను దమ్ములో వేయకపోతే చివరి దమ్ములో ఎకరాకు ఒక బస్తా(50 కిలోలు) డీఏపీ, 20 కిలోల పోటాష్ వేయాలి.
- పొలంలో వేయవలసిన నత్రజని ఎరువును మూడు సమభాగాలుగా చేసి మొదటి భాగం(20 కిలోలు)చివరి దమ్ములో, 2వ భాగం(20 కిలోలు)పిలక పట్టే దశలో, 3వ భాగం(20 కిలోలు)అంకురం ఏర్పడే దశలో వేయాలి.
- భాస్వరం, పొటాష్‌లను చివరి దమ్ములో వేయాలి.
- భాస్వరం కలిగిన ఎరువులను పైపాటుగా వేయకూడదు.
- నత్రజని ఎరువులు బుదర పదునులో వేసి తర్వాత నీరు పెట్టాలి. యూరియా చల్లిన 48 గంటల తరువాత పొలానికి తప్పని సరిగా నీరుపెట్టాలి.

**నాట్ల విషయంలో జాగ్రత్తలు**

- వరి నారు కొనలు తుంచి నాటుకోవాలి. దీనివల్ల ఆకుముడత పురుగు రాకుండా ఉంటుంది.
- ధాన్యం దిగుబడి నారు వయస్సు, పొలంలో నాటిన మొక్కల సాంద్రత మీద ఆధారపడి ఉంటుంది. అందువల్ల స్వల్పకాలిక రకాలు అయితే 24 రోజులు, మధ్యకాలిక రకాలు అయితే 30 రోజులు, దీర్ఘకాలిక రకాలు అయితే 35 రోజు ఎదిగిన నారును నాటాలి.
- చదరపు మీటర్‌కు.....స్వల్పకాలిక రకాలు అయితే 66 కుదుళ్లు, మధ్య రకాలు అయితే 44 కుదుళ్లు, దీర్ఘకాలిక రకాలు అయితే 33 కుదుళ్ల వేయాలి.
- కుదురుకు 2-3 మొక్కలు వుండాలి. పైపైన నాటడం వల్ల పిలకలు బాగా పెట్టి అధిక దిగుబడులు పొందవచ్చు.
- నారు అడుగుకన్నా ఎక్కువ పొడుగు పెరిగితే కొనలు తీసివేసి నాటాలి.
- ప్రతి రెండు మీటర్లుకు 20 సెంటీ మీటర్ల వెడల్పున కాలిబాటలకు వదలాలి. ఇలా చేయడం వల్ల పైరుకు గాలి, వెలుతురు బాగా తగులుతుంది. దోమపోటు ఉధృతం కాకుండా వుంటుంది. ఎరువులు, పురుగు మందుల పిచికారీకి వెసులుబాటుగా వుంటుంది.

**కలుపు నివారణ**

- వరి నారు నాటిన రోజు నుంచి 40 రోజుల వరకు పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. వరి నారు నాటిన 3-5 రోజుల మధ్యలో ఎకరాకు ప్రటిటాక్లోర్ 500 మిల్లీలీటర్లు, అక్సా డయార్జిల్ 35 గ్రాములు, 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పొలంలో పలుచగా నీరు ఉంచి చల్లాలి.
- వరి నారు నాటిన 10-12 రోజులకు ఎకరాకు పైరజోసల్ఫ్యూరాన్ 80 గ్రాములు లేదా ఇథాక్సిసల్ఫ్యూరాన్ 50 గ్రాములను నీటిలో కలిపి పిచిచారీ చేసి కలుపు మొక్కలను నిర్మూలించవచ్చు.
- పొలం గట్ల మీద కూడా కలుపు లేకుండా చూసుకోవాలి. లేకపోతే వీటి ద్వారా వరి పైరును తెగుళ్ల ఆశించే ప్రమాదం వుంది.

# ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

## పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

**Competitive Exams Special**

### మోడల్ - 1

1. **చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. **విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. **పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. **ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
**వివరణ:** ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. **రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
**వివరణ:** రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. **పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. **రైతు : నాగలి :: సైనికుడు: ---------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. **పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
**వివరణ:** పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. **బలం: వాట్ :: విద్యుత్ : --------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
**వివరణ:** బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. **ముఖేష్: హాకీ :: చెస్ : -------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
**వివరణ:** ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. **కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. **హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
**వివరణ:** హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. **భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. **న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. **చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
**వివరణ:** చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. **ఇండియా : రూపాయి :: జపాన్ : -------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
**వివరణ:** ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. **గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
**వివరణ:** గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. **ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
**వివరణ:** ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. **స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. **మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. **పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
**వివరణ:** పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. **కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. **హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
**వివరణ:** చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. **ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
**వివరణ:** ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. **వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. **భాక్రానంగల్: సట్లైజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
**వివరణ:** భాక్రానంగల్ డ్యామ్ సట్లైజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. **హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. **తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
**వివరణ:** తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. **సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. **రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
**వివరణ:** మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. **ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
**వివరణ:** కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. **ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
**వివరణ:** అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. **శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

## అడ్మిషన్స్

### ఐఎన్ఏటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
**విభాగాలు:** ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
**అర్హత:** ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
**ఎంపిక:** ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఏటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
**పరీక్ష కేంద్రం:** ఐయుసిఏఏ, పుణె
**ఇంటర్వ్యూ:** డిసెంబరు 7, 8
**వేదిక:** ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
**దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 15, 2017
**వెబ్‌సైట్:** http://inat.ncra.tifr.res.in/inat

### పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెక్‌ట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
**కోర్సు వ్యవధి:** ఏడాది
**అర్హత:** డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
**ఎంపిక:** ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
**ఎంట్రెన్స్ ఎగ్జామ్:** ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
**వెబ్‌సైట్:** www.gppuneamc.org

### ఎయిమ్స్

**న్యూఢిల్లీలోని** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
**ఎగ్జామినేషన్ తేదీ:** సెప్టెంబరు 8
**పరీక్ష కేంద్రం:** ఢిల్లీ/ ఎన్‌సిఆర్
**ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం:** ఆగస్టు 3, 2017
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 17, 2017
**వెబ్‌సైట్:** www.aiimsexams.org

### డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 7, 2017
**వెబ్‌సైట్:** www.dsc.edu.in/

### డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** హయ్యర్ సెకండరీ
**క్యాంపస్‌లు:** తిరునల్వేలి. చెన్నై, మదురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
**అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ:** ఆగస్టు 30, 2017
**హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31, 2017
**చిరునామా:** The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
**వెబ్‌సైట్:** www.tnhealth.org


# ‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

## హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందార్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవిందఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

**పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ**


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సార్వభౌమత్వం కింద ఉంటూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబరులో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) బి | 8) ఎ | 15) డి | 24) బి | 33) డి | 42) సి |
| 2) ఎ | 9) బి | 16) ఎ | 25) సి | 34) ఎ | 43) ఎ |
| 3) సి | 10) సి | 17) బి | 26) సి | 35) డి | 44) బి |
| 4) బి | 11) డి | 18) సి | 27) డి | 36) డి | 45) సి |
| 5) ఎ | 12) బి | 19) డి | 28) ఎ | 37) సి | 46) బి |
| 6) డి | 13) ఎ | 20) బి | 29) బి | 38) బి | 47) సి |
| 7) సి | 14) ఎ | 21) సి | 30) డి | 39) ఎ | 48) డి |
| | | 22) ఎ | 31) సి | 40) బి | 49) బి |
| | | 23) డి | 32) బి | 41) డి | |

## JOBS ఉద్యోగాలు

### నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 173
**పోస్టులు - ఖాళీలు:** అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
**అర్హత:** పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
**వయసు:** 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 25, 2017
**వెబ్‌సైట్:** www.niti.gov.in

### సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 58
**కాంట్రాక్ట్ వ్యవధి:** ఏడాది
**అర్హత:** ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
**ఎంపిక:** రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.500 (ఓబీసీలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 10, 2017
**చిరునామా:** The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
**వెబ్‌సైట్:** www.vmmc.sjh.nic.in/

### ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
**లా గ్రాడ్యుయేట్స్**
**ఖాళీలు:** 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
**వయసు:** 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 23, 2017
**ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)**
**ఖాళీలు:** 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
**వయసు:** 19 నుంచి 25 ఏళ్లు
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 23, 2017
**కంబైన్డ్ రిక్రూట్‌మెంట్** **ఖాళీలు:** 142
**ట్రేడ్ వారీ ఖాళీలు:** మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, ధోబి 1, టైలర్ 1
**అర్హత:** పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
**వయసు:** పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
**ఎంపిక:** ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 16, 2017
**చిరునామా:** Commandant 21 Field Ammunition Depot - 909721
**వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in




డీఎల్‌పురం గ్రామంలో పేదలకు ఇచ్చిన డీ పట్టాభూములివే, డీ పట్టాదారుల వారసులు (బాధిత కుటుంబీకులు)

# డీఎల్ పురంలో భూ మాయ!

**65.65 ఎకరాల డి. పట్టా భూములను కబళించారని ఆరోపణ**

**ఇండస్ట్రియల్ కారిడార్ కింద భూములను సేకరించిన ప్రభుత్వం**

**లబ్ధిదారుల జాబితాతో వెలుగుచూసిన వైనం**

**నక్కపల్లి, ఆగస్టు 1:** భూ కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన నక్కపల్లి మండలంలో తాజాగా మరో భూ మాయ బయటపడింది. డీఎల్‌పురం గ్రామంలో డి.పట్టా భూములను కొంతమంది పెద్దలు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై, రికార్డుల్లో పేర్లు మార్చేసి, హస్తగతం చేసుకున్నారని లబ్ధిదారుల వారసులు ఆరోపిస్తున్నారు. అయితే అవి పట్టా భూములు కాదని, జిరాయితీ భూములను తాము కొనుగోలు చేశామని సదరు బడాబాబులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులను అడిగితే.... రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత చెబుతామని అంటున్నారు. ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూసేకరణ, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు సందర్భంగా వెలుగు చూసిన ఈ వ్యవహారానికి సంబంధించి డి. పట్టాదారుల వారసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా వున్నాయి.

నక్కపల్లి మండలం డీఎల్‌పురం గ్రామంలోని సర్వే నంబరు 189లో 64.65 ఎకరాల ప్రభుత్వ భూమిని 1969-71 మధ్యకాలంలో 14 మంది నిరుపేదలకు డి. పట్టాలుగా పంపిణీ చేశారు. వీరిలో ఓసీ, ఎస్సీ, బీసీలు వున్నారు. కొంతకాలం పాటు ఈ భూములను సాగు చేసుకున్నారు. కానీ వ్యవసాయం కలిసి రాకపోవడంతో బీడుగా వుంచేసి, పశువులను మేపుకుంటున్నారు. కాలక్రమంలో 14 మంది లబ్ధిదారుల్లో పలువురు చనిపోయారు. ప్రస్తుతం ఒకరిద్దరు మాత్రమే మిగిలారని వారి వారసులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. వీటిలో డీఎల్‌పురం గ్రామం కూడా వుంది. జిరాయితీ భూములకు ఎకరాకు 18 నుంచి 20 లక్షల వరకు, పట్టా భూములకు రూ.13 లక్షల చొప్పున నష్టపరిహారంగా ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తమకు నష్టపరిహారం అందుతుందని డి.పట్టాదారులు, వారి వారసులు భావించారు. కానీ జాబితాలో వీరికి బదులు వేరే వ్యక్తుల పేర్లు కనిపించడంతో కంగుతిన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు, విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూపీలాగగా... సుమారు 10 నుంచి 15 ఏళ్ల క్రితం కొందరు నాయకులు, అధికారుల సహకారంతో ఒక మోతుబరి కుటుంబానికి చెందిన వారు సర్వే నంబరు 189లో వున్న ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా రెవెన్యూ రికార్డుల్లో మార్పు చేయించి, వాటిని కొనుగోలు చేసినట్టు రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్టు తెలిసింది. కానీ వారు కూడా అప్పటి నుంచి ఈ భూముల గురించి పట్టించుకోకుండా అలా వదిలేయడంతో ఈ విషయం బయటకు రాలేదు. ఈ విషయం తెలియని పట్టాదారులు, వారి వారసులు ఈ భూములు తమవేనని, ఇండస్ట్రియల్ కారిడార్ నష్టపరిహారం తమకే వస్తుందని అనుకుంటున్నారు.

### ఫెన్సింగ్‌తో బయటపడిన వ్యవహారం

ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో సర్వే నంబరు 189లోని భూములు కూడా ఉండడంతో వీటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న సదరు వ్యక్తి కుటుంబీకులు ఇటీవల ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ఇదేమిటి తమ భూముల చుట్టూ కంచె వేస్తున్నారని పట్టాదారులు ప్రశ్నించగా, ఈ భూములు తమవేనని, జిరాయితీ భూములను కొనుగోలు చేశామని వారు చెప్పడంతో పట్టాదారులు ఖిన్నులయ్యారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించగా ఈ భూములు హైదరాబాద్‌లో నివాసం వుంటున్న వ్యక్తుల పేరుమీద వున్నట్టు వెల్లడైంది. దీంతో గత తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని, అయినా న్యాయం జరగకపోవడంతో ఇటీవల సిట్ బృందాన్ని కలిసి, తమ వద్ద వున్న ఆధారాలతో ఫిర్యాదు చేశామని పట్టాదారులు, వారి వారసులు కుందేటి నాగేశ్వరరావు, కిల్లాడ రామకృష్ణ, ఏడిద శ్రీనివాసరావు, వీవీజీ కృష్ణంరాజు తదితరులు స్థానిక విలేకర్లకు చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# జల విద్యుత్ కేంద్రాలకు తగ్గిన డిమాండ్



**ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్సు చీఫ్ ఇంజనీర్ మోహన్‌రావు**

**రోజుకు 4.5 నుంచి 5 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి**

**సీలేరు:** సీలేరు కాంప్లెక్సు పరిధిలోని జలవిద్యుత్ కేంద్రాల నుంచి రోజకు 4.5 నుంచి 5 మిలియన్ యూనిట్ల వరకూ విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తున్నామని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్సు చీఫ్ ఇంజనీర్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం.. రాష్ట్రంలో విండ్, సోలార్ విద్యుత్ అందుబాటులో ఉన్న నేపథ్యంలో జల విద్యుత్ కేంద్రాలకు డిమాండ్ తగ్గిందన్నారు. మరో వైపు రాష్ట్రంలో కూడా విద్యుత్‌కు అంతగా డిమాండ్ లేదన్నారు. సీలేరు కాంప్లెక్సులోని పొల్లూరు, డొంకరాయి, సీలేరు జలవిద్యుత్ కేంద్రాల్లో యూనిట్లు అన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు. సీలేరులో మొదటి యూనిట్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, మరో నాలుగు రోజుల్లో ఈ యూనిట్ కూడా వినియోగంలోకి వస్తుందన్నారు. సీలేరు కాంప్లెక్స్‌లోని మోతిగూడెం,సీలేరు జలవిద్యుత్ కేంద్రాల పరిధిలో మంగళవారం నుంచి బయోమెట్రిక్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. డొంకరాయి, మాచ్‌ఖండ్‌లో కొన్ని సాంకేతిక లోపాల కారణంగా ఈ విధానం ఇంకా అమలులోకి రాలేదని, అక్కడ కూడా వాటిని సరి చేసి త్వరలోనే బయోమెట్రిక్ విధానం అమలు చేస్తామన్నారు.

# మలేరియాతో సేల్స్ ప్రమోటర్ మృతి



నర్సింహమూర్తి

**నర్సీపట్నం :** సెరిబ్రల్ మలేరియాతో బాధపడుతూ విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి సీనియర్ సేల్స్ ప్రమోటర్ పాలపర్తి నర్సింహమూర్తి (45) సోమవారం రాత్రి మృతిచెందారు. మాకవరపాలెం మండలం చంద్రయ్యపాలెం గ్రామానికి చెందిన నర్సింహమూర్తి గత పుష్కర కాలంగా ఆంధ్రజ్యోతి దినపత్రికలో సీనియర్ సేల్స్ ప్రమోటర్‌గా పనిచేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం మలేరియా వ్యాధి బారినపడిన ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆదివారం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నర్సింహమూర్తి భార్య లక్ష్మీగంగ, కుమార్తెలు హిమబిందు, పూర్ణగాయత్రి ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆంధ్రజ్యోతి సర్క్యులేషన్ విభాగం ప్రతినిధులు శ్రీనివాస్, శ్యామ్, రాజు, కిరణ్, సహోద్యోగులు పరామర్శించారు.

## అనకాపల్లి మార్కెట్ ధరలు

### కూరగాయలు (కిలో)



| | |
|---|---|
| ఉల్లిపాయలు | రూ.20 |
| బంగాళదుంపలు | రూ.15 |
| టొమేటో | రూ.50 |
| వంకాయలు(తెల్లవి) | రూ.30 |
| వంకాయలు(నల్లవి) | రూ.30 |
| బీరకాయలు | రూ.30 |
| బెండకాయలు | రూ.40 |
| దొండకాయలు | రూ.25 |
| క్యారెట్ | రూ.30 |
| క్యాబేజీ | రూ.20 |
| బీన్స్ | రూ.60 |
| కొబ్బరి కాయ(చిన్నది) | రూ.10 |
| కొబ్బరికాయ(పెద్దది) | రూ.15 |
| బీట్‌రూట్ | రూ.30 |
| మిర్చి | రూ.50 |
| చిక్కుడు | రూ.-- |
| గోరుచిక్కుడు | రూ.40 |
| బరబాటీ | రూ.40 |
| అల్లం | రూ.50 |
| చేమదుంపలు | రూ.30 |
| దోసకాయ | రూ.20 |
| కాకరకాయలు | రూ.40 |
| ఆనపకాయ(చిన్నది) | రూ.10 |
| ఆనపకాయ(పెద్దది) | రూ.15 |
| అరటికాయలు (మూడు) | రూ.20 |


### పప్పుదినుసులు (కిలో)

| | |
|---|---|
| కందిపప్పు | రూ.65 |
| పెసరపప్పు | రూ.65 |
| మినపపప్పు | రూ.75 |
| శనగ పప్పు | రూ.75 |
| పంచదార | రూ.44 |
| ఇడ్లీనూక | రూ.28 |
| గోధుమ రవ్వ | రూ.34 |
| చింతపండు | రూ.100 |
| మైదా | రూ.28 |

### నూనెధరలు (లీటర్)

| | |
|---|---|
| పామోలిన్ | రూ.62 |
| సన్‌ప్లవర్ | రూ.82 |
| వేరుశనగ | రూ.120 |
| కొబ్బరి | రూ.120 |
| డాల్డా (కిలో) | రూ.70 |

## కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

| | |
|---|---|
| విశాఖపట్నం | 318 |
| విజయనగరం | 322 |
| శ్రీకాకుళం | 322 |

## చికెన్ ధరలు

| | వెన్‌కాబ్ | బ్యాగ్ |
|---|---|---|
| లైవ్ ధర | 70.00 | 70.00 |
| విత్ స్కిన్ | 98.00 | 110.00 |
| స్కిన్ లెస్ | 116.00 | 120.00 |

## బెల్లం ధరలు(రూ.లలో)

| | కనిష్ట | గరిష్ట |
|---|---|---|
| మొదటి రకం | 3780 | 4180 |
| రెండో రకం | 3200 | 3600 |
| మూడో రకం | 2700 | 3260 |

## దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 2, 5**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునరాశి:(మే21-జూన్21):** శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

**కర్కాటకరాశి:(జూన్22-జూలై23):** విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



# వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

## రంగులు వేయండి




## బొమ్మ గీయండి




## టంగ్ ట్విస్టర్స్


1. I would if I could, and if I couldn't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association



## ఒకే అక్షరం

| | | |
|---|---|---|
| 1. TOTAL | మొ | |
| 2. BUD | మొ | |
| 3. PLANT | మొ | |

## చుక్కలు కలపండి




## నవ్వుల్ నవ్వుల్

**రాహుల్ :** కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?

**రోహిత్ :** దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.




## దారి కనుక్కోండి



## చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

## మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ..............
2. సందనపా ▸ ..............
3. పిగూడుట్ట ▸ ..............

- పత్తిపాక అంకిత, కోరుట్ల

## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి


1. IRAN ▸ ..............
2. IDWE ▸ ..............
3. DMBU ▸ ..............

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

## జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

ఆంధ్రజ్యోతి
16
విశాఖపట్నం
బుధవారం 2 ఆగస్టు 2017




## తిరుమల సమాచారం



**వసతి గదులు: రూ.500 :** అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
**రూ.100 :** అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
**శ్రీనివాసమ్:** అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
**రూ.300 దర్శనం :** ఆగష్టు 8 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
**రూ.50 దర్శనం :** ఖాళీలు లేవు.
**ఆర్జిత సేవలు :** ఖాళీలు లేవు.

## రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు,
ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

## ఆర్టీసీ సమాచారం




| | |
|---|---|
| అనకాపల్లి ఎంక్వైరీ | 77300 37027 |
| నర్సీపట్నం ఎంక్వైరీ | 94932 11969 |
| పాడేరు ఎంక్వైరీ (డీఎం) | 73829 14859 |

# చరిత్రలో నిలిచిపోయేలా రహదారుల నిర్మాణం

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### సమీక్షలో మంత్రి అయ్యన్న పాత్రుడు

**విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) :** జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా జాతీయ రహదారుల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ రహదారుల నిర్మాణాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాతీయ రహదారుల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి నుంచి బలిమెల, సీలేరు, చింతపల్లి, నర్సీపట్నం, చోడవరం, సబ్బవరం వరకు జాతీయ రహదారి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు తొందరలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రహదారి నిర్మాణంపై పూర్తి నివేదిక రూపొందించాలని సూచించారు.

**భూ సేకరణకు అధికారుల నియామకం : కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ, మైదాన ప్రాంతాలలో జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి భూ సేకరణ పనులకు అధికారుల బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాస్థాయిలో అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్, డిక్లరేషన్‌కు కొంత సమయం పడుతుందని, ప్రతిపాదనల ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపామని చెప్పారు. ఈ నెలలో టెండర్లు ఆహ్వానించనున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జాతీయ రహదారుల ఇంజినీర్ ఇన్ చీఫ్ సుబ్బరాయశర్మ, విజయవాడ ఆర్‌అండ్‌బీ ఎన్‌హెచ్ ఎస్ఈ మనోహర్‌రెడ్డి, విశాఖపట్నం, కాకినాడ ఎస్ఈలు జీఎస్ఎన్ నారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అలాన్ చాంగ్‌తెరాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

## ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో మంత్రి గంటా

**విశాఖపట్నం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అందరికీ ఉన్నతమైన విద్యను, ఆరోగ్యవంతమైన వైద్యాన్ని అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగానే తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు మీజిల్స్ రుబెల్లా వాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. పట్టణంలోని పీఅండ్‌టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో మంగళ వారం నిర్వహించిన వాక్సినేషన్ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు వ్యాక్సిన్ వేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తూనే మరోవైపు అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎటు వంటి రోగాలబారిన పడకుండా వ్యాక్సిన్ వేయించాలన్నారు.

విశాఖ ఉత్తర నియోజక వర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ పిల్లలకు వాక్సిన్‌లు వేయించడాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మంచి అద్భుతమైన కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. డీఎంహెచ్‌వో రొణంకి రమేష్ నాయుడు, డీఈవో నాగమణి, సీఎంహెచ్‌వో హేమంత్, డీపీఎంవో డాక్టర్ దేవి, జీవన రాణి, జడ్పీ నల్లన్నయ్య, ఈఈ వెంకటి, డీఈ శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



వాక్సిన్ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు తదితరులు

## జిల్లాలో 2.83 లక్షల మంది పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్



వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ నాయక్ చిత్రంలో ఎమ్మెల్యే

**అనకాపల్లి టౌన్ :** జిల్లాలో రెండు లక్షల 86వేల 32 మందికి తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేయనున్నామని జిల్లా ఆస్పత్రుల కో-ఆర్డినేటర్ డాక్టర్ బీకే నాయక్ తెలిపారు. పట్టణంలోని గాంధీనగరం ఉన్నత పాఠశాలలో మంగళవారం వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఎనిమిదో తేదీ వరకు జిల్లావ్యాప్తంగా తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. వైద్యుడు ఎం.వెంకటరమణ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బి.కనకలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గేట్లు ఎత్తి కల్యాణపులవ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాజు, తదితరులు

# ప్రతి ఎకరాకు నీరు

### సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### నీరు అందలేదన్న మాట రైతు నుంచి రారాదు

### 'కల్యాణపులోవ' నీటి విడుదలలో ఎమ్మెల్యే రాజు



గేట్లు ఎత్తడంతో ప్రధాన తూము ద్వారా కాలువలకు వస్తున్న నీరు

**రావికమతం :** ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. మండలంలోని కల్యాణపులోవ జలాశయం నీటిని మంగళవారం ఆయన ప్రధాన తూము ద్వారా ఆయకట్టుకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగులో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సాగునీటి వనరుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కల్యాణపులోవ జలాశయం కింద చివర ఆయకట్టు వరకూ సాగునీరు అందే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా నీరు అందలేదన్న మాట ఏ రైతు నుంచి వినిపించరాదన్నారు. కల్యాణపులోవ ఆయకట్టు చైర్మన్ గర్రెడ్డి ఎర్రునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంగేటి రామకృష్ణ, తహసీల్దార్ సిద్దయ్య, టీడీపీ నాయకులు కోట గోవిందరావు, నీటి సంఘం డైరెక్టర్లు చంద్రుడునాయుడు, రమేష్, ఎంపీటీసీ సభ్యుడు బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### 25 క్యూసెక్కుల నీరు విడుదల : ఏఈ సత్యనారాయణ

ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ 460 అడుగుల సామర్థ్యం గల కల్యాణపులోవ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 451.7 అడుగుల మేర నీటి నిల్వలు ఉన్నాయన్నారు. ఈ పరిధిలో 4484 ఎకరాల ఆయకట్టు ఉన్నట్టు చెప్పారు. రిజర్వాయర్‌లోని 25 క్యూసెక్కుల నీటిని కాలువలకు విడిచిపెడతామన్నారు. నిల్వ ఉన్న నీరు ఇరవై రోజుల వరకు సరిపోతుదని, ఈలోగా వర్షాలు పడితే ఖరీఫ్‌కు ఢోకా ఉండదని అభిప్రాయపడ్డారు. ఏటా ఆగస్టు 15 తరువాత నీటిని విడుదల చేసేవారమని, ఈ ఏడాది వర్షాలు పడక నారుమళ్లు ఎండి పోతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజు ఆదేశాల మేరకు ముందుగానే విడుదల చేశామన్నారు.



# నూకాంబికకు నిమ్మకాయలతో అలంకరణ

**అనకాపల్లి టౌన్ :** శ్రావణ మాసం వేడుకల్లో భాగంగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరిస్తున్నారు. ఆలయంలోని బేడా మండపంలో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాన్ని మంగళవారం నిమ్మకాయలతో అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సుజాత, అభివృద్ధి కమిటీ సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల సురేంద్ర, ఆడారి జగన్నాథరావులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సీలేరు పీహెచ్‌సీకి హోమియో మందులు

**సీలేరు:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హోమియో మందువు మంగళవారం వచ్చాయి. మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల నివారణకు అవసరమైన మందులు జిల్లా కేంద్రం నుంచి ఇక్కడికి చేరాయి. ముందస్తుగా హోమియో మందులను వాడితే ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని పీహెచ్‌సీ సిబ్బంది తెలిపారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్న వారంతా హోమియో మందులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.


చింతపల్లి సీహెచ్‌సీలో బాలికకు ఎంఆర్ వ్యాక్సిన్


కొయ్యూరులో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది


జి.మాడుగుల వసతి గృహంలో విద్యార్థికి వ్యాక్సిన్


సీలేరులో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

# అర్హులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలి

### ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

**పాడేరు:** ఏజెన్సీలో అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి మీజిల్స్, రూబెల్లా వాక్సిన్ వేయాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్ శెట్టి సూచించారు. స్థానిక శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి వ్యాక్సినేషన్ ప్రక్రియను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, తొమ్మిది నెలల చిన్నారి మొదలుకుని 15 ఏళ్ల లోపు బాలలకు విధిగా ఎంఆర్ వాక్సిన్ వేయించాలన్నారు. ప్రధానంగా విద్యాలయాల్లో ఉండే 15 ఏళ్ల లోపు ప్రతి విద్యార్థికి వాక్సిన్ వేయించాలని స్పష్టం చేశారు. ఈ వ్యాక్సినేషన్‌పై ఏటీడబ్ల్యూవోలు, హెచ్‌ఎంలు, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌వో పార్థసారథి, ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జి మోహనరావు, మినుములూరు పీహెచ్‌సీ డాక్టర్ గోపాలరావు పాల్గొన్నారు.

### చింతపల్లిలో...

**చింతపల్లి:** మీజిల్స్, రుబెల్లా టీకాతో చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చునని చింతపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ సివిల్ సర్జన్ టి.మహేశ్వరరావు తెలిపారు. మంగళవారం సీహెచ్‌సీలో టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ టీకా కొనుగోలు చేయాలంటే సుమారు రూ.2 వేలు అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న టీకాను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టీకా వేయించుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యులు రఘురామ్, సువర్ణ పాల్గొన్నారు.

### కొయ్యూరులో...

కొయ్యూరు: ఎంఆర్ వ్యాక్సిన్ ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని రాజేంద్రపాలెం వైద్యాధికారి ప్రసన్న సూచించారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలోని చిన్నారులందరికీ ఈ టీకా వేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. అనంతరం సీఏహెచ్, బాలుర ఆశ్రమ పాఠశాలలకు చెందిన సుమారు 1090 మంది చిన్నారులకు ఈ టీకా వేయించారు. అలాగే కంఠారం ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో 780 మంది విద్యార్థులకు, డౌనూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి మాధురి ఆధ్వర్యంలో టీకా వేశారు. ఈ కార్యక్రమాల్లో హెచ్‌ఎం డి.మురళీకృష్ణ, హెచ్‌ఎస్ పోతురాజు పాల్గొన్నారు.


ఆశ్రమంలో బాలికకు వాక్సిన్ వేయిస్తున్న పీవో

### గూడెంకొత్తవీధిలో...

**గూడెంకొత్తవీధి:** బాలలందరికీ మీజిల్స్, రూబెల్లా టీకా వేయించాలని పెదవలస వైద్యాధికారి నీరజ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ టీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, విలువైన టీకా మందును ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నదని చెప్పారు. ఈ టీకా వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వో శ్రీనివాసరావు, హెచ్‌వీ రాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### సీలేరులో...

**సీలేరు:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 466 మందికి ఎంఆర్ వ్యాక్షిన్ వేశామని వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు 3253 మంది పిల్లలకు ఈ టీకా వేయాలని లక్ష్యమని చెప్పారు. సీలేరు బాలిక ఆశ్రమ, జిల్లా పరిషత్, చింతపల్లి క్యాంప్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 427 మందికి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన 33 మందికి, పీహెచ్‌సీలో ఆరుగురికి టీకా వేశామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్ త్రినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

### జి.మాడుగులలో...

**జి.మాడుగుల:** మీజిల్స్-రూబెల్లా టీకాలు దీర్ఘకాలిక వ్యాధుల రాకుండా నివారిస్తాయని పీహెచ్‌సీ వైద్యాధికారి వినోద్ అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ టీకాలు వేశారు. 15 ఏళ్ల లోపు పిల్లలకు ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

**పాడేరు టౌన్:** డిగ్రీ కళాశాలలో మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని చేపడతామని కళాశాల ప్రిన్సిపాల్ వి.అప్పారావు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు కళాశాల పరిసరాలు, తరగతి గదులను డిగ్రీ మెదటి సంవత్సరం విద్యార్థులు శుభ్రం చేశారని చెప్పారు. అలాగే పిచ్చి మొక్కలను, కళాశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సహాయంతో ఒక్కో గ్రూపు విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. క్లీన్ కాలేజీగా తయారు చేయడమే లక్ష్యంగా స్వచ్ఛ భారత్‌ను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్‌ఎస్ కృష్ణ, ఎ.మురళీధర్, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు ఎ.గౌరీశంకర్, వి.శంకరరావు, జి.గోవిందరాజు, డి.అప్పారావు, ఎన్.నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధునిక పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

**చింతపల్లి:** ఆధునిక పద్ధతులు పాటిస్తే వరిసాగులో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏడీఏ నవీన్ జ్ఞానమణి తెలిపారు. మండలంలోని కృష్ణాపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షాలు అనుకూలించడంతో రైతులు సకాలంలో వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకూ లేతనారును మాత్రమే నాటుకోవాలన్నారు. శ్రీ పద్ధతిలో నాట్లు వేసుకుంటే నాణ్యమైన అధిక దిగుబడి వస్తుందని చెప్పారు. వరి నారు అందుబాటులో లేని రైతులు డ్రమ్‌సీడర్‌తో నాట్లు వేసుకోవాలన్నారు. దీనివల్ల పెట్టుబడి తగ్గడంతో పాటు నాణ్యమైన దిగుబడి వస్తోందన్నారు. ఈ పద్ధతి రైతులకు చాలా ఉపయోగకరమన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు, క్రిమిసంహరక మందులను వాడాలని ఆయన సూచించారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏడీఏ జ్ఞానమణి

## మావోయిస్టులకు వ్యతిరేకంగా బ్యానర్లు

**జి.మాడుగుల:** మండల కేంద్రంలోని వారపు సంతలో పలు చోట్ల మావోయిస్టులకు వ్యతిరేకంగా బ్యానర్లు, పోస్టర్లు వెలిశాయి. మావోల వారోత్సవాలు జరుగుతుండడంతో మంగళవారం వారపు సంతలో కనిపించిన ఈ బ్యానర్లు, పోస్టర్లును గిరిజనులు అసక్తికరంగా తిలకించారు. మావోయిస్టుల వారోత్సవాలపై గిరిపుత్రులారా ఆలోచించాలని, మావోల వారోత్సవాలతో గిరిజనులకు ఒరిగిందేమిటని, స్థూపాల పేరుతో డబ్బులు, దినుసులు దండుకుంటున్నారని, మాకు స్థూపాలు వద్దు... రోడ్లు, బస్సులు, బడులు, ఆస్పత్రులు కావాలని బ్యానర్లలో పేర్కొన్నారు. అలాగే గిరిజనులను మావోలు హతమార్చిన పొటోలతో ఈ బ్యానర్లు, పోస్టర్లు వెలిశాయి.


సంతలో మావోలకు వ్యతిరేకంగా వేసిన బ్యానర్లు ఇవే..

## భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షుడిగా సత్యనారాయణ

**చింతపల్లి:** చింతపల్లి సబ్ డివిజన్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా గోకాడ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మంగళవారం చింతపల్లిలో భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు అధ్యక్షుడితో పాటు కార్యదర్శిగా కవిశెట్టి చిన్నబ్బాయి, ఉపాధ్యక్షుడుగా పాపారావు, సహాయక కార్యదర్శిగా గెడ్డం సురేష్, కోశాధికారిగా దూరి రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా 20 మంది ఎన్నికయ్యారు.

## అన్నదమ్ముల మృతదేహాలు కుటుంబీకులకు అప్పగింత

**జి.మాడుగుల:** మండలంలోని భీరం పంచాయతీ సరియా గ్రామంలోని ఒకే కుటుంబంలోని పాము కాటుకు బలైన అన్నదమ్ముల మృతదేహాలకు మంగళవారం పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు చిన్నారుల మృతదేహాలను అప్పగించారు. దీంతో స్వగ్రామం సరియాకు మృతదేహాలను తరలించి మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# మాడుగులలో మోస్తరు వర్షం



**మాడుగుల రూరల్:** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల సమయం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంది. ఎండ తీవ్రతకు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశమంతా మేఘావృతమై చిరుజల్లులు ప్రారంభమయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన సుమారు గంటన్నర సేపు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. వర్షాలు ప్రస్తుతం పొలం పనులకు అనుకూలంగా వుంటాయని మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 'ఎస్సీ కార్పొరేషన్ రద్దు అవాస్తవం'

**మాడుగుల రూరల్:** ఎస్సీ కార్పొరేషన్ రద్దు జరిగిందంటూ ఓ పత్రికలో వచ్చిన కథనం అవాస్తవమని మాడుగుల మాల మహానాడు నాయకులు ఖండించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ రద్దు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని ఓపత్రికలో ప్రచురితమైన కథనం కేవలం దళితుల ఆలోచనలను పక్కదోవ పట్టించడానికేనన్నారు. స్వల్ప రాజకీయ ప్రయోజనాల కోసం కుటిల ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. ఈ విషయంపై మాల మహానాడు జాతీయ గౌరవాధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు వద్ద ప్రస్తావించామని దీనికి ఎస్సీ కార్పొరేషన్ మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారని చెప్పారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్‌కి రూ.225 కోట్ల బడ్జెట్ వుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు వేల కోట్ల బడ్జెట్ పెట్టారని అలాంటి నాయకులు ఎస్సీ కార్పొరేషన్‌ని ఎందుకు రద్దు చేస్తారన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సీయ్యాద్రి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మరువాడ ఈశ్వరరావు, డెక్కల విశ్వేశ్వరరావు, పెట్లా ఈశ్వరరావు, నూకరాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరం

**దేవరాపల్లి:** పినకోట, జీనబాడు గ్రామాల్లో ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో మలేరియా జ్వరాలు రాకుండా ముందస్తుగా రేగులపాలెం, పెదకోట గ్రామాల్లో మందులను పంపిణీ చేశారు. అనంతరం జీనబాడు ఆశ్రమ పాఠశాలలో 294 మంది విద్యార్థులు, గ్రామంలో 640 మందికి వివిధ వ్యాధులకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. హోమియో డిస్పెన్సరీల నుంచి వైద్యులు పాల్గొన్నారు.ఎం.అరుణకుమార్ వైద్య బృందం సేవలు అందించారు. జీనబాడు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీరాములు చిన్నబ్బాయి, స్వామి పాల్గొన్నారు.



విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



పాల్గొన్న బాలింతలు,గర్భిణులు



మాట్లాడుతున్న అంగనవాడీ సూపర్ వైజర్ రాజేశ్వరి

**మాడుగుల రూరల్:** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.రాజేశ్వరి అన్నారు. మంగళ వారం మండలంలోని వీరనారాయణంలో కేజేపురం సెక్టార్ పరిధిలో వున్న వీరనారాయణం, చింతలూరు, చింతలూరు గదబూరు, గొటివాడ అగ్రహారం, పోతనపూడి అంగనవాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలకు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కర మన్నారు. తల్లిపాలు తాగిన పిల్లల్లో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతీ ఒక్క గర్భిణి, బాలింత క చ్చితంగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దీనివల్ల రక్తహీనతకు గురికాకుండా కాపాడుకోవచ్చునని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తూరిబిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం తీసుకునేందుకు మహిళలు ఉత్సాహం కనపరచాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆర్లి రాజుబాబు, ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం జి.సన్యాశిరావు, అంగనవాడీ కార్యకర్తలు బి.భాగ్యలక్ష్మి, బి. శ్రీదేవి, జయలక్ష్మి, కాసులమ్మ, వరలక్ష్మి, ధనలక్ష్మి, సుబ్బలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

## సంతోషిమాత భక్తుల మాలధారణ



మాలధారణ చేసిన భక్తులు

**మాడుగుల రూరల్:** మండలంలోని కేజేపురం జంక్షన్‌లో కొలువుదీరి వున్న సంతోషిమాత ఆలయంలో పలువురు భక్తులు మంగళవారం మాలధారణ చేశారు. 59 మంది భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ చేశారు. ప్రతీఏటా శ్రావణమాసంలో అమ్మవారి మాలధారణ చేయడం ఆనవాయితీగా వస్తోందని పలువురు భక్తులు తెలిపారు.

## 12 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పనకు కృషి

### డీఈఈ పద్మజ

**దేవరాపల్లి:** రూ.1.2 కోట్లతో 12 గిరిజన గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ పద్మజ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్‌ఐడీడీ నిధులు రూ.1.2 కోట్లతో వాలాబు పంచాయతీ శివారు బొడ్డగుమ్మి జలపాతం నుంచి పైపులైను ద్వారా బొడ్డగుమ్మిలో బొర్రచింతల, బయలగరువు, కెటి.పాలెం, కొత్తూరు, వాలాబు, మద్యవాలాబు, పాతవాలాబు, కోడాపల్లి, రామన్నపాలెం, పూలగరువు, ఇప్పగరువు గ్రామాలకు తాగునీటి సదుపాయం కల్పనకు త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గిరిజన గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. చింతలపూడి పంచాయతీ బొడ్డగుమ్మి గిరిజన గ్రామానికి 40వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు ద్వారా గ్రామాలకు డంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేయడానికి బావులు తవ్వించామన్నారు. పైపులైనుకు నిధులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని అన్నారు. గిరిజన గ్రామాల్లో సరఫరా చేసే నీటిని ఫిల్టర్ ద్వారా శుద్ధిచేసి అందజేస్తామని అన్నారు. దేవరాపల్లిలో జనాభా ప్రాతిపదికన నీరు చాలడం లేదని, అదనంగా 1.20లక్షల లీటర్ల సామర్థ్యం గల రక్షిత నీటి పథకానికి రూ.60 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని అన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లో ఉన్న 35 గిరిజన గ్రామాలకు నీటిని అందించడానికి రూ.5.26 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని అన్నారు. నియోజకవర్గంలో 309 మంచినీటి బోర్లకు రూ.1.89 కోట్లు మంజూరు అయ్యాయని, పనులు జరుగుతున్నాయని అన్నారు. మండలంలో ఇప్పటివరకూ ఓడీఎఫ్‌లో ఐదు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని, మిగతా గ్రామాల్లో 2018 డిసెంబర్ లోగా పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. ఈమె వెంట ఏఈఈ నీరజ, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న డీఈఈ పద్మజ

## పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

**దేవరాపల్లి:** భవిష్యత్తులో పిల్లలకు వ్యాధులు సోకకుండా మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక కైరళి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం సర్పంచ్ కిలపర్తి చిన్నమ్మలు ఆధ్వర్యంలో ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. పినకోట బాలుర ఆశ్రమ పాఠశాలలో వైద్యాధికారి పి.ఆదిత్య, సిబ్బంది 300 మంది పిల్లలకు వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుష్మాకళ్యాణి, అటవీశాఖ అధికారి ఎం.రమేష్‌కుమార్, ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు, కైరళి స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌కె.దినేష్ పాల్గొన్నారు.



పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బూడి తదితరులు

## మూడు గ్రామాల్లో పిడుగులుపడే అవకాశం

**చీడికాడ:** మండలంలోని మూడు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం పిడుగులు పడే అవకాశం ఉందని కోనాం వీఆర్‌వో భరద్వాజ్ తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విపత్తుల కేంద్రం నుంచి ఫోన్ సమాచారం అందిందన్నారు. మండలంలోని కోనాం, వి‌బి.పేట, బి.సింగవరం, గ్రామ పరిసరాల్లో పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఆయా గ్రామాల వీఆర్‌వోలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

**మాడుగుల రూరల్:** మండల కేంద్రంలోని ఆర్‌సీఎం పాఠశాలలో మంగళవారం కేజేపురం వైద్యులు, సిబ్బంది మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్‌సీఎం ప్రాథమిక పాఠశాలలో 506 మంది విద్యార్థులకు, హైస్కూల్‌లో 348 మంది విద్యార్థులకు, ఆర్‌సీఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 535 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఎనిమిది బృందాలుగా ఏఎన్‌ఎంలు కలిసి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు బి.ఈశ్వరప్రసాద్, సీహెచ్‌వో కామేశ్వరి, ఎంపీఈవో రవికుమార్, హెచ్‌ఎం సుజాతా డోబ్రియల్, ఏఎన్‌ఎం సిబ్బంది, ఉపాధ్యాయులు సుజాత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

**చోడవరం ఫోన్ నెంబర్లు**

| | |
|---|---|
| పోలీస్‌స్టేషన్ | 08934-245033 |
| ఎంపీడీఓ | 9959550097 |
| తహసీల్దార్ | 8500632088 |

**సినిమా గైడ్**

| | |
|---|---|
| సాయిసిరీమేక్స్ | వాసుకి |
| శ్రీసాయిలక్ష్మి | గౌతమ్‌నంద |
| సాయిలక్ష్మి(ఏసీ) | ఫిదా |
| పూర్ణ | దండుపాళ్యం-2 |

# వినోద ఉద్యానవనంగా కల్యాణపులోవ

## ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

**రావికమతం:** మండలంలోని కల్యాణపులోవ పోతురాజుబాబు ఆలయం అభివృద్ధితో పాటు వినోద ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు తెలిపారు. ఆలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలో ఇక్కడ నిర్వహించనున్న ఉత్సవాల నాటికి టీటీడీకి చెందిన రూ.50 లక్షలతో ఆలయం అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే రూ.12.50 లక్షలు మొదటి విడతగా టీటీడీ మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో ఆలయానికి చెందిన 12 ఎకరాల్లో పోతురాజుబాబు, పెద్దింటమ్మ ఆలయాలు నూతనంగా నిర్మిస్తామన్నారు. ఆలయం చుట్టూ మరో మూడు ఎకరాలలో ఆలయానికి ఆదాయం సమకూర్చే టేకు,పామాయిల్, జీడితోటలు పెంపకం చేపట్టనున్నామని వివరించారు. ఇదిలావుండగా ఇక్కడ ఉన్న రిజర్వాయర్‌కు అనుకొని ఉన్న 15 ఎకరాల్లో ఏపీ టూరిజం శాఖ నిధులతో వినోద ఉద్యానవనం ఏర్పాటు చేయనున్నామన్నారు. హోంమంత్రి చినరాజప్ప సూచన మేరకు పెద్దపురం మున్సిపాలిటీ నిధులతో పెద్దపురంలో నిర్మించిన పార్క్‌ను ఇటీవల సందర్శించానన్నారు.

ఈ పార్కులో చిన్నపిల్లలతో పాటు యువతీయువకులు, అన్ని వయస్సుల వారికి తగిన వినోదానికి అవసరమైన శిల్పాలు, జంతువుల బొమ్మలతో పాటు కదిలే విద్యుత్‌రైలును కూడా ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ కూడా పార్కును తీర్చిదిద్దుతామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంగేటి రామకృష్ణ, దేశం పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, తహసీల్దార్ సిద్ధయ్య, సర్వేయర్ శ్రీనివాసరావు, కొత్తకోట ఎస్ఐ శేఖరం పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చోడవరంటౌన్:**భవిత కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ పిల్లలకు పుస్తకాలు, వస్తువులు భద్రపరిచే బ్యాగులను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు మంగళవారం అందజేశారు. చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్‌నరేష్ బర్లంగి, ఆర్క్ ప్రసాద్, రోలుగుంట తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టర్ పర్యటన

**బుచ్చెయ్యపేట:** మండలంలో బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పర్యటించనున్నారని ఎంపీడీవో టి.కొండలరావు తెలిపారు. కందిపూడి, బుచ్చెయ్యపేట, కెపీ.అగ్రహారం గ్రామాల్లో ఉపాధి పథకంలో చేపట్టిన నీటి నిల్వ కుంటలు,కొండలపై మొక్కల పెంపకం పనులను కలెక్టర్ పరిశీలించనున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

## మద్యం తాగి బైక్ నడిపితే జైలే

**రావికమతం:** ఇకపై మద్యం తాగి వాహనాలు నడిపితే జైలేనని కొత్తకోట ఎస్ఐ డి.శేఖరం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్తకోట ఎస్‌బీఐ వద్ద సోమవారం రాత్రి డ్రంక్‌అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామన్నారు. నర్సీపట్నం నుంచి చీమలపాడు పంచాయతీ శివారు ములకలాపల్లి గ్రామానికి చెందిన లగుడు కృష్ణ మద్యం తాగి బైక్‌పై వస్తుండగా ఆపి తనిఖీ చేశామన్నారు. ఇతను మద్యం తాగడంతో అతనిపై కేసు నమోదు చేసి మంగళవారం చోడవరం కోర్టులో హాజరుపరచగా సెకండ్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.పార్థసారథి కృష్ణకి మూడు రోజులు జైలు శిక్ష విధించారన్నారు.

## భత్యం కోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

**బుచ్చెయ్యపేట:** బడిఈడు దివ్యాంగులు రవాణా భత్యం,ఎస్కార్ట్‌ల కోసం ఈనెలాఖరులోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎన్.శ్రీదేవి తెలిపారు. మంగళవారం ఆమె బుచ్చెయ్యపేటలో దివ్యాంగుల పిల్లల కేంద్రాన్ని తనిఖీ చేశారు. దివ్యాంగుల బోధనపై మండల విద్యసహిత ఉపాధ్యాయులు కె.పోలిరాజు, కె.దేముడునాయుడులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, ఉపకరణాలను పరిశీలించారు.

## రిక్రూట్‌మెంట్ ర్యాలీకి దరఖాస్తుల ఆహ్వానం

**బుచ్చెయ్యపేట:** విజయవాడలో సెప్టెంబర్ 9వ తేదీన ఇందిరాగాంధీ స్టేడియంలో ఎయిర్స్ ఫోర్స్ హైదరాబాద్ సెలక్షన్ విభాగం వై. ఐఏఎఫ్ (ఎస్) ట్రేడ్ కోసం నిర్వహించనున్న రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 5వ తేదీలోగా జిల్లా యువజన సంక్షేమాధికారికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో టి.కొండలరావు తెలిపారు. ఇంటర్మీడియేట్ లేదా దానితో సమానమైన తరగతిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇంగ్లీషు సబ్జెక్ట్‌లో కూడా 50 శాతం మార్కులు సాధించి 17 నుంచి 21 మధ్య వయస్సు కలిగిన వారు దరఖాస్తులకు అర్హులు కాగా, డిప్లొమో విద్యార్థులు అనర్హులన్నారు. దరఖాస్తులు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు జిల్లా యువజన సంక్షేమశాఖ 30 రోజుల పాటు ర్యాలీపై శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణలో ఉచిత భోజన, వసతి సదుపాయాలను సంక్షేమశాఖ కల్పించనున్నదని ఎంపీడీవో తెలిపారు.

# షామియానాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

## రావికమతం ఎస్ఐ బి.రామకృష్ణ

**రావికమతం**: షామియానా సప్లయర్స్ స్టేజీల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు విధిగా తీసుకోవాలని రావికమతం ఎస్ఐ బి.రామకృష్ణ సూచించారు. స్థానిక తిరుమల ఫంక్షన్ హాలులో శ్రీసిద్ధి వినాయక ఫంక్షన్ సప్లయర్స్ సంక్షేమ సంఘం సాధారణ సమావేశం మంగళవారం జరిగింది. చోడవరం, తుమ్మపాల, బుచ్చెయ్యపేట, మాడుగుల, కె.కోటపాడు, రావికమతం మండలాలకు చెందిన షామియానాల నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్టేజీలు, షామియానాలు, విద్యుత్ దీపాలంకరణలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మైక్‌లు ఏర్పాటుకు కూడా అనుమతులు తీసుకోవాలన్నారు. వి.రాంజీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వి.రామకృష్ణ, కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కె.కొండబాబు, వై.రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

# ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జేసీ

**బుచ్చెయ్యపేట:** విజయరామరాజుపేట, పొలేపల్లిలో దోబీఖానాకు, ఏపీ ట్రాన్స్‌కో అధికారులకు అప్పగించడానికి గాను జాయింట్ కలెక్టర్ సృజన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. విజయరామరాజుపేట దోబీఖానా నిర్మాణం కోసం బలహీన వర్గాల సంక్షేమ శాఖకు సర్వేనంబరు 55/2లో 0.22 సెంట్లు, పొలేపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సర్వేనంబరు 142/2లో 0.45 సెంట్ల స్థలాలను ఆయా శాఖలకు తాత్కాలికంగా కేటాయించిన స్థలాలను, పూర్తి స్థాయిలో బదలాయింపుల్లో భాగంగా జేసీ సృజన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కెవివి. శివ సర్పంచ్‌లు డి.కిషోర్, సీతా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



విజయరామరాజుపేట దోభిఖానా స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ సృజన

# నియోజకవర్గానికి రూ.39.2 లక్షలు మంజూరు

**చోడవరంటౌన్:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి రూ.39.20 లక్షలను చోడవరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంజూరు చేసినట్టు వైసీపీ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ తెలిపారు. పట్టణంలోని పార్టీ నూతన కార్యాలయం వద్ద గల భవనంలో మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. పార్టీ అధికారంలో లేకపోయినా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నానన్నారు. చోడవరం పట్టణంలో రూ.18లక్షలతో రెండు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నీటి అవసరాలకు తాగునీటి బోర్లు రూ.2లక్షలు విలువ గల కమ్యూనిటీ భవనాలు, అవసరమైన ప్రాంతాల్లో బావుల ఏర్పాటు, సీసీరోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. యేడువాక సత్యారావు, అప్పికొండ లింగబాబు, మారిశెట్టి శ్రీకాంత్, వేచలపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న టీచర్‌కు ఘనంగా వీడ్కోలు

**చోడవరంటౌన్:** పట్టణంలోని అంకుపాలెం గోవిందమ్మ కాలనీ పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలు బొడ్డు శ్యామలతకు ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో కె.అచ్యుతరావు, పాఠశాల హెచ్ఎంఎంవి.స్వామిలు సత్కరించారు.

## బకాయిల కోసం కూలీల ఆందోళన

**బుచ్చెయ్యపేట:** మూడు నుంచి ఏడు నెలలుగా చేసిన పనులకు నగదు అందకపోవడంతో మంగళవారం ఉపాధి కార్యాలయం ఎదుట విజయరామరాజుపేటకు చెందిన 30 మంది కూలీలు ఆందోళన చేశారు. తక్షణం కూలీ నగదు అందేలా చర్యలు చేపట్టాలని కూలీలు ఏపీవో అప్పలరాజును డిమాండ్ చేశారు. దీనిపై ఏపీవో అప్పలరాజు మాట్లాడుతూ బ్యాంకులో ఆధార్ కార్డు నమోదులో తప్పులు చోటుచేసుకుంటున్న తప్పిదాల కారణంగా ఇతర ఖాతాల్లోకి నగదు జమ అయిందన్నారు. తప్పులను సరిచేసి త్వరంగా అకౌంట్‌లో నగదు జమయ్యేలా చర్యలు చేపడతామని ఏపీవో తెలిపారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**బుచ్చెయ్యపేట:** సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులను సాధించవచ్చునని ఏపీఈఓ చొప్పా గణేష్ తెలిపారు. మంగళవారం ఆయన కోమళ్లపూడి, కొండెంపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. .కౌలు రైతులు సాగుకు ధరఖాస్తు చేసుకుంటే, బ్యాంకు రుణాల మంజూరుకు సహకరిస్తామని గణేష్ తెలిపారు.సర్పంచ్‌లు గేదెల వెంకయ్యమ్మ,అదత్రావు సత్యనారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అదత్రావు సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

**బుచ్చెయ్యపేట:** బంగారుమెట్ట గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వడ్డాది విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈఈ మహేష్‌కి యువకులు వినతి పత్రాన్ని అందజేశారు. కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, పలు ఇళ్లపై నుంచి వెళ్లిన విద్యుత్ వైర్లను, శిథిలావస్థకి చేరుకున్న స్తంభాలను మార్చాలని, రెండు నెలలుగా ఖాళీగా ఉన్న గ్రామ లైన్‌మెన్ పోస్టును భర్తీ చేయాలని సాయిం శేషు, కలిపిరెడ్డి తులసీ, భైన రమేష్, సయ్యపురెడ్డి హరి, బత్తుల ప్రశాంత్, శివ తదితరులు వినతి పత్రంలో కోరారు. వారం రోజుల్లో లైన్‌మెన్‌ను నియమిస్తామని, సమస్యలను పరిష్కరణకు చర్యలు చేపడతామని ఏఈఈ మహేష్ తెలిపారు.

## ఏవో కార్యాలయంలో భూసార పరీక్షలు

**బుచ్చెయ్యపేట:** మండల భూసార పరీక్షలు ఏవో కార్యాలయంలో జరగనున్నాయి. గతంలో భూసార పరీక్షల కోసం సేకరించిన మట్టి నమూనాలను అనకాపల్లిలో గల వ్యవసాయ ప్రాంతీయ కేంద్రానికి తీసుకెళ్లేవారు. తీసుకెళ్లిన మట్టి నమూనాల ఫలితాలు రావడానికి చోటుచేసుకుంటున్న జాప్యాన్ని నివారించడానికి వ్యవసాయ శాఖ అధికారులు ఏవో కార్యాలయంలో భూసార పరీక్షలు చేయడానికి అవసరమైన యంత్రాలను పంపించారు. ఇకపై కార్యాలయంలో భూసార పరీక్షలు చేయనున్నామని ఏవో శైలజ తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకి శ్రీరామరక్ష

**బుచ్చెయ్యపేట:** తల్లిపాలే బిడ్డకి శ్రీరామ రక్షని ఐకేపీ వీవో అధ్యక్షురాలు సుంకర చిట్టెమ్మ తెలిపారు. మంగళవారం ఆమె వడ్డాది-కొత్తూరు అంగన్వాడీలో తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టిన గంటలో తల్లిపాలు బిడ్డకి అందించాలన్నారు. తల్లిపాలు బిడ్డకి పోషకాలు అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. అంగన్వాడీ ఎలిసెట్టి అమ్మాజీ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

**ఎంపీడీవోల ఫోన్ నంబర్లు**

| | |
|---|---|
| నర్సీపట్నం | 9849900151 |
| గొలుగొండ | 9000013921 |
| నాతవరం | 9000013925 |
| మాకవరపాలెం | 9000013920 |

శ్రీకన్య -పటేల్ సార్
కన్య -డర్టీగేమ్
కన్యమినీ -మూడొందల 34 గో కథ
సాయిశ్రీకన్య - దువ్వాడ జగన్నాథం
రాజుమూవీమ్యాక్స్ - శమంతకమణి
బంగార్రాజు -నినుకోరి

## ప్రతి విద్యార్థి ఓటుహక్కు పొందాలి

**మాకవరపాలెం:** అర్హత కలిగిన ప్రతి విద్యార్థి ఓటుహక్కు పొందాలని డిప్యూటీ తహసీల్దార్ కె.ప్రసాదరావు అన్నారు. మంగళవారం అవంతి కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు- మన ఓటు అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి ఆటోలు నడపవద్దు

**మాకవరపాలెం:** మద్యం తాగి ఆటోలు నడపరాదుని ఎస్ఐ.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం తామరం చెరకు కాటా వద్ద ఆటో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోముందు డ్రైవర్‌కు సరిపడే విధంగానే సీటు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు నారాయణరావు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

**గొలుగొండ:** భూసార పరీక్షలతో పంటలుసాగు చేస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చునని వ్యవసాయాధికారి మధుసూదనరావు అన్నారు. మంగళవారం పాతమల్లంపేటలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేస్తే ఆశించినంత దిగుబడులు సాధించగలమన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

**నర్సీపట్నం రూరల్:** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏ సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట డివిజన్ పరిధిలోని పలు మండలాలకు చెందిన వీఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ 36గంటల పాటు దీక్షలను చేపట్టారు. మంగళవారం దీక్షల ముగింపు సందర్భంగా ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.రమేష్ మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనాలు అమలు, రెగ్యులరైజ్ చేయడం, 010 పద్దుపై జీతాలు చెల్లింపు, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇ.సాంబశివరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సముద్రం పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల కన్వీనర్‌గా సురేష్‌కుమార్



సురేష్‌కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**నర్సీపట్నం రూరల్:** భారతీయ జనతా యువమోర్చ (బీజేవైఎం) మండల కన్వీనర్‌గా ఆరిపాక సురేష్‌కుమార్‌ను జిల్లా అధ్యక్షుడు నగిశెట్టి గంగబాబు మంగళవారం నియమించారు. ఈమేరకు బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఎన్.గంగబాబు నియామకపత్రాన్ని అనకాపల్లిలో బీజేపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సురేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు.



తురకబడి హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేస్తున్న దృశ్యం



గొలుగొండ: కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న అధికార్లు, ప్రజాప్రతినిధులు



కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

# ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతిఒక్కరికీ వేయాలి

### మున్సిపల్ వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు

**నర్సీపట్నం టౌన్:** మీజిల్స్-రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌ను ప్రతిఒక్కరికి వేసేలా ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ సీహెచ్. సన్యాసిపాత్రుడు కోరారు. మంగళవారం తురకబడి ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను సన్యాసిపాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలల నుంచి 15 ఏళ్ల వారందరికి మీజిల్స్-రూబెల్లా వ్యాధిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి టీకాలు వేయాలన్నారు. సెప్టెంబర్ 8వరకు సమయం ఉన్నందున సిబ్బంది క్షేత్రస్థాయిలో అన్ని వీధుల్లోనూ శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఎంఆర్ వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్.స్వాతికుమార్ మాట్లాడుతూ డివిజన్‌లోని 18 పీహెచ్‌సీల పరిధిలోనూ, 120 ఉప కేంద్రాలలోనూ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. 562 గ్రామాలలో 6,41,066 మందిరి వ్యాక్సిన్ వేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎన్‌వీ సుధాశారద, ఎంపీపీ సుకల రమణమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ స్వామి, హెచ్‌వీలు కె.త్రివేణి, ఎండీవీఎల్ నారాయణమ్మ, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వేములపూడిలో...**

**నర్సీపట్నం రూరల్:** మండలంలోని వేములపూడి మోడల్ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేములపూడి పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆళ్లవరప్రసాద్, ఏఎన్ఎం వి.సంగీత, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.దేముడమ్మ, ఎల్.వరహాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాకవరపాలెం హైస్కూల్‌లో ఎంఆర్ వాక్సిన్ వేస్తున్న దృశ్యం

**గొలుగొండలో..**

ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయించాలని ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలో మంగళవారం కస్తూర్బాగాంధీ, మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి దమయంతి, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సుర్ల బాబ్జి, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమారావు పాల్గొన్నారు.

**కృష్ణాదేవిపేటలో..**

ఏఎల్‌పురం పంచాయతీలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్యాధికారులు, సిబ్బంది వేశారు. కేడీపేట పీహెచ్‌సీ పరిధిలోని ఏఎల్‌పురంలో విద్యార్థుల తల్లిందండ్రులు తమతమ పిల్లలను తీసుకొని వచ్చి టీకాలు వేయించినట్టు వైద్యాధికారి పద్మప్రియ తెలిపారు. ఈ కారయ్క్రమంలో హెచ్ఎం వీరమాంబ, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాకవరపాలెంలో..**

ఎంఆర్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రుత్తల న్నయ్యమ్మ తెలిపారు. మంగళవారం మాకవరపాలెం హైస్కూల్ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యం, వైద్యాధికారి కె.అనూష్, ప్రధానోపాధ్యాయుడు రాజు, వైద్య సిబ్బంది రామచంద్రరావు పాల్గొన్నారు.

**నాతవరంలో..**

ప్రాణాంతక వ్యాధులు రాకుండా తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు కోరారు. మంగళవారం నాతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చిన్నారులకు ఎంపీపీ సన్యాసిదేముడు, ఆస్పత్రి చైర్మన్ కె.అప్పారావుతో కలసి ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ పి.కొండబాబు, డాక్టర్ అనూషరావు, హైస్కూల్ చైర్మన్ రెడ్డి వరహాలబాబు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



పెదబొడ్డేపల్లి శ్మశానవాటికలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్డీ రమేష్

**నర్సీపట్నం టౌన్:** మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ (ఆర్డీ) రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలో జరుగుతున్న రహదారి పనులను, అంగన్ వాడీ ప్రీస్కూల్స్, అలాగే పెదబొడ్డేపల్లి శ్మశానవాటికలో ప్రహరీ, ప్లాంటేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని పాతసంతబయలు నుంచి మసీదువరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అలాగే శివపురం, మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న రహదారి పనులను పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. అనంతరం బలిఘట్టంలో జరుగుతున్న హెడ్‌వాటర్‌ట్యాంక్ పనులను పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే డంపింగ్‌యార్డును సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు. ఈకార్యక్రమంలో కమిషనర్ సురేంద్ర, ఆర్వో నీలిమ, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, మున్సిపల్ జేఈఈ నారాయణ పాల్గొన్నారు.

## ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలంటూ కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న కాపుసంఘం నాయకులు

**నర్సీపట్నం టౌన్:** కాపు సంఘం నాయకుడు ముద్రగడ పద్మనాభం చేయనున్న పాదయాత్రకు ప్రభుత్వం అనుమతినివ్వాలని కాపు సంఘం నాయకులు మీసాల సుబ్బన్న, కోనేటి రామకృష్ణలు డిమాండ్ చేశారు. పాదయాత్రకు అనుమతినివ్వాలని కోరుతూ మంగళవారం పట్టణంలో కాపు వీధి నుంచి అబీద్‌సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాపులను బీసీలలో చేర్చాలని, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తమ నాయకుడు ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఉదయం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద కంచాలతో డప్పులు కొట్టి నిరసన తెలియజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గొలుసు నర్సింహమూర్తి, మనుమంతు దేముడు, సిరసపల్లి నాని, అద్దెపల్లి గణేష్, బలిజబుజ్జి పాల్గొన్నారు

## ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్‌గా అప్పారావు నియామకం

**మాకవరపాలెం:** తాడపాల వీఆర్‌పీగా పనిచేస్తున్న అప్పారావుకి ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌గా నియమించినట్టు ఏపీవో ఎరకయ్య తెలిపారు. మంగళవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో తాడపాల వీఆర్‌పీ కోరెడ్డి అప్పారావుకి టెక్నికల్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించిన ఉత్తర్వులను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అందజేశారు. ఈయన్ని రావికమతం మండలానికి బదిలీ చేశారు.

ఆంధ్రజ్యోతి
పాయకరావుపేట
4
విశాఖపట్నం । బుధవారం, 2 ఆగస్టు 2017
పాయకరావుపేట । నక్కపల్లి । కోటవురట్ల । ఎస్.రాయవరం

**పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు**

| | |
|---|---|
| పాయకరావుపేట పోలీస్ స్టేషన్ | : 08854 254044 |
| ఎంపీడీవో కార్యాలయం | : 9441953611 |
| తహసీల్దార్ కార్యాలయం | : 9441836336 |
| వెలుగు ఏపీఎం | : 9866074067 |

**సినిమా గైడ్**

గౌతమ్ : నిన్ను కోరి
సూర్యమహల్ : వాసుకి
సాయిమహల్ : గౌతమ్‌నంద
లక్ష్మీ (ఏసీ) : ఫిదా


పాయకరావుపేటలో శ్రీప్రకాష్ విద్యార్థినికి టీకా వేస్తున్న దృశ్యం


కోటవురట్లలో బాలికకు వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది


రాయవరంలో చిన్నారికి టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

# ప్రాణాంతక వ్యాధులను తరిమికొట్టాలి

- ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభ కార్యక్రమంలో వక్తలు
- పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేసిన వైద్య సిబ్బంది

**పాయకరావుపేట :** మీజిల్-రూబెల్లా వ్యాధి రాకుండా ముందస్తుగా ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పాయకరావుపేట పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పెదిరెడ్డి శ్రీను, మండల టీడీపీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, శ్రీప్రకాష్ సంస్థల సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ తొమ్మిది నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ వాక్సిన్‌ను వేయడం వల్ల మీజిల్స్, రూబెల్లా వ్యాధులు దూరమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాండురంగస్వామి దేవస్థానం ఛైర్మన్ యాళ్ళ వరహాలబాబు, ఎంపీటీసీ సభ్యుడు బొంది కాశీ, పీహెచ్‌సీ వైద్యాధికారి డి.శిరీషా, హెచ్‌ఎం వి.రవికుమార్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేట పీహెచ్‌సీతోపాటు మండలంలోని శ్రీరాంపురం, మంగవరం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ఏర్పాటైన వైద్య బృందాలు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వాక్సిన్లు వేశారు.

### తట్టు తరిమేద్దాం...

**కోటవురట్ల:** పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి ప్రాణాంతకమైన తట్టు వ్యాధిని తరిమికొడదామని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ అన్నారు. ఈ రెండు వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఎంఆర్ టీకాను ప్రవేశ పెట్టిందన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఎంపీపీ అయ్యపురెడ్డి వరహాలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పౌష్టికాహారం లోపమున్న చిన్నారుల్లో అతిసార, న్యూమోనియో తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కె.వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంతకుమార్ మాట్లాడుతూ మీజిల్స్, రూబెల్లా వ్యాధులు ప్రాణాంతకమని అన్నారు. ఈ వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో బి.జె.వి.ప్రసాద్, బి.గోపీలు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాధి నిరోధకశక్తి పెంచే వ్యాక్సిన్

**నక్కపల్లి :** పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంచి, తద్వారా ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని వైస్ ఎంపీపీ వైబోయిన రమణ అన్నారు. మండలంలోని గొడిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి కె.మరళీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో నల్లం ఈశ్వరరావు, ఎస్.ఎస్.సత్యనారాయణ, దొరబాబు తదితరులు పాల్గొన్నారు. వేంపాడు జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జానకయ్యపేట హైస్కూల్‌లో కూడా పిల్లలకు టీకాలు వేశారు.

### విద్యార్థులకు టీకాలు

**ఎస్.రాయవరం(నక్కపల్లి) :** ఎస్.రాయవరం మండలంలో టీకాల కార్యక్రమం ప్రారంభిచారు. సర్వసిద్ధి పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.గోపి ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకాలు వేశారు. స్థానిక ఎంపీయూపీ స్కూల్‌లో పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పి.మణిరాజు, ఎంఈఓ ఎ.ఎన్.ఎస్.ఎ.ఎన్.మూర్తి, హెచ్‌ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపురం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం రామకృష్ణ, వంగలపూడి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దృష్టికి 'పేట' సమస్యలు



**పాయకరావుపేట :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి పాయకరావుపేట నియోజక సమస్యలను తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే వంగలపూడి అనిత తెలిపారు. ఆమె ఫోన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడిని కలిసి నియోజకవర్గం సమస్యలను వివరించినట్లు చెప్పారు. అయితే ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో మరిన్ని యూనిట్లు కేటాయించాలని కోరామన్నారు. ఎస్.రాయవరం మండలంలోని తీరప్రాంతం రేవుపోలవరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, నియోజకవర్గానికి మరిన్ని సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. దీనిపై సీఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వి.అనిత తెలిపారు.

## స్కూల్ బస్సు ఢీకొని బాలికకు తీవ్ర గాయాలు

**ఎస్.రాయవరం(నక్కపల్లి) :** పెదగుమ్ములూరు వద్ద మంగళవారం స్కూల్ బస్సు ఢీకొని అదే గ్రామానికి చెందిన ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని వై.శిరీష (5)కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెదగుమ్ములూరుకు చెందిన వై.శిరీష అడ్డరోడ్డులోని విశ్వశాంతి స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతుంది. సాయంత్రం స్కూల్ విడిచి పెట్టిన తర్వాత ఆటోలో పెదగుమ్ములూరు వెళ్లింది. ఆటో దిగి ఇంటికి వెళుతున్న శిరీషను తిమ్మాపురం ఆదర్శ స్కూల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన బాలికను నక్కపల్లి ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖ ఆస్పత్రికి తరలించారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

### ప్రతి విద్యార్థి ఓటుహక్కు పొందాలి

**మాకవరపాలెం:** అర్హత కలిగిన ప్రతి విద్యార్థి ఓటుహక్కు పొందాలని డిప్యూటీ తహసీల్దార్ కె.ప్రసాదరావు అన్నారు. మంగళవారం అవంతి కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు- మన ఓటు అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

### మద్యం తాగి ఆటోలు నడపవద్దు

**మాకవరపాలెం:** మద్యం తాగి ఆటోలు నడపరాదని ఎస్ఐ.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం తామరం చెరకు కాటా వద్ద ఆటో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోముందు డ్రైవర్‌కు సరిపడే విధంగానే సీటు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు నారాయణరావు పాల్గొన్నారు.

### భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

**గొలుగొండ:** భూసార పరీక్షలతో పంటలుసాగు చేస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చునని వ్యవసాయాధికారి మధుసూదనరావు అన్నారు. మంగళవారం పాతమల్లంపేటలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేస్తే ఆశించినంత దిగుబడులు సాధించగలమన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

**నర్సీపట్నం రూరల్:** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏ సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌డీవో కార్యాలయం ఎదుట డివిజన్ పరిధిలోని పలు మండలాలకు చెందిన వీఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ 36గంటల పాటు దీక్షలను చేపట్టారు. మంగళవారం దీక్షల ముగింపు సందర్భంగా ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.రమేష్ మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనాలు అమలు, రెగ్యులరైజ్ చేయడం, 010 పద్దుపై జీతాలు చెల్లింపు, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇ.సాంబశివరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సముద్రం పాల్గొన్నారు.

# యథేచ్ఛగా కలప అక్రమ రవాణా

❖ దాడుల్లో పట్టుబడుతున్న విలువైన కలప దుంగలు ❖ అయినా ఆగని అక్రమ వ్యాపారం


ఇటీవల పట్టుబడిన కలప దుంగలు (ఫైలు)


కలప రవాణా చేస్తున్న దృశ్యం

**పాయకరావుపేట :** పాయకరావుపేట మండలంలో విలువైన కలప అక్రమ రవాణా, విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పాల్తేరు గ్రామం నుంచి అధికంగా కలప రవాణా జరుగుతుందని తెలిసింది. పాల్తేరు గ్రామంలో విలువైన కలపను అధికారులు పట్టుకోవడమే ఇందుకు నిదర్శనం. జంట పట్టణాలుగా పేరున్న తుని, పాయకరావుపేట పట్టణాల్లో సుమారు పది సా మిల్లులతోపాటు పదుల సంఖ్యలో చెక్కల హోల్‌సేల్, రిటైల్ దుకుణాలున్నాయి. వీటి నిర్వాహకులు తూర్పు, విశాఖ జిల్లాల్లోని ఏజెన్సీలోని అటవీ ప్రాంతం నుంచి రోజూ కలప దుంగలను ఇక్కడి సా మిల్లులకు తరలిస్తుంటాయి. ఈ దుంగలను వివిధ సైజుల్లో కటింగ్‌చేసి విక్రయాలు చేస్తుంటారు. అయితే వీటిలో 50 శాతానికిపైగా అక్రమంగా తరలివచ్చిన కలప అని పలువురు భావిస్తున్నారు. ఈ రెండు పట్టణాలు రెండు జిల్లా సరిహద్దులో ఉండడం వల్ల ఆయా జిల్లా అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ కూడా కొరవడుతుందని పలువురు అన్నారు. ఇక్కడ కొంత మంది సా మిల్లు యాజమానులు కూడా ఒక జిల్లాలో మిల్లు, మరో జిల్లాలో దుకాణాలు ఏర్పాటు చేయడంతో అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహించలేకపోతున్నారు. ఇదే అదునుగా కొందరు ఉద్యోగులు అక్రమాలకు పాల్పడుతూ దాడుల విషయంలో కూడా ఉదాసీనత అవలంబిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో కలప అక్రమ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోందని పలువురు అన్నారు. ఇప్పటికైనా తుని, పాయకరావుపేటల్లో ఉన్న సా మిల్లులు, చెక్కల దుకాణాల్లో అక్రమ విక్రయాలు జరుగుకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - దండుపాళ్యం-2
తులసీ చిత్రమందిర్ - నిన్నుకోరి
పరమేశ్వరి - పటేల్...ఎస్ఐఆర్

## ఇన్‌చార్జి ఎంపీపీగా అనిత

రాంబిల్లి : మండల ఇన్‌చార్జి ఎంపీపీగా కె. అనిత బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు.ఎంపీపీగా మూడేళ్లపాటు ఉన్న లక్ష్మీనాగరత్నం సోమవారం ఆ పదవికి రాజీనామా చేశారు. దీంతో వైస్ ఎంపీపీగా ఉన్న అనితను ఇన్‌చార్జిగా నియమిస్తూ జెడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె బాధ్యతలు చేపట్టనున్నట్టు ఎంపీడీవో నిర్మల తెలిపారు.




పోతురెడ్డిపాలెం జంక్షన్‌లో షెల్టర్ లేక రోడ్డుపైనే నిరీక్షణ

జాతీయ రహదారిలో కానరాని బస్ షెల్టర్లు
కొన్నిచోట్ల గ్రామాలకు దూరంగా షెల్టర్లు
వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు
తలదాచుకునేందుకు చెట్ల కిందకు పరుగులు
తడిచిముద్దవుతున్న పుస్తకాలు

# ఎండైనా...వానైనా.. నిరీక్షణ!



పులపర్తి హైవే జంక్షన్‌లో విద్యార్థులు



ఎస్. రాయవరం మండలం గోకులపాడు జంక్షన్ వద్ద ..



ఉదయం 8.30 గంటల సమయంలో రేగుపాలెం జంక్షన్ వద్ద నిలువ నీడ లేక ఎండలోనే...

ఎలమంచిలి : మండలంలోని జాతీయ రహదారి పరిధిలో ఎక్కడా బస్ షెల్టర్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండైనా ...వానైనా...బస్సుల కోసం రోడ్డుపైనే నిరీక్షిస్తున్నారు. కొన్నిచోట్ల షెల్టర్లు ఉన్నా.. అవి గ్రామాలకు దూరంగా ఉన్నాయి. అక్కడికి వెళ్తే బస్సులు ఆపడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులు ఎండైనా...వానైనా రోడ్డుపైనే ఉంటున్నారు. నిలువ నీడ లేక నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా కాలంలో వారి అవస్థలు వర్ణనాతీతం. చినుకుపడితే తలదాచుకునేందుకు చెట్ల కిందకు, దుకాణాల వద్దకు పరుగు తీస్తున్నారు. దీంతో పుస్తకాలతో పాటు విద్యార్థులు చినుకులకు తడిచిముద్దవుతున్నారు. ఎలమంచిలి నుంచి పాయకరావుపేట వరకు ఉన్న జాతీయ రహదారి పరిధిలోని పలు గ్రామాల్లోనూ గతంలో బస్ షెల్టర్లు ఉండేవి. 15 ఏళ్ల క్రితం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వాటిని తొలగించి, గ్రామాలకు శివారులో నిర్మించారు. ఊర్లకు దూరంగా ఉండడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఒకవేళ ప్రయాణికులు అక్కడికి వెళ్లి ఉన్నా.. బస్సులు ఆపడం లేదు. దీంతో ఇవి ఎందుకూ పనికిరాకపోగా చీకటి కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాల జంక్షన్ల వద్ద ప్రయాణికులు వేచి ఉండేందుకు చిన్న షెల్టరు కూడా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులతో పాఠశాలలు,కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఎలమంచిలి నుంచి పాయకరావుపేట వరకు 40 కిలోమీటర్ల పొడవునా ఐదుమండలాలకు చెందిన వందకు పైగా గ్రామాలు ఉన్నాయి.ఈ గ్రామాల్లో ఏ జంక్షన్‌లోనూ బస్ షెల్టరు లేదు. ఆర్టీసీ సంస్థ కూడా బస్ షెల్టర్లు నిర్మించిన పాపానపోలేదు.కొన్ని జంక్షన్‌లలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి షెల్టర్లు నిర్మించడం కొంత ఊరట కలిగిస్తోంది. అధిక శాతం జంక్షన్‌లలో ప్రయాణికులు, విద్యార్థులు వేచి ఉండేందుకు షెల్టర్ల లేకపోవడంతో వారు పాట్లు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బస్ షెల్టర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రేగుపాలెం సమీపంలో నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్

### వర్షంతో ఇబ్బంది పడుతున్నాం



పులపర్తి జంక్షన్ నుంచి వందలాది మంది ప్రయాణికులతో పాటు విద్యార్థులు నిత్యం ఎలమంచిలి నుంచి పాయకరావుపేట వరకు రాకపోకలు సాగిస్తుంటారు.జంక్షన్‌లో బస్సుల కోసం వేచిఉండేందుకు షెల్టర్ లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం.వర్షంకురిసినా... ఎండ కాసినా... నరకం అను భవిస్తున్నాం

ఆర్. గిరి, పద్మనాభరాజుపేట

### పాలకులు పట్టించుకోవాలి



జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాలు వద్ద ప్రయాణికుల కోసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేసేందుకు పాలకులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి. దాతలను, పరిశ్రమల నిర్వాహకులను భాగస్వాములను చేసి బస్ షెల్టర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

జె. సాయి, పులపర్తి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న కొల్లివానిపాలెం వాసులు

## గెడ్డ ఆక్రమణపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు

అచ్యుతాపురం : భోగాపురం పంచాయతీ పరిధిలోని కొల్లివానికొంపలులో కొందరు గెడ్డను ఆక్రమించి పూడ్చివేస్తున్నారని గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే రమేష్‌బాబుకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం వారు విశాఖలో ఎమ్మెల్యేను కలిశారు. గెడ్డ ఆక్రమణ వల్ల ఏమాత్రం వర్షం పడినా ఆ నీరంతా గ్రామంలోకి వస్తోందని చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తహసీల్దార్‌తో పాటు ఎస్ఐకి ఫోన్ చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, జెడ్‌పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, కూండ్రపు వెంకటరావు, పైల రాము నాయుడు, పైల సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ బల్బులు పంపిణీ

మునగపాక : చూచుకొండలో మంగళవారం సర్పంచ్ పెంట కోట నరసింగరావు చేతుల మీదుగా విని యోగదారులకు ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ ఏఈ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ చూచుకొండలో 812 మందికి ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేసినట్టు తెలిపారు.

## జిప్సంతో చౌడు భూములకు సారం

అచ్యుతాపురం రూరల్: చౌడు భూముల్లో రైతులు జిప్సం వాడడం వల్ల సారం పెరుగుతుందని వ్యవసాయాధికారి రంగాచారి తెలిపారు. కొండకర్ల అందలాపల్లి, ఎం.జగన్నాధపురం గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఎకరాకు 200 కిలోల జిప్సం వేసి రెండు, మూడు సార్లు దుక్కి దున్నిమడులుగా చేసి నీరు పెడితే చౌడు భూమి సారవంతం అవుతుందన్నారు. అలాగే జింక్ సల్ఫేట్ వేయడం వల్ల భూమికి పోషకాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం ఆయన రాయితీపై రైతులకు జింక్ సల్ఫేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సూర్యనారాయణ, అప్పర్ల రైతులు పెంటకోట రమణ అప్పారావు, కర్రి గంగునాయుడు,సియాద్రి బైరాగి, రామునాయుడు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు జింక్ సల్ఫేట్ అందజేస్తున్న ఏఓ రంగాచారి



నారాయణపురంలో యంత్రంతో వరి నాట్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## యాంత్రీకరణతో సాగు లాభదాయకం

రాంబిల్లి : రైతులు పంటల సాగులో యాంత్రీకరణ చేపట్టడం వల్ల అధిక లాభాలు పొందవచ్చునని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజా కుర్రా అన్నారు. మంగళవారం నారాయణపురంలోని రైతు పెంటకోట సూర్యనారాయణ పొలంలో ఆమె యంత్రంతో వరి నాట్లు వేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీల ఖర్చు,శ్రమ తగ్గించుకొని సమయాన్ని ఆదా చేసుకోవడానికి యంత్రాలు వాడకం తప్పనిసరన్నారు. బీసీటీ కేవీకే ఆధ్వర్యంలో ఈ ఏడాది ఆరు గ్రామాల్లోని 24 మంది రైతులకు చెందిన 120 ఎకరాల్లో బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతుల భాగస్వామ్యంతో యంత్రంతో వరి నాట్లు వేస్తున్నట్టు తెలిపారు. నాట్లు వేయడానికి ఎకరాకి రూ.3,300 నుంచి రూ.3,500 వరకు ఖర్చవుతుందని చెప్పారు.అనంతరం ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మోహ్, ఎలమంచిలి సహాయ వ్యవసాయ సంచాలకుడు మాలకొండయ్య, ఏఓ గాయత్రి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వాన ప్రసాద్‌రావు, శ్రీకాంత్ గౌడ, నాగేంద్రప్రసాద్ రైతులకు పలు సూచనలు చేశారు.

## పింఛన్ కష్టాలు

అచ్యుతాపురం రూరల్ : ప్రతి నెల 1వ తేదీ వచ్చిందంటే అన్ని పంచాయతీ కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి. ఒక్కోసారి వేలి ముద్రపడక...సర్వర్ ఇబ్బంది వల్ల పింఛన్‌దారులకు పడిగాపులు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రతి నెలా వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, వికలాంగులకు రూ.1500 చొప్పున పింఛన్ అందజేస్తుంది. దీని కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు వృద్ధులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిసార్లుమధ్యాహ్నం భోజనం కూడా మానుకుని వేచి ఉంటున్నారు. మంగళవారం చోడపల్లి పంచాయతీలో ఇదే పరిస్థితి కనిపించింది. సర్వర్ ఇబ్బంది వల్ల ఇక్కడ పింఛన్ల పంపిణీ సక్రమంగా జర గలేదు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పంచాయతీకార్యాలయం వద్ద వృద్ధులు పడిగాపులు కాశారు.



చోడపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్‌దారులు

## 5న అనకాపల్లి మండల సమావేశం

**అనకాపల్లి రూరల్ :** అనకాపల్లి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల ఐదో తేదీ శనివారం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీవో పీవీ రమణ తెలిపారు. ఉదయం 10 గంట లకు ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

### సినిమా గైడ్

వెంకటేశ్వర- నిన్నుకోరి
శ్రీసత్య - దిగ్బంధన
రాజా - వాసుకి
షిర్డీసాయి - దువ్వాడ జగన్నాథం (డీజే)
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : గౌతమ్‌నంద
శ్రీసత్యనారాయణ స్క్రీన్ 2 : గౌతమ్‌నంద

# ఉపాధి కల్పనకు ప్రభుత్వాలు కృషి

## బీజేపీ, టీడీపీ సత్కార సభలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ మాధవ్

**కశింకోట :** యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషిచేస్తున్నాయని ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అన్నారు. కశింకోట కోదండ సీతారామాలయం ఆవరణలో మంగళవారం రాత్రి బీజేపీ, టీడీపీలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. విశాఖ పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు కృషిచేయనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్‌ను కల్పించేందుకు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబునాయుడు విశేష కృషి చేశారన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలుపొందడానికి బీజేపీతో పాటు టీడీపీ కేడర్ కూడా కృషి చేసిందన్నారు. కశింకోటలో కల్యాణ మండపం నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేసేందుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ పొత్తుతో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మాధవ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఆలిండియా డైరెక్టర్ పొన్నగంటి అప్పారావు, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, మాజీ ఎంపీపీ పెంటకోట సుబ్బలక్ష్మి, మండల బీజేపీ నాయకులు ఎం.ఎం.నాయుడు, ఎం.చిరంజీవి, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, శిష్ట్ల అప్పారావు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కశింకోటలో ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యే పీలాను సత్కరిస్తున్న దృశ్యం

### నూకాంబికను దర్శించుకున్న మాధవ్

**అనకాపల్లి టౌన్ :** నూకాంబిక అమ్మవారిని మంగళవారం సాయంత్రం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ మాధవ్ దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## బాలికల విద్యను అందరూ ప్రోత్సహించాలి




**కశింకోట :** బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని, బాలికల విద్యను అంతా ప్రోత్సహించాలని అమీన్‌సాహెబ్‌పేట హైస్కూల్ హెచ్ఎం వైవీ రమణ కోరారు. ఈ పాఠశాలలో మంగళవారం సంఘ మిత్ర సేవా సంస్థ, రెడ్‌అలర్ట్ పై చాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సేఫ్ విలేజ్ కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం బాలికలు, మహిళల హక్కులు తెలిపే పుస్తకాలను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్‌పై సబ్సిడీ తొలగింపు అన్యాయం

**అనకాపల్లి టౌన్ :** వంట గ్యాస్‌పై సబ్సిడీని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం తగదని సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎ.బాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. ఆ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. విదేశీ బహుళజాతి కంపెనీలకు, కార్పొరేట్ సంస్థలకు ఏటా కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ జాతి సంపదను కట్టబెడుతోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వంట గ్యాస్ విషయంలో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని సబ్సిడీని కొనసాగించాలని కోరారు.

## తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ



**కొత్తూరు :** సంపతిపురం, టి.వెంకుపాలెం, కృష్ణాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ర్యాలీలు జరిపారు. కొత్తూరు సెక్టార్ సూపర్‌వైజర్ శ్యామలా కుమారి, సంపతిపురం అంగన్‌వాడీ కార్యకర్త జి.శాంతికుమారి, కృష్ణాపురం అంగన్‌వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 4న 'షాపు ఎంప్లాయీస్' వజ్రోత్సవాలు

**అనకాపల్లి టౌన్ :** ది అనకాపల్లి షాపు ఎంప్లాయీస్ యూనియన్ వజ్రోత్సవాలు ఈ నెల నాలుగు నుంచి ఆరో తేదీ వరకు జరగనున్నాయి. ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో జరగనున్న ఈ వేడుకలను తొలిరోజు వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ ప్రారంభించనున్నారు. ఐదో తేదీన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కార్మికశాఖ జాయింట్ కమిషనర్ వరహాలరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.నరసింగరావులు హాజరుకానున్నారు. ఆరో తేదీన జరిగే ముగింపోత్సవాలకు కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆయనతో పాటు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీధర్, వర్తక సంఘం ప్రతినిధులు పాల్గొంటారు.

## ఎంజీహెచ్ స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎంగా సత్యనారాయణ

**అనకాపల్లి టౌన్ :** జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడుగా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు కేవీఎన్ సత్యనారాయణ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ హెచ్ఎంగా పనిచేసి దయానిధి గత వారంలో అనారోగ్యం కారణంగా మృతి చెందారు. దీంతో సత్యనారాయణకు అధికారులు బాధ్యతలు అప్పగించారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం



మరిడిమాంబ ఆలయంలో మంగళగౌరీ వ్రతాన్ని చేపడుతున్న మహిళలు

**నెహ్రూచౌక్ :** విజయరామరాజుపేట మరిడిమాంబ ఆలయంలో మంగళవారం మంగళగౌరీ వ్రతాన్ని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ ప్రధానార్చకుడు శేషస్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విడతలవారీగా జరిగిన ఈ పూజల్లో సుమారు 200 మంది వరకు మహిళలు పాల్గొన్నారు.

### దత్తక్షేత్రంలో ముగిసిన కుంకుమార్చన

**అనకాపల్లి రూరల్ :** సిరసపల్లి జాతీయ రహదారి పక్కనగల చింతామణి గణపతి దత్తక్షేత్రంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న కుంకుమార్చనలు, లలితా సహస్రనామాలు మంగళవారంతో ముగిశాయి. శ్రావణ మాసం సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**కశింకోట :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐ టీయూసీ జిల్లా అధ్యక్షుడు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. సంత బయలులో మంగళవారం జరిగిన మండల తాపీమేస్త్రీల సంఘ సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ బోర్డు నుంచి తగిన నిధులు కేటాయించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, బీమా కాలపరిమితి ముగిసిన కార్మికులకు లక్ష రూపాయలు చెల్లించాలని కోరారు. తాపీమేస్త్రీల సంఘం ప్రతినిధులు రవ్వా మల్లేష్, గోకువాడ అప్పలనాయుడు, శంకరావు, రాము, సత్తిబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం పంపిణీ



**గవరపాలెం :** అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం అన్న అమృత హస్తంలో భాగంగా సరకులు పంపిణీ చేశారు. సంతబయలు వద్ద గల 52వ అంగన్‌వాడీ కేంద్రంలో బియ్యం, పప్పు, నూనె తదితర నిత్యావసర వస్తువులను తల్లులకు అందజేశారు. మంగళవారం నుంచి అమలయ్యే బాలామృతం పథకంలో భాగంగా పిల్లలకు కోడిగుడ్లు, పాలు, భోజనం అందించారు. అంగన్‌వాడీ టీచర్ రూపలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# క్వారీ, క్రషర్ కార్మికుల వేతనాలు పెంచాలి

**తుమ్మపాల :** పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా క్వారీ, క్రషర్ కార్మికుల వేతనాలను 50 శాతం పెంచాలని క్వారీ, క్రషర్ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని బవులవాడ క్రిడ్స్ కాలనీలో గల సంఘం కార్యాలయం మంగళవారం జిల్లా క్వారీ, క్రషర్ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదిస్తున్న పన్నుల విధానం, గుత్త కంపెనీల విధానాలను ఖండించారు. అలాగే ఎనిమిదో వేతన ఒప్పందం ముగుస్తుండడంతో వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. తొమ్మిదో వేతన ఒప్పందాన్ని సాధించుకునేందుకు కార్మికులు సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి గడ్డి సూర్యారావు, క్రిడ్స్ సంఘ నాయకులు తూరుబిల్లి రమణ, ఎన్.సీతారాం, సహాయ కార్యదర్శి బి.పెంటారావులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న క్వారీ, క్రషర్ కార్మికులు

## 'వ్యాక్సిన్ వేయడంలో గ్రామీణ వైద్యులు పాల్గొనాలి'

**అనకాపల్లి :** తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొనాలని లోటస్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. వివేకానంద హాల్‌లో మంగళవారం జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో గ్రామీణ వైద్యులు భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న తరుణంలో రోగులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ కార్యదర్శి జంగం జోషి, ఆర్.సూర్యనారాయణ, ఐ.గోపీ, ప్రసాదరావు, వాసు, కాకి అరుణకుమారి, శ్రీకాంత్, రమణాజీ తదితరులు పాల్గొన్నారు.



కాలువల్లో పూడిక తొలగిస్తున్న కార్మికులు

## కాలువల్లో పూడిక తొలగింపు

**గూడెంకొత్తవీధి:** మండల కేంద్రంలో మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను ప్రత్యేక కార్యక్రమం ద్వారా తొలగిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని పలు కాలువల్లో మంగళవారం పూడికను తొలగించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, పంచాయతీలో మురికి కాలువలకు జియోట్యాగింగ్ చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రత్యేక కార్యక్రమం ద్వారా కార్మికులను ఏర్పాటు చేసి అన్ని కాలువలను పరిశుభ్రం చేయిస్తున్నామన్నారు. స్థానిక ప్రజలు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే చెత్తను వేయాలని ఆయన సూచించారు.

## సరిహద్దు గ్రామాల్లో విస్తృతంగా పోలీసు తనిఖీలు

**సీలేరు:** మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాలను సరిహద్దులో ఘనంగా జరుపుతుండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎటువంటి విధ్వంసక సంఘటనలు జరగకుండా ముందస్తుగానే ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లోని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్ బలగాలతో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా పేరొందిన సప్పర్ల, గాలికొండ, అమ్మవారిధారకొండ, పాతకోట, గుర్తేడు తదితర ప్రాంతాలకు గ్రేహౌండ్స్ బలగాలను మోహరించి మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాలను నిర్వీర్యం చేయడానికి జల్లెడ పడుతున్నారు. ఇందులో భాగంగా తనిఖీలను విస్తృతం చేశారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చే గిరిజనులను మావోయిస్టు వారోత్సవాల గురించి ఆరా తీస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దీంతో ఏవోబీలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

## 26 పంచాయతీల్లో ఘన వ్యర్థ సంపద కేంద్రాలు

**కొయ్యూరు:** మండలంలోని 26 పంచాయతీల్లో ఘన వ్యర్థ సంపద కేంద్రాల ఏర్పాటుకు అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదికలు పంపామని ఎంపీడీవో ఇమ్మానుయేలు తెలిపారు. ప్రతీ పంరాయతీ కేంద్రంలో ఈ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు ముమ్మరం చేశామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రెవెన్యూ శాఖ ఆయ పంచాయతీ కేంద్రాల్లో స్థల కేటాయింపు జరిపిందన్నారు. ఉపాది పథకంలో నిర్వహించే కాఫీ ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

# దీపం కనెక్షన్ల పంపిణీ వేగవంతం చేయండి

### అధికారులకు జేసీ సృజన ఆదేశం

**పాడేరు:** ఏజెన్సీలో దీపం కనెక్షన్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సృజన అధికారులకు ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో దీపం కనెక్షన్ల పంపిణీపై మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏజెన్సీలో యుద్ధప్రాతిపదికన దీపం గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా 67 వేల 988 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 57 వేల 781 దరఖాస్తుదారులు మాత్రమే అర్హులన్నారు. రానున్న రెండు నెలల్లో మొత్తం లబ్ధిదారులకు దీపం గ్యాస్ కనెక్షన్లను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి దీపం గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారుడికి కచ్చితంగా బ్యాంకు అకౌంట్ ఉండాలని జేసీ స్పష్టం చేశారు. రెవెన్యూ పరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తహసీల్దార్లు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రధానంగా భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో డి.వేణుగోపాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తిరుమలాదేవీ, ఏజెన్సీలోని 11 మండలాల తహసీల్దార్లు, జీసీసీ అధికారులు పాల్గొన్నారు





సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సృజన.. పాల్గొన్న రెవెన్యూ, జీసీసీ అధికారులు

# 'ఆదివాసీ ఆరోగ్యం'తో విద్యార్థులకు మెరుగైన వైద్యం

### ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

**పాడేరు:** ఏజెన్సీలో ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందుతుందని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో మంగళవారం 'ఆదివాసీ ఆరోగ్యం' అనే వెబ్‌సైట్‌ను మంగళవారం పీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీలో గిరిజన విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఆదివాసీ ఆరోగ్యం అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వాటి వివరాలను 'ఆదివాసీ ఆరోగ్యం' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. దీంతో ప్రతి విద్యార్థి ఆరోగ్య స్థితిగతులపై అందరికీ సమాచారం ఉంటుందన్నారు. ఫలితంగా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించే అవకాశం లభిస్తుందని పీవో పేర్కొన్నారు. అలాగే గిరిజన సంక్షేమ విద్యా శాఖ, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. 'ఆదివాసీ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ఎలా అమలు చేయాలి.. ఈ క్రమంలో ఏ శాఖ అధికారుల పాత్ర ఏమిటి? అనే అంశాలను గిరిజన సంక్షేమ శాఖ సీనియర్ స్టేట్ కోఆర్డినేటర్ మూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు విజయకుమార్, ఏడీఎంహెచ్‌వో పార్థసారథి, ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జి మోహనరావు, ఏజెన్సీ ప్రాంత గిరిజన సంక్షేమ విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో రవి పట్టన్‌శెట్టి... హాజరైన విద్య, వైద్య శాఖ అధికారులు, ఉద్యోగులు

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

**పాడేరు:** ప్రభుత్వం వివిధ వర్గాల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని అరకులోయ ఎమ్మెల్యే కిడారి సరేశ్వరరావు సూచించారు. పాడేరులోని తన క్యాంప్ కార్యాలయంలో ముంచంగిపుట్టు మండలానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిడారి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. అలాగే మండలంలో ఎటువంటి సమస్య ఉన్నా, తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. పాడేరు నుంచి ముంచంగిపుట్టుకు ఉన్న రహదారిని పూర్తిగా విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. అలాగే పార్టీ, ప్రజల కోసం పని చేసే వారికి ఎప్పుడు చక్కని గుర్తింపు ఉంటుందని చెప్పారు.

అలాగే మండలంలో అన్ని ప్రాంతాల్లో సీసీ రహదారులు, తారు రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు మాట్లాడుతూ, ఏజెన్సీలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లాలని కిడారి కోరారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలన్నారు. తద్వారా మన్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, జిల్లా కమిటీ ప్రతినిధులు ఎ.తిరుపతిరావు, ఎన్.శంకర్, పద్మ, సర్పంచ్‌లు పరశురాం, లక్ష్మణ్, రుక్మంగధర్, వెంకటరావు, మజ్జి, సీతారాం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే కిడారి

## అన్ని గ్రూపులకు అధ్యాపకులు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి

**అరకు రూరల్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని గ్రూపులకు అవసరమైన అధ్యాపకులు ఉన్నారని ప్రిన్సిపాల్ కె.పద్మావతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన అధ్యాపకులు ఉన్నారని, క్రమంగా విద్యార్థులు కళాశాలలో జరిగే తరగతులకు విధిగా హాజరుకావాలన్నారు. అన్ని గ్రూపులకు విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉన్నారని, ప్రస్తుతం 758 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. కళాశాలలో తనతో పాటు ఐదుగురు రెగ్యులర్ అధ్యాపకులు ఉన్నారన్నారు. అలాగే కాంట్రాక్టు పద్ధతిన ఎకనామిక్స్, పొలిటిక్స్, మ్యాథ్స్, హిస్టరీ, కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులకు ఉన్నారని, విద్యార్థులు కొన్ని గ్రూపులకు ఎక్కువ మంది ఉన్న కారణంగా మరో నలుగురు అధ్యాపకులను గెస్ట్ లెక్చరర్స్ కింద నియమించామన్నారు. కామర్స్, ఫిజిక్స్, బోటనీ సబ్జెక్టులకు గెస్టు అధ్యాపకులను నియమించామన్నారు. ఈ సమావేశంలో కళాశాల సీఈసీ సభ్యుడు, వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు రాజారావు పాల్గొన్నారు.

# పారిశుధ్యం నిర్వహణలో ఇన్‌స్ట్రక్టర్లదే కీలకపాత్ర

## ఎస్‌డబ్ల్యూపీసీ జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి

**చీడికాడ:** గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణలో ఇన్‌స్ట్రక్టర్లదే కీలకపాత్ర అని సాలిడ్‌వేస్ట్ ప్రోసెసింగ్ కేంద్రం జిల్లాకోఆర్డినేటర్ నాగలక్ష్మి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం బాడుగుబూడి గ్రామం నుంచి విశాఖ జిల్లా గొలుగొండ, మునగపాక మండలం నాగులాపల్లి, చీడికాడ గ్రామ పంచాయతీలకు చెందిన ఇన్‌స్ట్రక్టర్లుకు గ్రామ పారిశుధ్యంపై రెండు రోజులు శిక్షణ చీడికాడ రాష్ట్ర రిసోర్సు కేంద్రంలో మంగళవారం ప్రారంభమైంది. ఈశిక్షణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇళ్ల వద్ద వున్న చెత్తను ఏవిధంగా వేరు చేసి తడి, పొడి చెత్తలను వేయాలి అన్న విషయాలను ప్రతీ రోజు గ్రామస్థులకు వివరించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ చెత్త సేకరణలో ఎదురయ్యే ఇబ్బందులు ఏ విధంగా ఉంటాయో తెలియజేశారు. ఇంట్లో ఉన్న చెత్తను ఏవిధంగా వేయాలో గ్రామస్థులకు పూర్తిగా అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. వీటితో పాటు ప్లాస్టిక్, గ్లాసులు, సంచుల వల్ల వచ్చే నష్టాల కోసం గ్రామస్థులకు వివరిస్తూ ప్రతీ షాపు యజమానికి వివరించాలన్నారు. ఇంటి చుట్టూ మురుగు నిల్వలు ఉండడం వల్ల వచ్చే నష్టాల కోసం వివరించాలన్నారు. వర్మీకంపోస్టు తయారీ చేసే విధానాన్ని వివరించారు. గ్రామస్థులు పూర్తి స్థాయిలో చైతన్యవంతులు అయ్యేవరకూ ఇన్‌స్ట్రక్టర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. శిక్షణలో డీఆర్పీలు వి.ప్రసాద్, మూర్తి, ఉపసర్పంచ్ యర్రా అప్పారావు, టెక్నికల్ జిల్లా కోఆర్డినేటర్ అర్జున్, పంచాయతీ కార్యదర్శి జి.సత్యప్రసాద్, గ్రామ పంచాయతీ రిపోర్టర్ సిరికి దేముడునాయుడు తదితరులు పాల్గొన్నారు.




శిక్షణలో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూపీసీ జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి,శిక్షణకు హాజరైన ఇన్‌స్ట్రక్టర్లు

## వర్షంతో రైతుల ఆనందం



చీడికాడలో వర్షం కురుస్తున్న దృశ్యం

**చీడికాడ:** చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది.. దీంతో ఎండిపోతున్న వరి ఆకుమడులకు, చెరకు కార్సి, ఉడుపుతోటలకు ఊపిరిపోసినట్టయ్యిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జి.కొత్తపల్లి వద్ద ఆర్టీసీ బస్సు నిలిపివేత



జి.కొత్తపల్లి వద్ద బస్సును నిలిపివేసిన విద్యార్థులు

**చీడికాడ:** ఆర్టీసీ బస్సుల రవాణాలో సమయపాలన పాటించలేదని మండలంలోని జి.కొత్తపల్లి జంక్షన్‌లో పలువురు విద్యార్థులు అనకాపల్లి నుంచి మంచాల వస్తున్న ఆర్టీసీ బస్సుకి ముందు అడ్డంగా కూర్చొని నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం బస్సుని కొంతసేపు నిలిపివేసిన విద్యార్థులు మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వేళలో రవాణాలో సమయపాలన పాటించడంలేదన్నారు.ఆర్టీసీ కండక్టర్ ఆర్టీసీ డీఎంకి ఫోన్ చేసి విద్యార్థులతో మాట్లాడించారు. దీంతో విద్యార్థులు శాంతించి విడిచిపెట్టారు.

## విద్యార్థులకు యూనీఫారాలు అందించాలి

**చీడికాడ:** ప్రభుత్వం నుంచి వచ్చిన యూనీఫారాలు విద్యార్థులకు అందించాలని ఎంఈవో కె.గంగరాజు కోరారు. 2016-17కి సంబంధించి పాఠశాలలకు ఇచ్చిన యూనీఫారాలను మంగళవారం ఎంఈవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో చేతుల మీదుగా అందజేశారు. కోనాం బాలికల రెసిడెన్సియల్ మినహాయించి అన్ని పాఠశాలలకు యూనిఫారాలు వచ్చాయన్నారు. వీటిని వెంటనే ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్‌ల చేతుల మీదుగా అందించాలని ఆదేశించారు.

## నేడు జిల్లా కలెక్టర్ పర్యటన

**కె.కోటపాడు:** మండలంలోని ఆర్లి, కింతాడ గ్రామాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పర్యటించ నున్నారని ఎంపీడీవో ఆర్.పూర్ణిమాదేవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్లి స్టీల్ ప్లాంట్ భూముల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తారన్నారు. కింతాడలో ఎన్‌ఆర్ ఈజీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరశీలిస్తారని చెప్పారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**కె.కోటపాడు:** మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బి.ఎ.రాణి హెచ్చరించారు. మంగళవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో గతంలో మద్యం బెల్ట్‌షాపులు నిర్వహించిన నిర్వాహకులపై భవిష్యత్తులో బెల్ట్‌షాపులు నిర్వహించకుండా ఎస్‌ఐ డి.రాము ముందస్తుగా 33 మందిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేయించారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు పెట్టినా, రహస్యంగా ఇళ్ల వద్ద మద్యం అమ్మకాలు చేసినా చర్యలు తప్పవన్నారు.

## శిశు మరణాలు తగ్గించేందుకే ఎంఆర్ వ్యాక్సిన్

**చీడికాడ:** శిశుమరణాలు తగ్గించేందుకే మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చీడికాడ ఎంపీపీ కుచ్చు కళావతి అన్నారు. మండలంలోని పెదగోగాడ పీహెచ్‌సీ పరిధిలోగల జి.కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఎంపీపీ చేతుల మీదుగా మొదటి వ్యాక్సిన్ వేయించగా, చీడికాడ పీహెచ్‌సీ పరిధిలో చీడికాడ హైస్కూల్‌లో మొదటి వ్యాక్సిన్ గ్రామ ఉపసర్పంచ్ యర్రా అప్పారావు ప్రారంభించారు. పెదగోగాడ పీహెచ్‌సీ పరిధిలో నాలుగు గ్రామాల్లో 514మందికి టీకాలు వేశామని వైద్యాధికారి బి.అరుణకుమారి తెలిపారు. కొల్లి సూరినాయుడు, చీడికాడ హైస్కూల్ హెచ్‌ఎం ఎన్.జయలక్ష్మి, ఎల్‌టీ ఆర్‌ఎ.నాయుడు, పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కె.కోటపాడు:** తల్లిపాలతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.వి.వి.రత్నం అన్నారు. మంగళవారం కోటపాడులో అంగన్వాడీ కేంద్రం-4లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించి బాలింతలు, గర్భిణులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాల వయస్సు వరకూ పిల్లలకు తల్లిపాలే ఇవ్వాలన్నారు. తల్లిపాలే పిల్లలకు శ్రేష్టకరమన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈనెల2వ తేదీన తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై అంగన్వాడీలు గృహసందర్శన, 3వతేదీన కేంద్రాల వద్ద డబ్బాపాలు వద్దు తల్లిపాలే ముద్దుపై బాలింతలకు అవగాహన, 4న ఉద్యోగాలకు, ఇతర పనులకు వెళ్లే తల్లులు పిల్లలకు ఏవిధంగా తల్లిపాలను ఇవ్వాలనే అంశంపై కేంద్రాల వద్ద అవగాహన, 5న ప్రాజెక్ట్ స్థాయిలో ఐఎంఆర్, ఎంఎంఆర్ ఎలా తగ్గించాలి, తల్లిపాలను ఎలా ఇవ్వాలనే అంశంపై అవగాహన, 6న పోషకాహారపు ఎగ్జిబిషన్, 7న జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కోటపాడులో ర్యాలీ చేస్తున్న బాలింతలు, అంగన్వాడీలు

# తిలక్ ఆశయ సాధనకు కృషిచేయాలి

**చీడికాడ:** బాలగంగాధర్ తిలక్‌ని అందరూ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని చైతన్యశ్రీ విద్యాలయం కరస్పాండెంట్ ఎన్.రమణబాబు అన్నారు. బాలగంగాధర్‌తిలక్ 97వ వర్ధంతిని పురష్కరించుకొని విద్యాలయంలో బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన బోధనలకు విద్యార్థులే కాకుండా దేశ ప్రజలందరికీ చేరాలనే ఉద్దేశ్యంతో కేసరి అనే దినపత్రికను స్థాపించి తద్వారా సామాన్యులకు అందుబాటులో అర్థమయ్యే రీతిలో రచనలు చేసేవారన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలాంటి మహానుబావుల జీవిత చరిత్ర చదివి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

# సహకార సంఘాల రైతుల రుణాలపై ప్రత్యేక దృష్టి

**మాడుగుల రూరల్:** సహకార సంఘాల రైతులకు రుణాలు ఇచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని డీసీసీబీ సీఈవో డి.వి.వర్మ అన్నారు.

మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక కోపరేటివ్ బ్యాంకు వద్ద మండలంలోని సహకార సంఘాల అధ్య క్షులు, సీఈవోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీసీసీబీ సీఈవో వర్మ మాట్లాడుతూ సహకార సంఘాల రైతులకు సంఘాల ద్వారా రుణాలు ఇచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. బ్యాంకు మేనేజర్ పూర్ణచంద్రరావు, మండల కోపరేటివ్ సొసైటీల అధ్యక్షులు, సీఈవోలు పాల్గొన్నారు.

## భూ వివాదంలో తమ్ముడిపై అన్నదాడి

**మాడుగుల రూరల్ :** భూ వివాదంలో తమ్ముడిపై అన్న దాడి చేయడంతో తమ్ముడికి గాయాలయ్యాయి. ఏఎస్‌ఐ ఎస్. నాగరాజు తెలిపిన వివరాల మేరకు కేజేపురం గ్రామానికి చెందిన ఆళ్ల శివకుమార్, సంతోష్‌కుమార్ అన్నదమ్ములు. రెండేళ్ల క్రితం వారి తండ్రి ఆళ్ల నూకరాజు మృతి చెందారు. తండ్రికి చెందిన ఎనిమిది ఎకరాలు సాగు భూమి విషయమై అన్నదమ్ములు మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం సంతోష్‌కుమార్, శివకుమార్ భూ విషయమై వాదనకు దిగారు. ఈ మేరకు శివకుమార్ పక్కనున్న కర్రతో సంతోష్‌కుమార్ తలపైకొట్టడంతో గాయమైంది.

# పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఎంఆర్ వ్యాక్సిన్

### ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు

**చోడవరంటౌన్:** పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌ను ప్రతీ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాల్లో వేస్తారని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు అన్నారు. పట్టణంలోని కొత్తూరు జంక్షన్‌లో గల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ ఈనెల 15 వరకు టీకాలు వేస్తారన్నారు. మిగిలిన వారికి వైద్య ఆరోగ్య బృందాలు ఈనెలాఖరు వరకూ ఇంటింటికీ వెళ్లి టీకాలు వేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం అటవీశాఖ ఫారెస్ట్ రేంజర్ రామ్‌నరేష్ బర్లంగి, ఎంఈవో పి.అచ్యుతరావు, దేవరపల్లి వెంకట అప్పారావు, సీహెచ్‌సీ వైద్యులు జోత్స్న, చిన్నపిల్లల వైద్య నిపుణులు రేబాక బంగారుకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, ముడుసు గోవింద, మాదిరెడ్డి జోగినాయుడు, సకలా సూరిబాబు, పైడిరాజు, బొబ్బిలి ఈశ్వరరావు, రమణ మాష్టారు, తదితరులు పాల్గొన్నారు. మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు, చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్‌నరేష్ బర్లంగి తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

## ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి విద్యార్థి వేయించుకోవాలి



రావికమతం జడ్పీ హైస్కూల్‌లో ఎంపీపీ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

**రావికమతం:** మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులంతా వేయించుకోవాలని ఎంపీపీ దంగేటి రామకృష్ణ కోరారు. మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం ఆయన మీజిల్స్, రూబెల్లా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు, బుద్ధిమాంద్యం, గుండె జబ్బులు, తదితర వ్యాధుల నుంచి విద్యార్థులకు రక్షణకు మిజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను కనుగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి పి.వాసవి, సీహెచ్‌వో మోహన్‌రావు, హెచ్ఎం చిరంజీవి ఆచార్యులు, ఉపసర్పంచ్ గెంజి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బంటు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## 1,727 మందికి వ్యాక్సిన్

**రోలుగుంట:** మండలంలో మంగళవారం 1,727 మందికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించామని వైద్యాధికారిణి మౌనిక తెలిపారు. మంగళవారం మండలంలోని బుచ్చెంపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో బుచ్చెంపేట గ్రామంలో మీజిల్స్-రూబెల్లా టీకా కార్యక్రమాన్ని సర్పంచ్ చీపురుపల్లి సావిత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం మూడు పాఠశాలల్లో 538 మంది చిన్నారులకు టీకాలను వేశారన్నారు. రోలుగుంట ఆరోగ్య కేంద్రం పరిధిలో తొమ్మిది బృందాల ఆధ్వర్యంలో కొమరవోలు, రోలుగుంట గ్రామాల్లో 1,189 మంది పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేసినట్టు వైద్యాధికారిణి పి.విజయకుమారి తెలిపారు.



కార్యక్రమంను ప్రారంభిస్తున్న సర్పంచ్

## పిల్లలకు తప్పనిసరి

**బుచ్చెయ్యపేట:** ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు కోరారు. మంగళవారం ఆయన వడ్డాది జడ్పీ హైస్కూల్‌లో టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో వడ్డాది పీహెచ్‌సీ వైద్యాధికారి కెఎం.నాయుడు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మంచాల గోవింద, స్కూల్ హెచ్ఎం బి.త్రినాథ్‌రావు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, తలారి శంకరరావు, చింతల బుజ్జి, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



వడ్డాది జడ్పీ స్కూల్‌లో విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది



# అధ్వానంగా బుచ్చెయ్యపేట ప్రధాన రహదారి

**బుచ్చెయ్యపేట:** చిన్నపాటి వర్షానికే బుచ్చెయ్యపేట ప్రధాన రహదారి బురదమయంగా మారుతోంది. ప్రధాన రహదారిని కొంత మేరకు సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా నాలుగు నెలల క్రితం గ్రావెల్ వేశారు. ఈ రహదారి ఇరుకుగా ఉండడంతో అవసరమైతే రోడ్డు పక్కనున్న భవనాలను కూల్చి రోడ్డును వెడల్పు చేసి మొత్తం సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక టీడీపీ నాయకులు చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజును కోరారు. ఇందుకు స్పందించిన ఆయన ఆదేశగా అంచనాలు రూపొందించాల్సిందిగా మండల ఇంజనీర్ జగన్నాథాన్ని ఆదేశించారు. ఇందుకు రూ.40 లక్షల వ్యయం కాగలదని జగన్నాథం అంచనాలు తయారు చేశారు. పంచాయతీ నుంచి రూ.10 లక్షలు కట్టడానికి సర్పంచ్ సుంకర సత్యనారాయణ సంసిద్ధత వ్యక్తం చేశారు. మిగిలిన నిధులు ఎమ్మెల్యే రాజు మంజూరు చేస్తారని ఆపార్టీ స్థానిక నాయకులు డొంకిన అప్పలనాయుడు, సుంకర సూరిబాబులు తెలిపారు. దీంతో ప్రధాన రహదారి సీసీ రోడ్డుగా అభివృద్ధి చెందగలదని స్థానికులు ఆశించారు. మూడు నెలలు గడుస్తున్నా ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చకపోవడంతో వేసిన గ్రావెల్ వర్షాలకు కొట్టుకుపోయి రోడ్డంతా బురదమయంగా మారడంతో స్థానికులతో పాటు మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే స్పందించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నగదు రహిత లావాదేవీలపై డ్రా

### గెలుపొందిన వినియోగదారులకు సెల్‌ఫోన్ల పంపిణీ

**రావికమతం:** నగదు రహిత లావాదేవీలు నిర్వహించిన వినియోగదారుల్లో డ్రాలో గెలుపొందిన 15 మందికి ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు మంగళవారం సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నల్లధనాన్ని అరికట్టడానికి ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని సూచించిన విషయం తెలిసిందే. ఈమేరకు మండలంలోగల 51 రేషన్ డిపోల్లో వినియోగదారులు నగదు రహిత లావాదేవీలు ద్వారా నిత్యవసర సరుకులు విడిపించుకున్నారన్నారు. ప్రభుత్వ హామీ మేరకు వీరిలో నుంచి డ్రా తీసి సెల్‌ఫోన్లు బహుమతిగా అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంగేటి రామకృష్ణ, టీడీపీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, ఉపసర్పంచ్ గెంజి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బంటు శ్రీను, సీఎస్‌డీటీ వాసు పాల్గొన్నారు.



వినియోగదారులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

# బదిలీపై వెళుతున్న టీచర్లకు ఘన సన్మానం

**చోడవరం రూరల్:** మండలంలోని వెంకన్నపాలెంలోగల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ముగ్గురు ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సత్కరించారు. సర్పంచ్ మొల్లి సోమునాయుడు అధ్యక్షతన బదిలీపై వెళుతున్న బి.అనూరాధ, ఎంపి.నాయుడు, కె.వరలక్ష్మి, ఉపాధ్యాయులను శాలువ, పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిల్లల గోవింద, ఉపసర్పంచ్ కేదారిశెట్టి గుప్తా, మొల్లి బంగారునాయుడు, బూర వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎం.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సర్పంచ్

## పింఛన్‌దారుల సంఘం బలంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న పింఛన్‌దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు డీడీ ప్రసాదరావు

**మాకవరపాలెం:** మండల పింఛన్‌దారుల సంఘం బలంగా ఉంటేనే రాష్ట్ర సంఘం బలంగా ఉంటుందని పింఛన్‌దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు డీడీ ప్రసాద్ రావు తెలిపారు. సంఘం 12వ వార్షికోత్సవం సందర్భంగా తామరం రంగరాజు ఇంటి వద్ద మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసిన వారు తప్పనిసరిగా పింఛన్‌దారుల సంఘంలో చేరాలన్నారు. పింఛనదారులకు రావలసిన 10 నెలలు డీఏ బకాయిలను విడుదల చేయాలన్నారు. అలాగే 70 సంవత్సరాలు నిండిన పింఛన్‌దారులకు రావలసిన 15 శాతం పెరిగిన నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్‌దారుల సంఘం మండల అధ్యక్షుడు రామారావు, మండల కార్యదర్శి రంగరాజు, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**నర్సీపట్నం రూరల్:** మండలంలోని ధర్మసాగరం యూపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీ అయిన ఫాజియా అహ్మద్, ఎస్.సుబ్రహ్మణ్యం, ఎంఏ సరోజినిలను ఎంపీపీ సుకల రమణమ్మ, హెచ్‌ఎం రామకృష్ణారావుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణమ్మ మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద సుకల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షుడి శివరామకృష్ణ



యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న మొల్లి శివరామకృష్ణ

**మాకవరపాలెం:** నర్సీపట్నం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడిగా రాచపల్లి గ్రామానికి చెందిన మొల్లి శివరామకృష్ణను నియమించారు. ఈ మేరకు మంగళవారం శివరామకృష్ణకు నియమక పత్రాలను విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షుడు నర్సింగరావు అందజేశారు. శివరామకృష్ణ నియమకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు లేని బజార్

- నిరుపయోగంగా షెడ్లు
- 20 వరకు దుకాణాలు ఉన్నా ఇద్దరే రైతులు వస్తున్నారు..
- కూరగాయలు లేక రాని వినియోగదారులు
- రైతుబజార్‌పై ప్రచారం చేయని అధికారులు



మధ్యాహ్నం 2 గంటలకే తాళాలు వేసి ఉన్న దృశ్యం



ఖాళీగా ఉన్న రైతుబజార్‌లోని షెడ్లు

**నర్సీపట్నం టౌన్:** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చే పాలకులు, నేతల ప్రకటనలకు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి. ఇందుకు ఉదాహరణ నర్సీపట్నం రైతుబజార్ అని చెప్పవచ్చు. నర్సీపట్నంలోని పెదబొడ్డేపల్లిలో రూ.25 లక్షలతో రైతుబజార్ ఏర్పాటు చేశారు. ఈఏడాది ఏప్రిల్ 9న దీనిని ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉంది. రైతుబజార్ ఏర్పాటు చేసిన తర్వాత వ్యాపారానికి అనువైన కనీస వసతులు కల్పించకపోవడంతో రైతులు ఇక్కడకు రావడానికి ఆసక్తి చూపడం లేదు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు తమ పంటలను నేరుగా తెచ్చుకుని విక్రయించేందుకు అవకాశం ఉన్నా ఆ పరిస్థితి లేదు. రైతుబజార్‌లో కావాల్సిన కూరగాయలు అందుబాటులో లేకపోవడంతో ఇక్కడకు రావడానికి వినియోగదారులు ఇష్టపడడం లేదు. రైతుబజార్‌లో సుమారు 20 వరకు



పెదబొడ్డేపల్లి రైతుబజార్

దుకాణాలు ఉన్నా ఒకరిద్దరు మాత్రమే వస్తున్నారు. ఒక్కోరోజు బేరాలు లేకపోవడంతో మధ్యలోనే రైతులు వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉంటే రైతుబజార్ సమీపంలో చేపలు, మాంసం దుకాణాలు ఉండడంతో అక్కడి నుంచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నది. దుకాణాల వద్ద వ్యర్థాలు కాలువల్లో పడేయడంతో చాలా అధ్వానంగా ఉంటుంది. రైతుబజార్‌లో దుకాణాలు ఏర్పాటు చేశారే తప్ప వ్యాపారులు కూర్చోడానికి వీలు లేని పరిస్థితి ఉంది. దానికితోడు సాయంత్రం మూడు గంటలకే రైతుబజార్‌కు తాళాలు వేసేస్తుండడంతో దగ్గర్లోని వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేద్దామనుకున్న అవకాశం లేకుండా పోతున్నది. ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నాయి. ఈ రైతుబజార్‌లో తక్కువ ధరలకే నాణ్యమైన కూరగాయలు కొనుగోలు చేసుకుందావని ఆశపడ్డ ప్రజలకు నిరాశే మిగులుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుబజార్‌ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా కృషిచేయాలని కోరుతున్నారు.

### ఉన్నతాధికారులకు నివేదించాం



రైతుబజార్‌ను క్షేత్రస్థాయిలో రైతులు సద్వినియోగం చేసుకునేలా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాం. రైతుబజార్‌లో ఇప్పటికే మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సదుపాయాలు కల్పించాం. అయితే ఇందిర మార్కెట్‌లోని కూరగాయల దుకాణానికే ప్రజలంతా అలవాటు పడడం వల్ల ఇక్కడకు ఎవరూ రావడం లేదు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే పూర్తిస్థాయిలో దీనిపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం ఒకరిద్దరు రైతులు మాత్రమే వస్తున్నారు.

**ఎస్‌వీవీ సత్యనారాయణ,**
మార్కెట్‌యార్డు కార్యదర్శి,
పెదబొడ్డేపల్లి

## విదేశీ ఉత్పత్తులను బహిష్కరించాలని

# జనజాగరణ సమితి ర్యాలీ

**నర్సీపట్నం టౌన్:** విదేశీ ఉత్పత్తులను బహిష్కరించి దేశభక్తిని చాటుకోవాలని జన జాగరణ సమితి మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా జనజాగరణ సమితి అధ్యక్షుడు వాసు, నర్సీపట్నం నియోజకవర్గ కన్వీనర్ ఏఎస్ఎస్. కిరణ్‌కుమార్ లు మాట్లాడుతూ చైనా ఉత్పత్తులతో దేశానికి ఎంతో నష్టం వాటిల్లుతుందన్నారు. తక్కువ ధరకే లభ్యమవుతుందన్న కారణంతో వీటిని అధికంగా కొనుగోలు చేస్తున్నారని, అవి ఎంతోకాలం పనిచేయవనే వాస్తవాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. విదేశీ వస్తువులు కొనుగోలు చేశామంటే దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తున్న సైనికులను చంపిస్తున్నామన్న విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. 'విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం-దేశభక్తిని చాటుకుందామనే' నినాదాలు చేస్తూ ప్లకార్డులతో అబీద్‌సెంటర్‌కు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.సుబ్బారావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పి.అరవింద్‌కుమార్‌రాజు, మాకవరపాలెం మండల అధ్యక్షుడు గవిరెడ్డి రఘుచక్రవర్తి, నాయకులు సీహెచ్ నూకేశ్వరరావు, జేజేఎస్ నాయకులు చిరంజీవి పాల్గొన్నారు.



అబీద్‌సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

## 153 మంది రైతులకు ఫసల్‌బీమా

**నర్సీపట్నం రూరల్:** నర్సీపట్నం వ్యవసాయశాఖ ఏడీ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 154 ఎకరాలకు సంబంధించి 153 మంది రైతులకు ఫసల్‌బీమా చేయించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి ఏడీ కె.ఝాన్సీలక్ష్మి తెలిపారు. నర్సీపట్నం మండలంలో 14 ఎకరాలకుగానూ 13 మంది రైతులు, గొలుగొండ మండలంలో 30 ఎకరాలకుగానూ 24 మంది రైతులు, రోలుగుంట మండలంలో 28.5 ఎకరాలకు 33 మంది రైతులు, రావికమతం మండలంలో 32 ఎకరాలకుగానూ 31 మంది రైతులు, మాడుగుల మండలంలో 49 ఎకరాలకుగానూ 52 మంది రైతులకు ఫసల్‌భీమా చేయించడం జరిగిందన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



పుత్తడిగైరంపేట చెరువుగట్టుపై మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**గొలుగొండ:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా తెలుగు యువత సభ్యులు తమ్మగుంట అప్పలనాయుడు అన్నారు. మంగళవారం పుత్తడిగైరంపేట చెరువు గట్టుపై ఉపాధి పథకంలో కొబ్బరి మొక్కలను ఆయన నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు గట్లపై వివిధ రకాలైన మొక్కలు నాటడం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు ఆర్‌పీ నాయుడు, మాజీ సర్పంచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

# కోటవురట్ల ఆస్పత్రిలో కిటకిట


ఆస్పత్రి ఆవరణలో వేచి ఉన్న రోగి బంధువులు


ఆస్పత్రిలో రోగులతో నిండిన మంచాలు

- పల్లెల్లో విజృంభిస్తున్న జ్వరాలు
- ఓపీలో 189 మందికి సేవలు
- ప్రతి రోజూ 50 మంది వరకు చేరుతున్న రోగులు
- చాలీచాలనీ మంచాలు

**కోటవురట్ల:** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రోగుల తాకిడి పెరిగింది. ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్నాయి. దీంతో వైద్యసేవలు పొందడానికి స్థానిక సీహెచ్‌సీకి వివిద గ్రామాల నుంచి జ్వరపీడితులు వస్తున్నారు. మంగళవారం సీహెచ్‌సీలో నిర్వహించిన ఓపీలో 189 మందికి వైద్యపరీక్షలు చేశారు. ప్రతి రోజూ సుమారు 30 నుంచి 50 వరకూ రోగులు ఆస్పత్రిలో ఉంటూ చికిత్స పొందుతున్నారు. అలాగే సోమవారం కూడా 298 మంది ఓపీలో వైద్యసేవలు పొందారు. ఆస్పత్రిలో మౌలిక వసతులు లేక చికిత్స పొందుతున్న రోగులు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా వసతి సౌకర్యం లేక ఇటు వైద్యులు, అటు రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో ఐదుగురు వైద్యులు ఉన్నప్పటికీ వారి ఓపీ నిర్వహించడానికి వసతి సమస్య వెంటాడుతోంది. పిల్లల వార్డులోనే ఓపీ నిర్వహిస్తున్నారు. కొత్త భవనం పూర్తయినప్పటికీ ఇంకా ప్రారంభం కాలేదు. నాలుగు రోజులుగా ఆస్పత్రిలో చేరుతున్న జ్వరపీడితుల తాకిడి ఎక్కువైంది. వారికి వైద్యసేవలు అందించేందుకు మంచాలు లేక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక మంచంపై ఇద్దరు రోగులకు సేవలు అందిస్తున్నారు. రోగుల బంధువులు ఆరుబయట ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త భవనం ప్రారంభించి రోగుల సమస్యలు పరిష్కరించాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

## 41 మంది విద్యార్థులకు పారితోషికాలు


పారితోషికాలు అందజేస్తున్న రాఘవేంద్రరావు

**పాయకరావుపేట :** గత ఏడాది పదో తరగతి, ఇంటర్‌లో అత్యున్నత మార్కులు సాధించిన విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ సభ్యుల పిల్లలు 41 మందికి బ్యాంకు యాజమాన్యం ప్రతిభా పారితోషికాలను అందజేసింది. సోమవారం రాత్రి తుని రైల్వే కల్యాణ మండపంలో జరిగిన మహాజన సభలో విద్యార్థులకు బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అందజేశారు. ఈ సందర్భంగా తుని బ్యాంకు మేనేజరు లొడగల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన 19 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేలు, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన 22 మందికి రూ.5 వేలు చొప్పున రూ.1.67 లక్షల నగదు ప్రోత్సాహం అందజేశామని తెలిపారు. ఈ పారితోషికాలు సద్వినియోగం చేసుకోవాలని బీఎం శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు రావు వెంకట జగ్గారావు, నామన కామరాజు, వెలుగుల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదుర్గా నాయీ బ్రాహ్మణ సంఘ కార్యవర్గం

**పాయకరావుపేట :** స్థానిక శ్రీలక్ష్మీదుర్గా నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. మంగళవారం స్థానిక సీతారామాలయంలో సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నిక నిర్వహించారు. సంఘం అధ్యక్షునిగా సగరపు సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా తణుకు శివాజి(రాజా), కార్యదర్శిగా గుడివాడ వెంకటవీరబాబు, సహాయ కార్యదర్శిగా పైడాడ సాయిబాబు ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా అల్లంకి రమణ, పెండ్యాల సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సత్యనారాయణ, టి.శివాజి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. సంఘ సభ్యులు తమ సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. నాయీ బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని వారు కోరారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఆరా !


ఆక్రమిత స్థలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

**నక్కపల్లి :** మండలంలోని ఉద్దండపురం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై మంగళవారం తహసీల్దారు రాణీ అమ్మాజీ పరిశీలించారు. జాతీయ రహదారికి సమీపాన ఉన్న సర్వే నం.40లో చెరువు స్థలాన్ని కొందరు కబ్జాచేశారన్న ఫిర్యాదుపై సర్వే నిర్వహించారు. 20 సెంట్ల స్థలంలో ఆక్రమణలున్నాయని తహసీల్దారు గుర్తించారు. ఈ ఆక్రమణలను తొలగిస్తామని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**తుని, పాయకరావుపేట తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు నారాయణరావు**

**పాయకరావుపేట :** ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని కార్మిక కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని తుని, పాయకరావుపేట తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు అన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 మంది భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రసూతి సాయం రూ.2.40 లక్షలు, ఒక కుటుంబానికి వివాహ పారితోషికం రూ.10 వేలతోపాటు సాధారణ మరణం పొందిన ముగ్గురు కార్మికుల కుటుంబాలకు రూ.80 వేల చొప్పున రూ.2.4 లక్షలు కలిపి మొత్తం రూ.4.9 లక్షల సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్జూరి నారాయణరావు ప్రమాద పరిస్థితుల్లో పనులు చేసే భవన నిర్మాణ కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల


నగదు పంపిణీ చేస్తున్న నారాయణరావు

పాయకరావుపేట మండలం పి.ఎల్.పురం జంక్షన్‌వద్ద మృతిచెందిన సీతారాంపురం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి కుటుంబాన్ని సంఘం తరపున అన్ని విధాలా ఆదుకోవడంతోపాటు ప్రభుత్వ పరంగా వచ్చే సాయం త్వరగా వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కూండ్రపు చిన్నారావు, చందా శ్రీనివాసు, చంటి, మేకల సత్తిబాబు, చంటి, గెడ్డమూరి బుజ్జి పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డుగా ప్రధాన రహదారి


సీహెచ్‌ఎల్ పురం ప్రధాన రహదారిపై పెంటకుప్ప

**నక్కపల్లి :** మండలంలోని సీహెచ్‌ఎల్‌పురం ప్రధాన రహదారి డంపింగ్ యార్డును తలపిస్తోంది. సీహెచ్‌ఎల్‌పురం-జానకయ్యపేట రహదారిపైనే పెంటకుప్పలు, అనేక వ్యర్థాలు వేస్తున్నా ఎవరూ పట్టించుకోవవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడినప్పుడు ఈ రోడ్డులో ప్రయాణించేటప్పుడు దుర్వాసన వస్తోందని ఆ గ్రామస్థులు తెలిపారు. నెలలు తరబడి పారిశుధ్య పనులు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని శుభ్రం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఊపందుకున్న వ్యవసాయ పనులు



**ఎస్.రాయవరం(నక్కపల్లి) :** ఖరీఫ్‌కు వర్షాలు అనుకూలించడంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈ ఏడాది ముందుగానే విత్తనాలను కూడా ప్రభుత్వం పంపిణీ చేసింది. ఎస్.రాయవరం మండలంలో వరి సాధారణ విస్తీర్ణం 10 వేల ఎకరాలు కావడంతో అందుకు తగ్గట్టు విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. దీంతో వ్యవసాయపనులు ముమ్మరంగా చేపట్టారు. పది రోజులుగా రైతులు బిజీగా కనిపిస్తున్నారు. వరిని నాటేందుకు అనువుగా పంట పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల ఊభాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల వర్షాలకు పొలాల్లో నీరు చేరింది. ఇప్పటి వరకూ ఎస్.రాయవరం మండలంలో సుమారు 425 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారు. రానున్న పక్షం రోజుల్లో 50 శాతం మేర వరినాట్లుపూర్తయ్యే అవకాశాలున్నాయి. మండలంలోని రైతులు ఎక్కువగా శ్రీకాకుళం సన్నాలు ఆర్‌జీఎల్2537, ఇంద్ర ఎంటీయు1061, సాంబమసూరి బీపీటీ5204 తదితర రకాలను వేశారు. పెదగుమ్ములూరు, దార్లపూడి, చినగుమ్ములూరు, తిమ్మాపురం, కొరుప్రోలు, గుడివాడ, పెనుగొల్లు, సర్వసిద్ధి, సైతారుపేట, ధర్మవరం, కర్రివానిపాలెం, లింగరాజుపాలెం, వెంకటాపురం తదితర గ్రామాల్లో ఖరీఫ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

### ప్రస్తుత వాతావరణం అనుకూలమే



ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే సమయంలో వర్షాలు పడటం వల్ల రైతులకు మేలు రిగింది. వరి నారు ముదురుపోకుండా, ఎండలకు ఎండిపోకుండా వర్షాలు కురిశాయి. ఎస్.రాయవరం మండలంలో ఆర్‌జీఎల్ 2537 రకం విత్తనాలు 720 క్వింటాళ్లు, ఇంద్ర ఎంటీయు 1061 రకం 40 క్వింటాళ్లు, సాంబ మసూరి 100 క్వింటాళ్లు రైతులకు అందజేశాం. రైతులకు పంపిణీ చేయగా మిగిలిన విత్తనాలను ఏపీసీడ్స్‌కు పంపించాం. ఇటీవల వరిలో జింక్‌లోపం వస్తే చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాం. ప్రస్తుత వాతావరంణ ఖరీఫ్‌కు అనుకూలంగా ఉంది.

**ఉమా ప్రసాద్, ఏవో, ఎస్.రాయవరం**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

## సుందరంగా నాగులాపల్లి : ఎమ్మెల్యే

మునగపాక : నాగులాపల్లి గ్రామాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సుందరంగా తయారు చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఎంపీపీ ఆడారి మంజు, సర్పంచ్ వై. భాస్కరరావుతో చర్చించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి నాగులాపల్లిని మోడల్ గ్రామంగా ఎంపిక చేయడంతో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అవసర మైన వనరులను కూడా సమకూర్చుకోవాలని తెలిపారు.

## ఈ-క్రాప్‌లో అన్ని పంటల నమోదు

మునగపాక : ఈ - క్రాప్ విధానంలో అన్ని పంటలు నమోదు చేసేలా వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీదేవి తెలి పారు. మంగళవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో ఈ- క్రాప్ విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. రాంబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## చూచుకొండ సహకార సంఘంలో అటెండర్ చేతివాటం

మునగపాక : చూచుకొండ సహకార సంఘంలో పని చేస్తున్న అటెండర్ ఏటీఎం కార్డుల ద్వారా రూ. 13 వేలు రైతుల పేరున విత్‌డ్రా చేసి స్వాహా చేయడానికి ప్రయత్నిం చాడు. విషయం బయటకు పొక్కడంతో అనకాపల్లి డీసీసీబీ సిబ్బంది రికార్డులు పరిశీలించి, అటెండర్ నుంచి ఆ సొమ్ము రికవరీ చేశారు. సహకార సంఘం ద్వారా సభ్య రైతులకు ఏటీఎం కార్డులు మంజూరు చేస్తున్నారు.కార్డుల బట్వాడాను అటెండర్ నాగఅప్పారావుకు ఇవ్వగా ఆయన రైతుల పేరున ఏటీఎం కార్డుల పిన్ నంబరు తెలుసుకొని సుమారు 13వేల రూపాయలు చూచుకొండలోని ఎస్‌బీహెచ్ ఏటీఎం నుంచి విత్ డ్రా చేశారు. విషయం బయటకు పొక్కడంతో వెంటనే డీసీసీబీ సిబ్బంది అప్రమత్తమై విచారణ చేపట్టి మంగళవా రం ఆ సొమ్మును రికవరీ చేసి, రైతులకు అప్పగించారు.

## నిరాశపరిచిన మేఘాలు

అచ్యుతాపురం : మండలంలోని రైతులను రెండు రోజు లుగా మేఘాలు ఊరించి, ఉసూరుమనిపిస్తున్నాయి. మంగ ళవారం కూడా మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ ఉన్నప్ప టికీ సాయంత్రం 4 గంటల సమయంలో ఒక్కసారి కారు మబ్బులు కమ్ముకున్నాయి. చల్లని గాలులు వీయడంతో భా రీగా వర్షం పడుతుందని అంతా భావించారు. కానీ మబ్బు లతోనే మేఘాలు సరిపెట్టాయి. ఒక్క చినుకు కూడా రాలక పోవడంతో రైతులు నిరాశ చెందారు.

## మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి

రాంబిల్లి : గ్రామంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగు దొడ్డి నిర్మించుకోవాలని ఎంపీడీఓ నిర్మల అన్నారు. మంగళ వారం ఆమె వైలోవ గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజే స్తుందని, దీన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాల న్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్య లోపం తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామం ఆరోగ్యంగా ఉంటే రోగాలు దరి చేరవన్నారు. ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రామంలోని సమ స్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవా లని సూచించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్‌డీ పద్మజ, ఏపీవో శివ అప్పారావు, వెలుగు ఏపీఎం పార్వతీబాయి, సర్పంచ్ బద్ది నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే..

- మున్సిపల్ ఆర్‌డీ రమేష్
- పట్టణంలోని పలు అభివృద్ధి పనుల పరిశీలన

ఎలమంచిలి : మున్సిపాలిటీలోని అన్ని విభాగాల్లోనూ ఆన్‌లైన్ సేవలు అమలు కావాలని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ రమేష్ చెప్పారు. మంగళవారం ఆయన మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ మేరకు పట్టణంలో డబుల్ ఎంట్రీలు ఉన్న భవనాలను, ఆస్తి పన్ను రద్దు పరిచేందుకు మున్సిపల్ తీర్మానంలో పొందుపరిచిన భవనాలను, శిథిల భవనాలను పరిశీలించారు. అలాగే ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చేపడుతున్న డ్రైన్లు, రోడ్ల పనులను స్వయంగా పరిశీలిం చారు. అర్బన్ గ్రీనరీ పనుల్లో భాగంగా స్టేషన్ రోడ్డులో జరుగు తున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి అన్నారు. అనంతరం పెదపల్లి వార్డులో ప్రీ స్కూల్‌ను సందర్శించారు. ప్రీస్కూళ్లను సాధ్యమైనంత త్వరగా ఆధునికీకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం



డబుల్ ఎంట్రీ భవనాలను పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్‌డీ రమేష్

మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆన్‌లైన్‌లో అందించే సేవలపై మరిన్ని సూచ నలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టీపీఓ గౌరు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న చైర్‌పర్సన్ రమాకుమారి

## చంద్రన్న బీమా చెక్కు అందజేత

ఎలమంచిలి : పేదలకు చంద్రన్న బీమా పథకం వరం వంటిదని మున్సిపల్ చైర్‌ప ర్సన్ రమాకుమారి అన్నారు. యర్రవరం వార్డుకి చెందిన చంద్రగిరి శంకరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యు లకు చంద్రన్నబీమా కింద మంజూరైన ఐదు వేల రూపాయల చెక్కును చైర్‌పర్సన్ మంగళవారం అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీను, పార్టీ నాయకులు సియ్యాద్రి శ్రీను, సియ్యాద్రి చిన సూరిబాబు, పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



మునపాకలో తల్లిపాల వారోత్సవాలు

అచ్యుతాపురం : తల్లిపాలే బిడ్డకు శ్రేయ స్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజరాజే శ్వరి అన్నారు. మంగళవారం ఆమె పూడిమడ కలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలకు మించిన ఆహారం లేదన్నారు.చాలామంది తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడానికి అంగీక రించక ఇతర పాలు పడ తున్నారని, దీనివల్ల పిల్లల్లో పెరుగదల తగ్గి,

### తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

అనారోగ్యం పాలవుతున్నారన్నారు. తల్లులు విధిగా పిల్లలకు పాలు ఇవ్వాలని సూచించారు.

### మునగపాకలో...

మునగపాక : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మునగపాకలోని ఎనిమిదో అం గన్ వాడీ కేంద్రంలోనూ, గంటవానిపాలెం అంగన్ వాడీ కేంద్రంలోనూ జరిగిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. తల్లిపాలు వల్లే బిడ్డకు సం పూర్ణ ఆరోగ్యం లభి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగా వరహాలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

ఎలమంచిలి రూరల్ /రాంబిల్లి : ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు విధిగా వేయించాలని రాంబిల్లి పీహెచ్‌సీ వైద్యా ధికారిణి ఎస్. సాయిఅనూష అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్ వ్యా క్సిన్ పిల్లలకు వేయడం వల్ల పలు రకాల వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చునన్నారు. అలాగే ఎలమంచిలిలోని పద్మ నాభరాజుపేట, బయవరం ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏఎన్ఎం కుమారి విద్యార్థు లకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

ఎలమంచిలి : పట్టణంలో జన సమూహం తిరుగాడే ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగి పడుతుండడంతో ప్రజలు భయపడుతున్నారు. మంగళవారం కొత్తపేట కాలనీలోని అపార్ట్‌మెంటు రోడ్డుకు అడ్డంగా విద్యుత్ తీగ తెగి పడ డంతో రోడ్డున పోయే వారు భయంతో పరుగు తీశారు. అధికారులు సత్వరమే స్పందించి పనులు చేపట్టారు.

## ఏరియా ఆస్పత్రి నిర్వహణపై ఆడిటింగ్

ఎలమంచిలి : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మం గళవారం విశాఖ నుంచి వచ్చిన ఆడిటింగ్ విభాగం అధి కారులు రికార్డులు తనిఖీలు చేసినట్లు తెలిసింది. ఆస్పత్రి నిర్వహణపై వారు రికార్డులు తనిఖీ చేసినట్లు తెలిసింది.

అంజయ్య కాలనీ వ్యూ



# కాలనీలో కష్టాలు

## సమస్యల వలయంలో అంజయ్య కాలనీ

- వాన కురిస్తే ఇళ్లలోకే నీరు
- కాలువలు శుభ్రం లేక దుర్గంధం
- అస్తవ్యస్త రహదారితో అవస్థలు



ఇళ్ల ముందు కాలువలో మురుగు

**అనకాపల్లి టౌన్ :** పట్టణంలోని గాంధీనగర్‌కు ఆనుకొని ఉన్న అంజయ్య కాలనీలోని పలు వీధుల్లో నివాసం దుర్భరంగా మారింది. ఈ కాలనీ శారదా నది రక్షణ గట్టుకు ఆనుకొని ఉండడంతో వర్షాలు పడినప్పుడు వీరి అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయి. ఈ కాలనీలో నీరు దిగువ ప్రాంతానికి ప్రవహించే మార్గం లేకపోవడంతో వానలు పడితే ఆ నీరంతా రోడ్డుపై నుంచే ప్రవహిస్తుంటుంది. ఓ మెస్తరుగా వర్షం కురిసిందంటే నీరంతా ఇళ్లలోకి చేరుతోందని గగ్గొలు పెడుతున్నారు. గాంధీనగరానికి అంజయ్యకాలనీకి మధ్య రహదారి ఎత్తుగా ఉండడం, కాలనీలోని రహదారులు పల్లంగా ఉండడంతో పలు సమస్యలు తలెత్తున్నాయి. దీనికి తోడు వర్షాలు పడినప్పుడు శారదా నది గట్టు నుంచి ఎర్రమట్టి కలిసిన నీరంతా ఇళ్ల ముందుకు వచ్చి చేరుతోంది. రోజుల తరబడి నిలిచిపోతుండడంతో పలు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా వుంటే, ఇక్కడి కాలువల్లో చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లి దోమలు విజృంభిస్తున్నాయని వాపోతున్నారు. చాలా కాలం క్రితం ఇక్కడ నిర్మించిన రహదారులు ప్రస్తుతం దెబ్బతిన్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలనీ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని నివాసితులంతా కోరుతున్నారు.

### ఇళ్లలోకి నీరు రాకుండా గోడ నిర్మించాం



వర్షాలు పడితే ఇళ్లలోకి నీరు చేరుతోంది. చాలా కాలంగా ఈ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఇంటి ముందు చిన్న పాటి రక్షణ గోడ నిర్మించుకున్నాం. లేదంటే మా సమస్య తీరేది కాదు. ఇక్కడ రహదారి బాగా పాడవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు వెంటనే దృష్టి సారించాలి.

**- లాలం రమణమ్మ,** గృహిణి

### రోడ్డును ఎత్తు పెంచాలి



పన్నెండేళ్లుగా వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం. ప్రధాన రహదారికి కాలనీ రోడ్లు పల్లంగా ఉండడంతో వర్షపు నీరు నిలిచిపోతోంది. దీనికితోడు కాలనీకి ఆనుకొని ఉన్న శారదా నది రక్షణ గోడ నుంచి మురికి నీరు ఇళ్ల ముందుకు చేరుతోంది. దీని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డును ఎత్తు చేయాలి.

**- కోన జగన్నాథం,** కాలనీవాసి



అధ్వానంగా మారిన కాలనీ రహదారి



కాలనీలోకి ఈ గట్టు నుంచే చేరుతున్న మురుగు

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు

**అనకాపల్లి టౌన్ :** పట్టణంలోని వుప్పల రమాకుమారి హాల్‌లో మంగళవారం వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తొలుత ఒకరికొకరు ఫ్రెండ్స్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతు అందజేశారు. నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ప్రోగ్రాం చైర్మన్ పుట్టా లక్ష్మి, క్లబ్ ప్రతినిధులు పి.పద్మజ, ఎం.శ్రీలక్ష్మి, ఎం.రుద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## 7న ఉద్యోగాల భర్తీ కోరుతూ ఆందోళన

**అనకాపల్లి టౌన్ :** ఉద్యోగాల భర్తీ చేపట్టాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఏడో తేదీన అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట జరిగే ఆందోళనను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.సోమినాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఇక్కడ జరిగిన నిరుద్యోగుల సదస్సులో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో లక్షలాది ఖాళీలు ఉన్నా ప్రభుత్వాలు మాత్రం ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం, ప్రతి ఏడాది డీఎస్సీ తీస్తామని ఇచ్చిన హామీని చంద్రబాబు విస్మరించారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఈ హామీలు అములు చేసే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీవీ శ్రీనివాస రావు, జి.సాయి, నాయుడులతో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమినాయుడు

## 'భోజనం' నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే



గాంధీనగరం పాఠశాలలో భోజనం రుచి చూస్తున్న ఎమ్మెల్యే పీలా

**అనకాపల్లి టౌన్ :** గాంధీనగరం ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు భోజనాలు వడ్డించే సమయం కావడంతో భోజనాలు రుచికరంగా ఉన్నదీ లేనిదీ స్వయంగా తిని చూశారు. ఈ పాఠశాల పైభాగంలో ఉన్నత పాఠశాలకు అదనపు గదుల నిర్మించే చర్యల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. అనంతరం ఎన్టీఆర్ వైద్యాలయానికి వచ్చి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ బీకే నాయక్, టీడీపీ నాయకుడు మళ్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### కుళాయి బిల్లుల మోతపై ఎమ్మెల్యేకు వినతి

కుళాయి బిల్లులు అధికంగా వచ్చాయంటూ అంజయ్యకాలనీకి చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్యే పీలా వద్ద మొరపెట్టుకున్నారు. ఏడాదికి కుళాయి పన్ను రూ.1200 రావాల్సి ఉండగా, వేలాది రూపాయలు వచ్చాయని ఉగ్గిన అమ్మాజీ, భావన రుషి, వి.రాము తదితరులు వివరించారు. బిల్లులు పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## జింకుదాతు లోప నివారణకు చర్యలు

**కశింకోట :** జింకుదాతు లోప నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు మండల వ్యవసాయాధికారి జి.హరికృష్ణ తెలిపారు. బయ్యవరంలో మంగళవారం పలువురు రైతులకు జింకు సల్ఫేట్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రస్తుతం నారుమళ్ల దశ కావడంతో లీటరు నీటిలో రెండుగ్రాముల జింకుదాతు కలిపి నారుమళ్లపై పిచికారి చేయాలన్నారు. ఆఖరి దుక్కులో ఎరువులు కలపకుండా జింకు సల్ఫేట్‌ను వేయాలని సూచించారు. ఎంపీఈవో కుమార్, షేక్ బాబర్, సాయిబునాయుడు, త్రినాథ్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

